


నవతెలంగాణ

1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

బుధవారం 01 మార్చి 2023




## గోల్డ్ మెడల్ సాధించిన హర్షిత



**నవతెలంగాణ-బయ్యారం**

ఇటీవల కల్లూరులో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మండలంలోని బాల్యతండకు చెందిన భూక్యా రమేష్ విజయాల ద్వితీయ పుత్రిక భూక్యా హర్షిత గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. ఆమె గాంధీ నగర్ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతుంది. కరాటే పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన కరాటే మాస్టర్ పొడుగు సుధా అభినందించారు. అదే విధంగా బాల్యతండా గ్రామస్తులు అభినందించారు.

## చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి



**నవతెలంగాణ-గణపురం**

మండలంలోని బుర్రకాయల గూడెం గ్రామానికి చెందిన బైరగాని రాజు(35) చేపల వేటకు వెళ్లి మృతి చెందాడు. ఎస్సై అభినవ్ కథనం ప్రకారం మృతుడు రాజు సోమవారం సాయంత్రం చేపల వేటకు వెళ్లాడు. ఈ క్రమంలో ఇంటికి తిరిగి రాక పోవడంతో అనుమానం వచ్చి చెరువులో వెతికారు. రాత్రి కావడంతో మంగళవారం ఉదయం చెరువులో గాలించగా రాజు మృతదేహం లభ్యమైంది. మృతుడి భార్య నాగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం భూపాలపల్లి ఏరియా ఆసుపత్రి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

# యోగా తోనే మానవాళికి సంపూర్ణ ఆరోగ్యం

రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**నవతెలంగాణ - వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి**

యోగాతోనే మానవాళికి సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. హార్ట్ ఫుల్ నెస్, శ్రీ రామ చంద్ర మిషన్, సాంస్కృతిక మంత్రిత్వ శాఖల అధ్వర్యంలో మార్చి 3, 4, 5వ తేదీలలో ఆర్ట్స్, సైన్స్ కళాశాల లో నిర్వహిస్తున్న యోగ మహెూత్సవ కార్యక్రమం పై ఏర్పాటు చేసిన సంద ర్భంగా పోస్టర్‌ను, ఆహ్వాన పత్రాలను మంత్రి, ఇతర అతిథులు ఆవి ష్కరించారు. 3 రోజులపాటు ఉచితంగా శిక్షణ ఇస్తున్నారు. భారతదేశ అమత మహెూత్సవాల సమాద ర్భంగా ఈ యోగ మహెూత్స వాలను హార్ట్ ఫుల్ నెస్ సంస్థ హర్ దిల్ ధ్యాన్, హర్ దిన్ ధ్యాన్ అనే నినాదంతో నిర్వహిస్తున్నదని అన్నారు. ఇందులో విద్యార్థులు, సామాన్య ప్రజలు ఆహ్వానితులే అన్నారు. వృద్ధులకు కుర్చీల ఏర్పాట్లు చేస్తామన్నారు. మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా మార్చ్ 3వ తేదీన సాయంత్రం 5.30 గంటలకు, 4 వ తేదీన ఉదయం 6.30గంటలకు, తిరిగి సాయంత్రం 5.30గంటలకు నిర్వహి స్తారు. 5వ తేదీ ఉదయం 6.30 గంటలకు, మరలా సా యంకాలం 5.30 గంటలకు నిర్వహిస్తారన్నారు. అనంతరం ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ యోగా, ధ్యానం వల్ల మనం ఆరోగ్యంగా మారవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ సుందర్ యాదవ్,వరంగల్, హనుమకొండ కలెక్టర్ లు డాక్టర్ బి గోపి, సిక్త పట్నాయక్,సీ పీ రంగనాథ్, వరంగల్ నగర పాలక సంస్థ కమిషనర్ ప్రావీణ్య , కాకతీయ యూనివర్సిటీ వీ సీ ప్రొఫెసర్ రమేష్,రామచంద్ర మిషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.




## దేశంలోనే నంబర్ వన్ తెలంగాణ రాష్ట్రం

**నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయప్రతినిధి**

స్వచ్ఛ భారత్ లో మరోసారి తెలంగాణ రాష్ట్రం కు దేశంలోనే నెంబర్ వన్ స్థానం దక్కిందని తెలం గాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. హన్మకొండ తన క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడారు. స్టార్ త్రీ విభాగంలో తెలంగాణ లోని సిద్ధిపేట జిల్లా, జగిత్యాల జిల్లాలు దేశంలో మొదటి రెండు స్థానాల్లో, మూడో స్థానంలో కేరళ రాష్ట్రం లోని కొట్టాయం జిల్లా నిలిచిందని, స్టార్ ఫోర్ విభా గంలో తెలంగాణ లోని రాజన్న సిరిసిల్ల జిల్లా, 2వ స్థానంలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్ జిల్లా, 3వ స్థానాన్ని తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా దక్కించుకుందని అన్నారు. ఈ అవార్డులు రావడంలో రాష్ట్ర స్థాయిలో కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారుల నుంచి స్థానికంగా గ్రామ సిబ్బంది వరకు అందరి కృషి ఉందన్నారు. ఇందులో భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, మార్చి 4న భారత రాష్ట్ర పతి చేతుల మీదుగా ఢిల్లీలో మీనాక్షి అవార్డును అందుకుంటుండటం సంతోషించ దగ్గ విషయం అన్నారు. సీఎం కేసీ ఆర్ కి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కతజ్ఞతలు తెలిపారు.




# అభివృద్ధికి కృషి చేయాలి

- మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా
- తాగునీటి సమస్య లేకుండా చూడాలి
- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- రూ. 26.54 కోట్లతో భూపాలపల్లి పట్టణ బడ్జెట్ ఆమోదం

**నవతెలంగాణ-భూపాలపల్లి**

మునిసిపాలిటీ ఆదాయాన్ని పెంచుకొని పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మునిసిపల్ పాలకమండలి, సంభందిత అధికారులను కోరారు. మంగళవారం భూపాలపల్లి మునిసిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మునిసిపల్ చైర్‌పర్సన్ వెంకట్రాణి సిద్దు అధ్యక్షతన నిర్వహించిన 2023-24 ఆర్థిక సంవ త్సర బడ్జెట్ ప్రత్యేక సమావేశంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2023 - 24 అంచనా బడ్జెట్ మొత్తం రూ.26.54 కోట్లు ప్రవేశపెట్టగా కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మునిసిపల్ ఆదాయ వనరుల పై కౌన్సిల్ సమావేశంలో చర్చ జరిగి ఆదాయాన్ని పెంచుకునేందుకు దష్టి సారించినప్పుడు తమ వార్డులతో పాటు పట్టణ అభివృద్ధి మరింత ఎక్కువగా జరిగేందుకు అవకాశం ఉన్నదన్నారు. పట్టణంలో ఉన్న ఇంటి పట్టాల సమస్య రాష్ట్ర సబ్ క్యాబినెట్ దృష్టిలో ఉందని, సబ్ క్యాబినెట్ సూచనల మేరకు 12 రకాల భూములలో ఇండ్లు నిర్మించుకున్న 3420 కేసులను త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి వార్డులో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ 100శాతం పన్ను వసూలకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రాబోయే వేసవిలో తాగునీటి ఇబ్బంది కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. భూపాలపల్లి పట్టణంలో 30 రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి శుభ్రం చేయాలని సూచించారు. మున్సిపాలిటీలో వచ్చే చిన్న చిన్న సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ ప్రతి రోజూ పారిశుధ్య పనులు పర్యవేక్షించాలని కోరారు. భూపాలపల్లి పట్టణం అత్యంత వేగంగా అభివద్ధి చెందుతోందని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఇటీవల భూపాలపల్లి పట్టణంలో పర్యటించిన మంత్రి కేటీఆర్ 50 కోట్ల నిధులు ప్రకటించారని, త్వరలో దానికి సంబంధించిన జీఓ విడుదల అవుతుందని అన్నారు. భూపాలపల్లి పట్టణానికి బైపాస్ రోడ్డు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, ఇందుకు సహకరించిన సీఎం కేసీఆర్, మంత్రి కేటిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మునిసిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ... ఆర్థిక నిధులు పెంచుకునే విధంగా కృషి చేస్తున్నామని, పట్టణ సమగ్రాభివద్ధికి దోహదపడే విధంగా 2023-24 అంచనా బడ్జెట్ ను మీ ముందుకు తీసుకొచ్చామని, ఆమోదించాలని కోరారు. అంతకుముందు మునిసిపల్ కమిషనర్ పూజారి అవినాష్ 2023-24 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ఆదాయ, వ్యయాలు వివరించారు. 2023-24లో మునిసిపల్ సొంత రాబడ కింద పన్నుల రూపంలో 5.5 కోట్ల, అద్దెలు, ఫీజుల ద్వారా 3.05 కోట్లు డిపాజిట్, రుణాల ద్వారా 20 లక్షలు, క్యాపిటల్ ప్రాజెక్ట్ నిధులు క్రింద నాన్ ప్లాన్ నిధులు 423 లక్షలు, ప్లాన్ నిధులు 145 లక్షలు, ఇతర నిధులు క్రింద 1210 లక్షలు ఆదాయం అంచనా నమోదు చేశారన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ టి ఎస్ దివాకర్, మున్సిపల్ చైర్ పర్సన్ వెంకట్రాణి, వైస్ చైర్మెన్ కొత్త హరిబాబు, మున్సిపల్ టిఆర్ఎస్ ఫోర్ లీడర్ గండ్ర హరీష్ రెడ్డి కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ అవినాష్, అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# పోరాట పటిమ అలవర్చుకోవాలి

- విద్యార్థుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం
- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**నవతెలంగాణ-భూపాలపల్లి**

విద్యార్థులు పోరాట పటిమను అలవర్చుకోవాలని, విద్యార్థుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో జరిగిన హాథ్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా భూపాలపల్లి మండలంలోని కాసింపల్లిలో జిల్లా కేంద్రంలోని విద్యార్థులతో మాట ముచ్చట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూబ కేవలం రాజకీయ నాయకుల వల్లే తెలంగాణ ఏర్పడలేదని, విద్యార్థుల త్యాగాల పునాదుల పై తెలంగాణ ఏర్పడిందిని స్పష్టం చేశారు. ఆడపిల్లల హాస్టళ్లలో మౌళిక వసతులు లేవని, ఫీజు రీయింబర్స్‌మెంట్ రాకపోవడం వల్ల సర్టిఫికెట్లు తీసుకునేటపుడు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని, పాలనను కేసీఆర్ గలికొదిలేసారని విమర్శించారు. దేశం ఆకలి తీర్చేందుకు హరిత విప్లవం తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు .ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిందని, బీడీఎల్, బీహెచ్‌ఈఎల్, రైల్వే, ఎయిర్ ఇండియా లాంటి సంస్థలు ఏర్పాటు చేసిందని వివరించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలతో మినహాయింపు పొందిన పరిశ్రమల్లో కూడా రిజర్వేషన్లు కల్పించే అంశాన్ని కాంగ్రెస్ ఆలోచిస్తోందని తెలిపారు. కాంగ్రెస్ అభివద్ధి చేసిన సంస్థలను మోదీ ప్రయివేటుకు అప్పగించారని, లాభాలు వచ్చే సంస్థలను ప్రయివేటు వ్యక్తులకు తక్కువ ధరకే అమ్మేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ సంస్థలను ప్రయివేటు పరం చేస్తే.. రిజర్వేషన్లు అమలు జరగదని వివరించారు. కాంగ్రెస్ హయాంలో రాష్ట్రంలో 30వేల పాఠశాలలు ప్రారంభిస్తే, కేసీఆర్ ప్రభుత్వంలో 6,354 సింగిల్ టీచర్ పాఠశాలలు మూసేశారని, దీంతో మారుమూల ప్రాంతాల విద్యార్థులకు చదువు దూరమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ యూనివర్సిటీలను కేసీఆర్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని, ప్రయివేటు యూనివర్సిటీలు తెరిచి విద్యను వ్యాపారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రయివేటు యూనివర్సిటీల్లో రిజర్వేషన్లు ఉండవని,బిశ్వాల్ కమిటీ 1,91,354 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని చెప్పిందని, కానీ రిటైర్‌మెంట్ వయసు పెంచి ఉద్యోగ ఖాళీలను కేసీఆర్ ప్రభుత్వం భర్తీ చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అన్ని విద్యా సంస్థల్లో 25శాతం రిజర్వేషన్ ఇచ్చేలా విద్య విధానం తీసుకొస్తుందని, ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని అమలు చేసి తీరతామన్నారు. 2లక్షల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలు భర్తీ చేస్తామని,



శాఖల వారీగా ఉద్యోగ క్యాలెండర్ ప్రకారం ఖాళీలు భర్తీ చేస్తామని ప్రకటించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థుల కేసులను ఒక్క కలం పోటుతో తొలగిస్తామని, 10శాతం పైగా నిధులు విద్య కోసం ఖర్చు చేస్తామన్నారు. పరిపాలనలో సమూల మార్పులు తెచ్చి హాస్టళ్లను ఆదర్శంగా తీర్చి దిద్దుతామని భరోసానిచ్చారు. రైతుల కోసం కాంగ్రెస్ ఎంఎస్పీ విధానం తీసుకోస్తే.. రాష్ట్ర ప్రభుత్వం ఆ చట్టానికి తూట్లు పొడిచిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వరంగల్ డిక్లరేషన్‌ను అమలు చేసి రైతులను ఆదుకుంటామని తెలిపారు. ఇంటికో ఉద్యోగం అంటే కేసీఆర్ దష్టిలో వాళ్ల ఇంట్లో ఉన్న వాళ్లందరికీ ఉద్యోగాలు ఇచ్చుకునుడుఅని, రాచరికపు పోకడలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. దేశ రాష్ట్ర భవిష్యత్తు విద్యార్థుల చేతిలో ఉందని పేదలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య ,జిల్లా పార్టీ అధ్యక్షుడు అయితే ప్రకాశ్ రెడ్డి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్ లతో కాంగ్రెస్ నాయకులు విద్యార్థులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ధరణి పేరుతో పేదల భూములు లాక్కున్న ఎమ్మెల్యే గండ్ర

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు
- ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డిపై ఛార్జ్ షీట్ విడుదల



**నవతెలంగాణ-భూపాలపల్లి**

ధరణి పేరుతో స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పేదల భూములు లాక్కున్నారని సర్వేనెంబర్ 207,208లో వేసుకున్న షెడ్డులను కూల్చివేశారని, రానున్న ఎన్నికల్లో రాబందు రమణారెడ్డిని ఓడించాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం రేవంత్ రెడ్డి చేపట్టిన హార్ట్ సేహత్ జోడయాత్ర కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి ఖాసింపల్లిలో ఏర్పాటుచేసిన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పై చార్జ్ షీట్ విడుదల చేసి ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే పోలీసులను అడ్డు పెట్టుకుని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, ప్రశ్నించే వ్యక్తులపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తామని ప్రజలను మోసం చేశారని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని లక్షల రూపాయలు దండుకున్నారని ఆరోపించారు. అర్హులకు డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించడానికి 30శాతం కమీషన్ డిమాండ్ చేస్తుండు. పేదలు అంత చెల్లించ లేకపోవడంతో ఇళ్ల కేటాయింపు ఆపేసిండని ఆరోపించారు. నియోజకవర్గంలో ఎకరాకు కూడా గోదావరి జలాలు తీసుకురాలేకపోయారని అన్నారు. సింగరేణి, జెన్ కో ఇసుక సేవ్ నిధులు ఇక్కడే ఖర్చు చేయకుండా ఇతర ప్రాంతాల్లో అభివృద్ధికి ఖర్చు పెడుతున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలోని భూములను కబ్జా చేసుడుతో పాటు, శిఖం భూములను కూడ ఎమ్మెల్యే గండ్ర ఆక్రమిస్తుండని, ఈ భూములను ప్లాట్లుగా చేసి అమ్ముకుంటుండని ఆరోపించారు. అక్రమంగా బొగ్గు, ఇసుక మైనింగ్ చేస్తు, రియల్ ఎస్టేట్ దందాలతో పాటు, కల్తీ పెట్రోల్ అమ్మి రూ.కోట్లు దోచుకుంటున్నాడని ఆరోపించారు. భూపాలపల్లి పట్టణంలో అంబేద్కర్ చౌక్ నుంచి జంగేడు, కాసింపల్లి, కష్టా కాలనీల వరకు సెంట్రల్ లైటింగ్, 4 లైన్ల రహదారి పనులకు శంకుస్థాపన చేసి మరిచిపోయిండని, రూ.30 కోట్ల నిధులు మంజూరైనట్టు చెప్పున్నా, పనులు మాత్రం జరగడం లేదని ఆరోపించారు.బీఆర్ఎస్ పార్టీలో చేరి ప్రజలకిచ్చిన హామీలు తుంగలో తొక్కాడని, చిట్యాల, భూపాలపల్లిలో మార్కెట్ యార్డులు నిర్మించలేదన్నారు. భూపాలపల్లి జిల్లాలో కలెక్టర్ భవన సముదాయం నిర్మించేందుకు కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు అడుగుతుండని, దీంతో భవనాన్ని పూర్తి చేసేందుకు ఎవరు ముందుకు రావడం లేదని ఆరోపించారు. జిల్లా కేంద్రంలో ఉన్న వంద పడకల ఆసుపత్రి సింగరేణి ఏరియా ఆసుపత్రిలో సిటీ స్కాన్లాంటి పరికరాలతో డయాగ్నొస్టిక్ సెంటర్ ఏర్పాటు చేస్తమని చెప్పి మోసం చేశాడన్నారు. సింగరేణి ఏరియాలోని ఆసుపత్రిలో నిపుణులైన వైద్యులు లేకపోవడంతో కార్మికులు ప్రైవేటు వైద్యం చేయించుకోవాల్సి వస్తుందని తెలిపారు. భూపాలపల్లి లోని కేటీకే 8 గనిని ప్రైవేటీకరణ చేయొద్దంటూ ఎమ్మెల్యేకు కార్మికులు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మాజీ ఎంపీలు సిరిసిల్ల రాజయ్య, మల్లు రవి, అంజనీ కుమార్, పీసీసీ సభ్యులు చల్లూరి మధు, ఎస్సీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ దూడపాక శంకర్, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ దండు రమేష్, ఎస్‌టి సెల్ జిల్లా చైర్మన్ పోరిక సమ్మయ్యనాయక్, నాయకులు దేవాన్, కొమురయ్య శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## అన్ని వర్గాల సంక్షేమం బీఆర్ఎస్ లక్ష్యం

- కేటీఆర్ సభను విజయవంతం చేయాలి
- పార్టీ శ్రేణులకు జెడ్పీ చైర్మన్ జగదీష్ దిశా నిర్దేశం

**నవతెలంగాణ-ములుగు**

అన్ని వర్గాల సంక్షేమం బీఆర్ఎస్ లక్ష్యమని ములుగు జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ అన్నారు. మంగళ వారం ములుగు జడ్పీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రూ.12 లక్షల విలువైన పార్టీ సభ్యత్వం ఇన్సూరెన్స్ చెక్కులను బాధిత పార్టీ కార్యకర్తల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలను పార్టీ కంటిరెప్పల కాపాడుకుంటుందని ములుగు జిల్లాలో మార్చిలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పర్యటించనున్నారని అన్నారు. సమావేశాన్ని పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని అన్నారు. అందుకోసం అన్ని మండలాల వారిగా సన్నాహక సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు, మంగపేట, యేటూరు నాగారం మండలం అధ్యక్షులు బాదం ప్రవీణ్, కుడుములు లక్ష్మి నారాయణ, గడదాసు సునీల్ కుమార్, ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి, పోరీక విజయరం నాయక్, ఇంచర్ల పీఏసిఎస్ చైర్మెన్ రాములు మల్లూరు ట్రస్ట్ బోర్డు చైర్మన్ ముకుందం, రాసమల్ల సురేందర్, తుమ్మ మల్లారెడ్డి, కాజా పాషా, కోగుల మహేష్,చిట్టి మల్ల సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మేర కులస్తులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం : చీఫ్‌విప్

**నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా**

మేర కులస్తులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తోందని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. హనుమకొండ నగరంలో మంగళవారం టైలర్స్ డే ఘనంగా నిర్వహించారు. దాస్యం వినయ్‌భాస్కర్ పాల్గొని మేర కులస్తుల జెండా ఎగరేశారు. అనంతరం మేర కుల స్తులను సన్మానించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కులవృత్తులన్నింటికీ ఆత్మగౌరవ భవనాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా హన్మకొండ నగరంలో మేర కులస్తులకు కమిటీహాల్ మంజూరు చేశామన్నారు. కరోనా కష్టకాలంలో మేరకులస్తులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశామన్నారు. మేర కులస్తుల ఆర్థిక పరిపుష్టికి సొసైటీ ఏర్పాటు చేశామన్నారు. ఆ సంఘంలో 300మంది ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ పరంగా కూడా మేర కులస్తులను ఆదుకునేందుకు పాఠశాలల విద్యార్థుల



యూనిఫాంలు కుట్టే కాంట్రాక్ట్ ఇప్పించేందుకు కృషి చేస్తా అని అన్నారు. వృత్తిపరమైన మెళకువలు నేర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేర వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పొడిశెట్టి అనిల్‌కుమార్,ట్రస్ట్ అధ్యక్షులు గూడూరు వెంకటేశ్వర్లు,ట్రస్ట్ ముఖ్య సలహాదారులు గూడూరు సతీష్ కుమార్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి సంఘ వెంకట్రాజం,ట్రస్ట్ ఉపాధ్యక్షులు రామగిరి రాజు,మేర వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కీర్తి జయంత్, రాయబాపు, సంతోష, తదితరులు పాల్గొన్నారు.

## నల్లెల కుమార్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

- ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క

**నవతెలంగాణ - ములుగు**

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్లెల కుమారస్వామి మృతి కాంగ్రెస్ పార్టీ కి తీరనిలోటని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నల్లెల కుమారస్వామి కుటుంబాన్ని పరామర్శించారు. మేడం రమణకర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, ఎంపీటీసీ మవురపు తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో స్మృతి గీతాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్బంగా సీతక్క మాట్లాడుతూ కుమారన్న ములుగు ప్రాంతానికి చేసిన సేవలు మరువలేనివి అని అన్నారు. కరోనా కష్ట కాలంలో తన వెంట నడిచి పేద ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచు కోవాలని అహర్నిశలు పని చేసిన మహనీయుడు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ములుగు జిల్లా ఉద్యమ



పోరాటం లో ఆయన పాత్ర మర్చిపోలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్స వడ్ల వెంకన్న,మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకు తోట చంద్ర మౌళి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మట్టే వాడ తిరుపతి,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు దేవ్ సింగ్,ఎంపీటీసీ మవురపు తిరుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కుక్కల నాగరాజు యూత్ కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వంశీ కష్ణ,మేడం రమణ కర్,చంద్, తదితరులు పాల్గొన్నారు.



## భగీరథ కందకంలో పడిన గేదె

- స్థానికుల సహాయంతో వెలికితీత

**నవతెలంగాణ-శాయంపేట**

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహ మూలమలుపు వద్ద మిషన్ భగీరథ పైప్ లైన్ జంక్షన్ వద్ద లీకేజీ కావడంతో మరమ్మత్తు కోసం స్థానిక కాంట్రాక్టర్ సిబ్బందితో సోమవారం సాయంత్రం కందకం తీశారు. కందకం నిండా నీరు నిండడంతో మంగళవారం పనులు చేయొచ్చని వెళ్ళిపోయారు. మంగళవారం అటుగా వెళుతున్న గేదే కందకంలోని నీటిలో పడిపోయింది. గమనించిన రైతులు చాకచక్యంతో గేదెను కందకం నుండి బయటికి తీశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మిషన్ భగీరథ పైపులైను వెంటనే మరమ్మతు చేసి కందకం పూడ్చి వేయాలని స్థానిక కాలనీవాసులు కోరుతున్నారు.

## ఉపాధి హామీ పనులు ప్రారంభించాలి : వ్యకాస

**నవతెలంగాణ-జనగామ**

జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను ప్రారంభించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, వెంటనే పనులు ప్రారంభించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి వెంకట్రాజం డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా అధ్యక్షులు సింగారపు రమేష్ అధ్యక్షతన జనగామ జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమా వేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీజన్ ప్రారంభమై నెల రోజులు కావస్తున్నప్పటికీ ఎక్కువ గ్రామాల్లో పనులు చేర్పించకపోవడానికి కారణం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ చట్టం పట్ల సవతి తల్లి ప్రేమను చూపెడుతున్నదని, బడ్జెట్లో దారుణంగా నిధులను కోత విధించిందని అన్నారు. ఈ చట్టాన్ని పూర్తిగా ఎత్తేయాలని దుర్మార్గపు ఆలోచనలో ఉన్నదని దుయ్యబట్టారు. గత సంవత్సరం చేసిన పనులకు నేటికీ కొన్ని గ్రామాలలో కూలీ డబ్బులు ఇవ్వలేదని విమర్శించారు. సంవత్సరంలో ఎక్కువ రోజులు సిబ్బంది మొత్తంగా పనుల



రూపకల్పన లోనే నిమగ్నమై ఉంటుండగా సీజన్ ప్రారంభమైన కూడా పనులు ప్రారంభించకపోవడంలో ఆంతర్యమేమిటని అన్నారు. వెంటనే పనులు ప్రారంభించి కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. మేట్లకు గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. లేదంటే ఆందోళనలు చేపడుతామని హెచ్చరిం చారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా నాయకులు ఎన్నకుస కుమార్, పోతుకనూరి ఉపేందర్, గంగాపురం మహేందర్, సాంబరాజు దుర్గాప్రసాద్, పొలాస కిష్టయ్య, గోసంగి శంకరయ్య, పుల్ల రాజేశ్వరి, మునికొండ రేణుక, గడ్డం రేణుక, సరిత, కాకర్ల పద్మ,బాబు, మల్లేశం, మబ్బు వెంకటేష్, కుంభం రాజు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే పల్లె నిద్ర

- ప్రత్యేక అధికారి అప్పయ్య

**నవతెలంగాణ -తాడ్వాయి**

ప్రజా సమస్యల పరిష్కారానికే గ్రామాల్లో పల్లె నిద్ర కార్యక్రమాన్ని చేపట్టినట్లు మండల ప్రత్యేక అధికారి, జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య తెలిపారు. ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్, ఎం పి ఓ శ్రీనివాస్ రావు, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి స్థానిక సర్పంచ్ గౌరబోయిన నాగే శ్వరరావు అధ్యక్షతన మంగళవారం రాత్రి తాడ్వాయి మం డలం గంగారం గ్రామపంచాయతీలో పల్లె నిద్ర చేశారు. కాటాపూర్ గ్రామంలో ప్రభుత్వ గిరిజన బాలుర వసతి గృహంలో పరిశీలించి విద్యార్థుల, ఆహారపు మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు 10/10 జీపీఏ సాధించాలని సూచించారు. అనంతరం వారి స్టడీ గురించి పరిశీలించారు. గంగారం గ్రామసభలో సమస్యలను అడిగి తెలు సుకున్నారు. ఉదయమే గంగారం గ్రామపంచాయతీ పరిధి వీధి వీధిలో తిరుగుతూ మంచినీటి సమస్య, విద్యా వైద్య అనేక సమస్యల గురించి పరిశీలించారు. అన్నారం పెద్ద చెరువు పూడికతీత పనులు తదితర అంశాల గురించి గ్రామ సభల్లో చర్చించారు. ఈ





సందర్భంగా ప్రత్యేక అధికారి అప్పయ్య మాట్లాడుతూ గ్రామాల్లోని వివిధ సమస్యల పరిష్కారానికి ప్రజాక్షేత్రంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పల్లెనిద్ర నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తు న్నట్లు తెలిపారు. కార్యదర్శి మధు, టెక్నికల్ అసిస్టెంట్ అనిల్ గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలను ఎంపీడీవో పరిశీలన



నవతెలంగాణ- మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని బ్రాహ్మణపల్లి మహాదేవపూర్ గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకంలో నిర్వహిస్తున్న నర్సరీలను మంగళవారం ఎంపీడీవో ఏం శంకర్ నాయక్ పరిశీలించారు. మొక్కలకు ఎప్పటికప్పు డు నీరు పట్టి సంరక్షించాలన్నారు. ఆయన వెంట గ్రామ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది ఉన్నారు.



### చల్లా చేయూత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని కొండంపేటలో నిరుపేద శనిగరం పోచయ్య కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నా డు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు, కాటారం పీఏసీఎస్ ఛైర్మన్ చల్లా నారాయణరెడ్డి మంగళవారం పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థికసాయం అందజేశారు. సర్పంచ్ అడ్డురి కుమారస్వామి, నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ సంబురాలు

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని కాటాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేసి విద్యార్థులచే పలు ప్రయోగాలు చేయించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి ఏ జయదేవ్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు పరిశీలన, పరిశోధనాత్మక దక్పథం అలవర్చుకోవాలన్నారు. కాటాపూర్ జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఎండీ జాఫర్ అలీ, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం పాయం మానేశ్వర రావు సైన్స్ ఉపాధ్యాయులు వి శ్రీనివాస్, జి రాజేష్, పీడీ మదన్మోహన్, ఉపాధ్యాయులు పద్మజ, సంధ్యారాణి, అక్బర్ పాషా, జయపాల్, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**గోవిందరావుపేట :** విద్యార్థులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో ఎంతో ఎత్తు ఎదగాలని డీఆర్డీఓ నాగ పద్మజ అన్నారు. మంగళవారం జాతీయ సైన్స్ డే సందర్భంగా ప్రభుత్వ బాలికల పాఠశాలలో రామన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. ఈ సందర్భంగా పలు విద్యాలయాలు, అంగన్ వాడి కేంద్రాలు ఆకస్మిక తనిఖీలు చేసి వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించారు. అనంతరం జాతీయ సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జి బిట్లను ప్రారంభించారు. బాలికల పాఠశాల ప్రదానో పాధ్యాయురాలు జ్యోతి, సైన్స్ టీచర్‌ను అభినందించారు. సర్పంచ్ లక్ష్మి జోగానాయక్, ఎంఈఓ గొంది దివాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**కాటారం :** కాటారం మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సందర్శనార్థం వివిధ సైన్స్ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ హరిగోప్పల రాజేందర్, వైస్ ప్రిన్సిపాల్ సిరిసిల్ల శ్రీనివాస్, జే శ్రీలత, సైన్స్ ఉపాధ్యాయులు కే సంధ్యారాణి, కే రాజయ్య బి శ్రావణ్, ఆర్ సంతోష్, గోపాలకృష్ణ, నాగేశ్వరరావు, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

**మంగపేట :** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల కేంద్రం లోని జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిట్స్ ఆహుతులను అలరించాయి. స్కూల్ మేనేజ్‌మెంట్ చైర్మన్ ధీగొండ నర్సింహారావు, కస్తూరిబాయి ఎస్వీఓ కొమరగిరి సామ్రాజ్యం, మైనార్టీ యువజన నాయకుడు ఎండి.గఫార్ ఖాన్, ఆర్ఎంపీ వైద్యులు పి.శ్రీధర్‌తోపాటు పలువురు ఎగ్జిబిట్లను సందర్శించి అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి మేనక, ఉపాధ్యాయులు ఎస్ క్రాంతి, సిహెచ్ మాధురి, శ్రీనివాస్, శివకుమార్, వెంకటేశ్వర్లు, పద్మావతి, నజీమ్ అత్తార్,నాగేశ్వరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**మంగపేట :** మండలంలోని ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో మంగళవారం జాతీయ సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు ఎగ్జిబిట్లతో సందడి చేశారు. మండలంలోని మంగపేట, కమలాపురం, కోమటిపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులు వివిద రకాల ఎగ్జబిట్లను ప్రదర్శించి సందర్శకుల మన్ననలు పొందారు. కమలాపురం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను మండల ప్రత్యేక అధికారి తుల రవి, ఇంచార్జ్ ఎంపీడీఓ పి శ్రీనివాస్, ఎంఈఓ లకావత్ రాజేష్‌కుమార్ ఎగ్జిబిట్లను సందర్శించారు. అనంతరం కమలాపురం జెడ్పీహెచ్ఎస్ పాఠశాల పదవతరగతి విద్యార్థులకు అందించే స్నాక్స్ పై వారి అభిప్రాయాలు తీసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించి మెనూ ప్రకారం ఆహారం అందించాలని ఆదేశించారు. మన ఊరు మనబడికి సంబంధించిన నిర్మాణ పనులను ప్రత్యేక అధికారి తుల రవి పరిశీలించారు. నిర్మాణంలోని డైనింగ్ హాల్, హ్యాండ్ వాష్, కలరింగ్ పనులను పరిశీలించి గుత్తేదారుకు సూచనలు చేసి సకాలంలో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

**గణపురం :** చెల్పూర్ గ్రామంలోని ఎంజీఎం హైస్కూల్ జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు వివిధ రకాల 73 సైన్స్ ప్రాజెక్టులు , 52 ఎగ్జిబిట్లు ,విద్యా సాంకేతికత పరిజ్ఞాన విషయాల నాటికలు, నృత్యాలు ప్రదర్శించారు. పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్, పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్ ,ప్రిన్సిపల్ మధుకర్, సీనియర్ సైన్స్ ఉపాధ్యాయులు చిర్ర యాకేష్ గౌడ్ సదానందం, రవికుమార్ రేవతి, లక్ష్మి శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.













**కాటారం :** మండల కేంద్రంలోని ఆదర్శ హై స్కూల్‌లో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆదర్శ విద్యా సంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్‌రావు పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ శాస్త్రీయ దక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. కరస్పాండెంట్ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కషిత , ఉపాధ్యాయులు బి ఏ రావు, అనిష్, వెంకట్రాజం పాల్గొన్నారు.

**ములుగు :** బరిగలపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కొత్త పల్లి పోషన్న, సహచర ఉపాధ్యాయులు పోరిక రతన్ సింగ్ ఆధ్వర్యంలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం, సైన్స్ ప్రాజెక్టుల మేళా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తమ సైన్స ప్రాజెక్టులను పాఠశాల ఆవరణలో ప్రదర్శించారు. .ముగింపు సమావేశం ప్రధానోపాధ్యాయులు కొత్త పల్లి పోషన్న అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్పంచ్ గరిగ లత నర్సింగరావు బహుమతులు అందజేశారు. వైనాల గీత, సుమలత,ఎల్లమ్మ పాల్గొని విద్యార్థులను అభినందించారు.

**ములుగు :** వెంకటాపూర్ మండలంలోని జడ్పీహెచ్ఎస్ నర్సాపూర్ పాఠశాల లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సైన్స్ కి సంబంధించిన వివిధ చిత్రాలను ముగ్గుల ద్వారా వేశారు. విద్యార్థులు వివిధ ప్రయోగాలను చేసి ప్రదర్శించిన అనంతరం విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ప్రధానోపాధ్యాయులు ఠాకూర్ మంజుల ఉపాధ్యాయులు ఏళ్ళ మధుసూదన్, విమల, ఆజ్మీర సులోచన, సముద్రాల శ్రీనివాసా చార్యులు, బండారి జగదీశ్ పాల్గొన్నారు.



## ఎవరికి లంచం ఇవ్వొద్దు : ఎమ్మెల్యే దుద్దిళ్ల

నవతెలంగాణ-మల్హర్‌రావు

కల్యాణ లక్ష్మీ చెక్కుల మంజూరులో భాగంగా లబ్దిదారులు అధికారులకు, దళారులకు, సిబ్బందికి ఎవరికి రూపాయి లంచం ఇవ్వొద్దని జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు అన్నారు. మంగళవారం మండలంలోని తాడిచెర్లలో 9, ఆన్‌సాన్‌పల్లిలో 1, చిన్నతూండ్లలో 4, కొండంపేటలో 6, మల్లారంలో 2, నాచారంలో 4,పెద్దతూండ్లలో 1, వల్లెం కుంటలో 1 మొత్తం 28 కల్యాణలక్ష్మీ చెక్కులను మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు.

### రుద్రారం భూ సమస్యను పరిష్కరించాలి

ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న రుద్రారం గ్రామ భూ సమస్యను పరిష్కారం చేయాలని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబ తహశీల్దార్ శ్రీనివాస్‌ను ఆదేశించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మండల అధ్యక్షుడు రాజయ్య రుద్రారం గ్రామంలోని సర్వే నెంబర్ 286,285 ప్రభుత్వ భూముల సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే తహశీల్దార్‌ను ఆదేశించారు. పేద కుటుంబాలకు న్యాయం జరిగేలా మోకాపై భూములను పరిశీలించి,భూ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. మల్లారం ఇసుక క్వారీ వద్ద రెండుమూడు రోజులుగా ప్రజల మధ్య జరుగుతున్న ఉపాధి సమస్యను పరిష్కరించాలన్నారు.


### అధైర్య పడవద్దు అండగా ఉంటాం

అధైర్య పడవద్దు కాంగ్రెస్ పార్టీ అన్నివిధాలా అండగా ఉంటుందని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.మంగళవారం మండలంలోనిమల్లంపల్లి, రుద్రారం, తాడిచెర్ల గ్రామాల్లో ఇటీవల పలు కారణాలతో మృతి చెందిన పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.

### డాక్టర్, మందులు లేక ఇబ్బందులు

మండల కేంద్రమైన తాడిచెర్ల పీహెచ్‌సీలో వైద్యాధికారితోపాటు మందులు, చిన్నారులకు ప్రతి బుధవారం వేసే బిసిజి,పోలియో వ్యాక్సిన్ అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులకు గురివుతున్నామని మండల ప్రజలు, కల్యాణ లక్ష్మీ చెక్కులు తీసుకునేందుకు వచ్చిన ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబుకు ఫిర్యాదు చేశారు. ఆరోగ్య కేంద్రంలో నిత్యం వస్తున్న పేదలకు వైద్యం అందించాలని వైద్య సిబ్బందిని ఎమ్మెల్యే ఆదేశించారు. జిల్లా వైద్యాధికారి శ్రీరామ్‌తో ఫోన్లో మాట్లాడి వైద్యాధికారిని నియమించాలని కోరారు. బుధవారం నుంచి కాంట్రాక్టు వైద్యుడు రాజును నియమిస్తామని డీఎంహెచ్ చెప్పినట్లు తెలిపారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీటీసీ అయిత కోమల రాజిరెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ సరితా, సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, వొన్న తిరుపతిరావు, సర్పంచ్ శనిగరం రమేష్, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య, ఎంపీపీ చింతలపల్లి మల్హర్ రావు, వైస్ ఎంపీపీ బడితేల స్వరూప రాజయ్య, ఉపసర్పంచ్ చెంద్రయ్య, నాయకులు చెంద్రయ్య, అశోక్ మల్లయ్య, సది, పాల్గొన్నారు.

## తైక్వాండోలో కస్తూర్బా గాంధీ విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యార్థినిలు తైక్వాండో పోటీల్లో పాల్గొని విజయం సాధించారు. జిల్లా కేంద్రం లో జిల్లాస్థాయి తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో ఈనెల 26న పోటీ లను నిర్వహించారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల నుండి 30 మంది విద్యార్థులు పాల్గొని పథకాల పరంపర కొనసాగించారు. 11 మంది విద్యార్థినీలు బంగారు పథకాలు, 12 మంది విద్యార్థినీలు వెండి, ఏడుగురు విద్యార్థినీలు కాంస్య పథకాలు సాధించినట్లు స్పెషల్ ఆఫీసర్ సుమలత మంగళవారం తెలిపారు. పథకాలు సాధించిన విద్యార్థినీలను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించింది. కోచ్ మామిడి శ్రావణి, ఉపాధ్యాయనీలు ,విద్యార్థులు పాల్గొన్నారు.



## 'అవగాహన కలిగి ఉండాలి'

నవతెలంగాణ - ములుగు

స్వచ్ఛభారత్ మిషన్ శానిటేషన్ ప్లాన్ అమలుపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని డివిజనల్ పంచాయతీ అధికారి దేవరాజ్ అన్నారు. మంగళవారం ములుగు మండలంలోని జీవంతరావు పల్లి గ్రామపంచాయతీ లో స్వచ్ భారత్ మిషన్ అవగాహన శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా రెండవ రోజు జీవంతరావు పల్లి గ్రామంలో శానిటేషన్ ప్లాన్ నిర్వహించారు. గ్రామంలో డ్రైనేజీ శుభ్రత తడి చెత్త, పొడి చెత్త మరుగుదొడ్ల నిర్మాణం వాడకం ఇంకుడు గుంతలు, ప్లాంటేషన్ తదితర అంశాలపై స్వచ్ఛభారత్ మిషన్ శిక్షణ బృందం గ్రామంలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఐ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిది ద్దుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఇక్బాల్, 7 సర్పంచ్ రత్నం భద్రయ్య, పంచాయతీ కార్య దర్శి దామోదర్, చ్ఛభారత్ మిషన్ కోఆర్డినేటర్ మై మున్నీసా ట్రేనర్స్ రహీముద్దీన్, ఎంపీఓ రాజు , తదితరులు పాల్గొన్నారు.



## స్థానికులకు ఉపాధి కల్పించాలి

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ ఉమ్మడి మండలంలోని పంకన గోదావరి నదిలో క్వారీలో ఒకటి రెండుటీఎస్ ఎండీసీ ఆధ్వర్యంలో నిర్వహించే ఇసుక క్వారీల్లో ఇసుక తీయడానికి మంగళవారం ప్రజా అభిప్రాయ సేకరణ ఏర్పాటు చేశారు. ప్రజలు తమ గ్రామానికి చెందిన నిరుద్యోగ యువతకుఉపాధి కల్పించాలని ఎలాంటి ఇబ్బందులు లేకుండా రోడ్డు నిర్మించుకోవాలని కోరారు. టీఎస్ఎండిసి పిఓతారక్ రెడ్డి మాట్లాడుతూ పంకన ఒక్క క్వారీలో 19.98హెక్టార్లో 3,95,638 క్యూబిక్ మీటర్లు, రెండవ క్వారీలో 2164హెక్టార్లో 4,32,772క్యూబిక్ మీటర్లు తీయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ స్వర్ణలత, వరంగల్ జిల్లా ఈసీ సునీత, ఎంపీపీ బుచ్చక్క, జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందు తప్పనిసరి : సర్పంచ్

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఎర్ర చెరువు ప్రాంగణంలో తెలంగాణ పశు వైద్య,పశు సంవర్ధక శాఖల ఆధ్వర్యంలో గొర్రెలకు,మేకలకు నట్టల నివారణ మందును ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమాన్ని సర్పంచ్ శ్రీపతిబాపు, జెడ్పీటీసీ గుడాల అరుణశ్రీనివాస్, సహకార బ్యాంక్ చైర్మన్ తిరుపతిరెడ్డి మంగళవారం ప్రారంభించారు. గొర్రెలు,మేకల పెంపకదారులు మూగ జీవాలకు నట్టల నివారణ మందు అందజేసేలా చూడాలని సర్పంచ్ తెలిపారు. ప్రజారోగ్యంతో పాటు, జీవాల ఆరోగ్య సంరక్షణకు తెలంగాణ ప్రభుత్వం పాటుపడుతుందని అన్నారు. వ్యవసాయ సహకార సంఘం ఛైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ... సీజనల్ వ్యాధులను అరికట్టడానికి గొర్రెలు,మేకలకు నట్టాల నివారణ మందు తాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మల్లేష్, గొర్రెలు,మేకల పెంపకందారులు, తదితరులు పాల్గొన్నారు.



## జూకల్ పాఠశాలకు సైన్స్ ల్యాబ్ ఇన్ట్రుమెంట్స్ అందజేత

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని జూకల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ నిధుల నుండి రూ.2.30లక్షల విలువగల సైన్స్ ల్యాబ్ సాధన పరికరాలను మంగళవారం జెడ్పిటిసి గొర్రె సాగర్ అందజేశారు. అనంతరం విద్యార్థుల సైన్స్ ఎగ్జిబిట్లను సందర్శించి ప్రతిభావంతులకు బహుమతులు అందజేశారు. జాతీయ సైన్స్ దినోత్సవం గురించి విద్యార్థులతో మాట్లాడుతూ విద్యా ర్థులు సైన్స్‌లో ప్రతిబ పెంచుకొని వి ద్యారంగంలో అత్యున్నత స్థానానికి ఎ దగాలన్నారు. సైన్స్ ల్యాబ్ పరికరాల్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రధానఉపాధ్యాయుడు చంద్రశేఖర్, ఎంపీటీసీ జాంబుల తిరుపతి, ఎస్ఎంసీ చైర్మన్ గుండకరి రమేష్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.







## తమ్మినేనికి వీఆర్‌ఏల వినతి



నవతెలంగాణ-పరకాల

సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రంకు వీఆర్‌ఏల సంఘం జాక్ ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు మంగళవారం సీపీఎం రాష్ట్ర నేత రౌతుమనోహర్ స్థూప ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనగా వీఆర్‌ఏల సంఘం నాయకులు వినతి పత్రాన్ని అందజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వీఆర్వోల స్కేల్ జీవో ఇస్తానని ఇప్పటికే ఆరేళ్లయినా అమలు చేయలేదన్నారు. 80రోజుల రిలే నిరాహార దీక్ష చేపట్టినా సీఎం కేసీఆర్ కరుణించక పోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా మీ ఆధ్వర్యంలో వీఆర్‌ఏల పే స్కేల్ జీవో వచ్చేలా సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏల సంఘం నాయకులు సూరరాజు తదితరులు పాల్గొన్నారు.

## అన్నారం షరీఫ్ దర్గా హుండీ లెక్కింపు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ప్రముఖ యాత్ర స్థలమైన అన్నారం షరీఫ్‌దర్గాలో మంగళవారం వక్ఫ్‌బోర్డ్ ఇన్‌స్పెక్టర్ రియాజ్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు ప్రక్రియ పూర్తి చేశారు. ఈ లెక్కింపులో 40 రోజులకుగాను రూ.2,81,660లు ఆదాయం వచ్చిందని రియాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆర్ఐ మందభారతి, దర్గాసిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైద్యరంగానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం పెద్దపీట

### 'కంటి వెలుగు'ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

### వరంగల్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతివెంకటరమణరెడ్డి



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్య రంగానికి పెద్దపీట వేస్తుందని వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. మండలంలోని నేరేడుపల్లి, పత్తిపాక గ్రామాలలో మంగళవారం ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాలను ముఖ్యఅతిథిగా జడ్పీ చైర్పర్సన్ జ్యోతి పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు కంటి వెలుగు కార్యక్రమం విజయవం తం చేస్తున్నారని, అతిత్వరలో గిన్నిస్ రికార్డు ఎక్కే అవకాశాలు ఉన్నాయన్నారు. సర్వేంద్రియానం నయనం ప్రధానమని, ప్రతి ఒక్కరికి కంటి సమస్యలు ఉంటాయని, 18 ఏళ్ల పైబడిన ప్రతి ఒక్కరు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, సబ్ సెంటర్లలో వైద్యుల నియామకం చేపట్టి, పల్లె దావకానల ద్వారా వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివద్ధి పనులను చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు అర్థరహిత విమర్శలు చేస్తున్నాయని, ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. బీజేపీ పరిపాలన రాష్ట్రంలో ఉచితంగా విద్య, వైద్యం ఇస్తుందా అని ప్రశ్నించారు. విద్యారంగానికి ప్రాధాన్యతనిస్తూ నిరుపేదలు చదువుకోవడానికి వందలాదిరిగా గురుకులాలు ఏర్పాటు చేసిందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సుఖప్రసవాల సంఖ్య పెరగడానికి ప్రభుత్వం కేసీఆర్‌కిట్లు పంపిణీ చేస్తుందన్నారు. కంటి వెలుగు శిబిరంలో రోజుకు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా అద్దాల పంపిణీ చేస్తారని, శస్త్రచికిత్సలు అవసరమైన వారిని గుర్తించి ఎంజీఎంకు రెఫర్ చేస్తారని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, స్థానిక సర్పంచ్‌లు చిట్టిరెడ్డి రాజిరెడ్డి, ఆకుతోట రాజేష్, బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ అఖిల్, ఉప సర్పంచ్ తుడుం సరోజనామల్లయ్య, వార్డుసభ్యులు రామ రాజు, స్వామి, ఐలయ్యమొగిలి,నాయకులు జయపాల్ రెడ్డి, శ్యాం సుందర్‌రెడ్డి, ప్రవీణ్, కిరణ్, ఆప్తాల్మిక్ ఆఫీసర్ రవీందర్, ఎంపీడీవో కృష్ణమూర్తి, ఎంపీఓ రంజిత్ కుమార్, వైద్య సిబ్బంది చలపతి, హేమలత, స్వరూప పాల్గొన్నారు.

# గణేష్‌కుంట తండాకు మహర్దశ : ఎర్రబెల్లి



నవతెలంగాణ-రాయపర్తి

గణేష్ కుంట తండా గ్రామ పంచాయతీకి మహర్దశ వచ్చిందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని గణేష్ కుంట తండాలో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న గ్రామ ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టి గడప గడప తిరుగుతూ గిరిపుత్రులను ఆప్యాయంగా పలకరించారు. టిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునవత్ నరసింహ నాయక్ చేపట్టిన విందులో పాల్గొని కార్యకర్తలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ ఆధ్యాత్మిక చింతనతో శాంతియుత జీవితాన్ని పొందవచ్చు అన్నారు. గ్రామాల్లో ఆలయాలను ఏర్పాటు చేసుకోవడం శుభ సూచికమని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ఆలయాల పూర్వ వైభవానికి ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు. పాలకుర్తి నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్నటువంటి దేవాలయాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రతిపల్లెను అభివృద్ధి పథంలో నడిపించడమే అంతిమ లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వ్యాఖ్యానించారు.

ఈ కార్యక్రమంలో ఎస్టీకార్పొరేషన్ మాజీ చైర్మన్ గాంధీ నాయక్, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ ఆకుల సురేందర్ రావు, సర్పంచ్‌లు మునావత్ సుజాత నరసింహనాయక్, గజ్జవెల్లి అనంత ప్రసాద్, ఎంపీటీసీ బండి అనూష రాజబాబు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేధింపుల ఘటనలో ఎఎస్‌డబ్ల్యూఓపై అధికారుల విచారణ

### కేసు నమోదుచేసిన పోలీసు అధికారులు



నవతెలంగాణ-కమలాపూర్

హాస్టల్‌లో పనిచేస్తున్న మహిళా కామాటిని మానసికంగా, లైగింక వే ధింపులకు గురిచేస్తున్న ఎఎస్‌డబ్ల్యుఓపై అధికారులు మంగళవారం విచారణ చేపట్టారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని ఎస్సీబాయ్స్ హాస్టల్‌లో గత ఆరునెలల నుండి కుక్ అసిస్టెంట్ (కామటి)గా పనిచేస్తున్న తనను హసన్‌పర్తి ఏఎస్‌డబ్ల్యుఓగా విధులు నిర్వహిస్తున్న లక్ష్మణ్‌నాయక్ గత ఆరునెలల నుండి మానసికంగా వేధిస్తూ శారీరకంగా లొంగమని లైంగిక వేధింపులకు గురిచేస్తూ, నానా ఇబ్బందులు పెడుతున్నాడని అతడి నుండి రక్షించి లక్ష్మణ్ నాయక్ పై తగిన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని కోరుతూ బాధితురాలు సీపీ, కలెక్టర్, డిడిఓలకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఔట్‌సోర్సింగ్ మహిళా ఉద్యోగినికి ఎఎస్‌డబ్ల్యువో లక్ష్మణ్‌నాయక్ ఫోన్ చేసి నేను హాస్టల్‌కు వస్తాను, అని లేదా మా(ఫ్రెండ్ రూమ్‌కి వస్తావా, ఆఫీస్‌కు రమ్మని, బయటికి వెళ్దామని, రూమ్ తీసుకొని ఉండురూమ్‌లో కలుసుకుందామని, అనేక రకాలుగా తనను వేధిస్తూ తనను శారీరకంగా, లొంగమని ఇబ్బంది పెట్టేవాడని. లేనిచో నీ ఉద్యోగం తీసివేస్తా నీవు ఇంటిదగ్గరే ఉంటావు, అంటూ బెదిరించేవాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విధంగా వేధిస్తూ ఉండగా అనేక సందర్భాలలో తప్పించుకుని ఈ వేధింపులు భరించలేక ఒకరోజు ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలిపినది. అతని వేధింపులు, బూతుతిట్లు, భరించలేక జరుగుతున్న విషయాలు అన్నీ తన సోదరికి వివరించడంతో శుక్రవారం సీపీకి, కలెక్టర్‌కు, డీడీఓలకు అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో మహిళా సమస్యపై స్పందించిన కలెక్టర్ ఆ సమస్యపై విచారణ జరిపి నివేదిక అందజేయాలని ఆదేశాలు జారీ చేయడంతో సోమవారం ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవిలత, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ అధికారి సరిత, జిల్లా అధికారి నీరజ లు ఫిర్యాదు చేసిన మహిళతోపాటు ఎఎస్‌డబ్ల్యుఓను విచారణ చేశారు. నివేదికను కలెక్టర్‌కు సమర్పిస్తున్నట్లు తెలిపారు. ఏఎస్‌డబ్ల్యుఓ లక్ష్మణ్ నాయక్‌పై కేసు నమో దు చేసిచర్యలు తీసుకోవాలని కమలాపూర్ పోలీస్ స్టేషన్లో మహిళ ఫిర్యాదు చేయడంతో విచారణ చేసిన పోలీసులు లక్ష్మణ్ నాయక్ పై కేసు నమోదు చేసినట్లు సీఐ సంజీవ్ తెలిపారు.

## హెల్మెట్‌తోనే ప్రాణ రక్షణ : ఎస్సై



నవతెలంగాణ-శాయంపేట

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాలు జరిగిన ప్రాణ నష్టం జరగకుండా కాపాడుకోవచ్చని ఎస్ఐ ఇమ్మడి వీరభద్రరావు అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలోమంగళవారం జననిర్ణయం పత్రికా యజమాన్యం హెల్మెట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టగా, ముఖ్యఅతిథిగా ఎస్సై వీరభద్రరావు పాల్గొని మాట్లాడారు. ద్విచక్ర వాహన దారులు విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ ధరించకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణనష్టం ఎక్కువగా సంభవిస్తుందన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వాహనదారుల తలకుగాయాలయితే వైద్య చికిత్సకు కూడా భారీ ఖర్చు చేయాల్సివస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు ప్రాణ రక్షణ కోసం హెల్మెట్ ధరించి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ద్విచక్ర వాహనదారులను చైతన్యవంతులను చేయడానికి జన నిర్ణయం పత్రిక యజమాన్యం ముందుకు వచ్చి హెల్మెట్లు పంపిణీ చేయడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం హెల్మెట్ల ఆవశ్యకతపై ముద్రించిన డోర్ స్టిక్కర్స్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పత్రికా ఎడిటర్ దామెర రాజేందర్, మండల రిపోర్టర్ సతీష్ పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో కుక్కల బెడదను నివారించాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాంగ్రెస్‌పార్టీ ఎస్సీడి పార్లమెంట్ కార్యాలయంలో జిల్లా చైర్మన్ వరంగల్ పార్ల మెంట్ నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో కుక్కలబెడద రోజురోజుకు చాలా ఎక్కువవుతున్నందున ప్రజలను రక్షించాల్సిన ప్రభుత్వాలు కుక్కలను నివారించడంలో విఫలమయ్యారని దుయ్యబ ట్టారు. పట్టణాలలో ఉన్న ప్రజలకే రక్షణ లేకుండాపోతుంది, మరి గ్రామాల పరి స్థితి, తండాల పరిస్థితి ఏంటని డాక్టర్ రామకృష్ణ వాపోయారు. కుక్కల బెడదను నివారించడానికి రెండుతెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చొరవ తీసుకొని ప్రజలకు రక్షణ కల్పించాలని కాంగ్రెస్‌పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.కుక్కలను కూడా నివారించలేని ముఖ్యమంత్రులు రాష్ట్ర ప్రజలను అనుకోకుండా భారీ వర్షాలు భూ కంపం తదితర విపత్తుల నుండి ఎలాకాపాడుతారని మండిపడ్డారు. ఇలాంటి అసమర్థ ప్రభుత్వాలను ఎన్నుకోకుండా సజావుగా పరిపాలన సాగించే నాయకు లను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులుమాదా సియా కు కుమారివిజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సీ ఇంటర్నల్ మార్కుల సేకరణ పూర్తి

నవతెలంగాణ-వేలేరు

రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం జిల్లా విద్యాశాఖ సూచన మేరకు 2022 - 23 విద్యాసంవత్సరం మండలంలోని 10వ తరగతి చదువుతున్నవిద్యార్థుల ఇంటర్నల్ మార్కుల ధృవీకరణ సోమ, మంగళవారం రెండురోజుల్లో పూర్తి చేసినట్లు మండల వెరిఫికేషణ్ టీం సభ్యులు ఎంఎస్‌వో మహేష్‌నాయక్, మహిపాల్ పట్నాయక్, వీరయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని 8 ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో 302 మంది విద్యార్థులు 10 వ తరగతి చదువుతున్నారని. వారి ఇంటర్నల్ మార్క్స్ ధ్రువీకరణ పూర్తి చేసి ఆన్లైన్ చేయడానికి ఆమోదించడం జరిగిందన్నారు. ఇట్టివివరాలను విద్యాశాఖ ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, 10 వ తరగతి బోధించే ఉపాధ్యాయులు, సిఆర్పీలు పాల్గొన్నారు.

# పీజీ విద్యార్థి డాక్టర్ ప్రీతిది హత్యా..! ఆత్మహత్యా..!



నవతెలంగాణ-వరంగల్

కాకతీయ మెడికల్ కాలేజీలో జరిగిన వైద్య విద్యార్థి డాక్టర్ ప్రీతిది హత్యా..! ఆత్మహత్యా..! అనే అనుమానాలు పలువురు నుండి వ్యక్తమవుతున్నాయి. కాకతీయమెడికల్ కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని డాక్టర్ ప్రీతి ఆదివారం రాత్రి నిమ్స్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన విషయం విధితమే. చురుకుగా ఉండేడాక్టర్ ప్రీతి పది, ఇంటర్‌లో మెరిటి సాధించి వైద్య వృత్తిపై మక్కువతో ఎంబీబీఎస్ పూర్తి చేసిన తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉద్యోగం వచ్చినా వెళ్లకుండా పీజీ మొదటి సంవత్సరంలో కాకతీయ మెడికల్ కాలేజీలో చేరి ఉన్నతమైన చదువులు చదివి పేదలకు సేవలందిస్తుందని అనుకున్న క్రమంలోసైఫ్ అనే మానవ మృగం ర్యాగింగ్ చేసి డాక్టర్ ప్రీతి ని బలిగొన్నడనే ఆరోపణలు రావడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేగింది. సైఫ్ చెప్పిన మాటలను ఎదిరించినందుకే సైఫ్ మత్తు ఇంజక్షన్ఇచ్చి హత్య చేశాడా.. లేదా సైఫ్ ర్యాగింగ్ చేసినందుకు డాక్టర్ ప్రీతి ఆత్మహత్య చేసుకుందా ? లేక ఈ సంఘటన వెనుక ఇంకా ఏమైనా కారణాలు ఉన్నాయే మో.. అనే అనుమానాలు పలువురి నుండి వ్యక్తమవుతున్నాయి. డాక్టర్ ప్రీతి కి సైఫ్‌తో జరిగిన ఇబ్బందిని ప్రిన్సిపాల్, హెచ్ వో డీ లకు చెప్పిన వెంటనే స్పందిస్తే ఈ సంఘటన జరగక పోవచ్చు ఏమో అని పలువురు గుసగుస లాడుకుంటున్నారు. పోలీసులు స్పందించిన రీతిగా కాకతీయ మెడికల్ కాలేజీ హెచ్‌వొడి, ప్రిన్సిపాల్‌లకు చెప్పినపుడు వారు సరైన సమయంలో స్పందించి డాక్టర్ ప్రీతికి మనోధైర్యం ఇచ్చి సైఫ్‌పై చర్యలు చేపడితే ఇటు డాక్టర్ ప్రీతికి ఇట్లాంటి సంఘటన జరుగక పోవచ్చు ఏమో, వారి తల్లి తండ్రికి పుట్టెడు దుఃఖంవుండేది కాదేమో అని పలువురు అనుకుంటున్నారు. సైఫ్ జీవితం ఈ విధంగా వుండేది కాదేమో, ఇరువురి తల్లి తండ్రులకు పుత్రశోకం వుండేది కాదేమో అని పలువురు గుసగుస లాడుకున్నారు.

ఇది ఇలా ఉంటే ఇంత పెద్ద కాకతీయ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ నివారణ కమిటీ లేకపోవడం వలననే చాలా మంది జూనియర్ విద్యార్థుల కు జరిగిన సంఘటనలు కూడా బయటికి రానివి చాలా వున్నాయని పలువురు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఈలాంటి సంఘటనలు జరిగినప్పుడు ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు మానవహారాలు చేస్తున్నారు.

అప్పటి వరకు పోలీసులు ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు చేసిన ధర్నా లను ఆపడానికి ఎక్కువ శ్రమపడుతున్నారు.తప్ప సంఘటనలు జరుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటలేరని పలువురు గుసలాడుకుంతున్నారు.ఆ తరువాత పోలీసు వ్యవస్థ ఈ లాంటి విషయాల్లో ప్రేక్షక పాత్ర పోషస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈలాంటి సంఘటనలు జరిగక ముందే ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి,ఈలాంటి సంఘటనలు పునావతం కాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు అనుకుంటున్నారు.

ఏది ఏమైనప్పటికి సంబంధిత అధికారులు ప్రత్యేక విచారణ కమిటీ వేసి డాక్టర్ ప్రీతిది హత్యా..! ఆత్మహత్యా..! నిజ నిర్ధారణ చేసి తేల్చాసిందే అని పలువురు అనుకుంటున్నారు.

# చెత్తను రీసైక్లింగ్ చేసే విధానంపై అవగాహన సదస్సు



నవతెలంగాణ-హన్మకొండ

ఇంట్లో వాడిన చెత్తను తిరిగి ఉపయోగించుకొని ఇంటిలోనే కంపోస్టు ఎరువును తయారు చేసుకునే విధానంపై ప్రజలను చైతన్యవంతం చేస్తూ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, ఇంజనీరింగ్ ఇండియా, ఎంజీఎఫ్ వాకర్స్ మరియు ప్రేరణ ఫౌండేషన్ సంయుక్తంగా చేపట్టిన అవగాహన కార్యక్రమం లో భాగంగా మంగళవారం హనుమకొండలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఆవరణలో కంపోస్ట్ తొట్టెను ఏర్పాటుచేసి సేంద్రియ కంపోస్టు ఎరువు తయార కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రేరణ ఫౌండేషన్ అధ్యక్షులు చెత్తను రీసైక్లింగ్ చేసే విధానంపై హనుమకొండలో బాల సముద్రంలోని కూరగాయల మార్కెట్, ఎన్జీవోస్ కాలనీలోని కూరగాయల మార్కెట్లలో కాలనీవాసులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని ఇలాంటి కార్యక్రమాల ద్వారా నగరంలోని ప్రజలందరూ అవగాహన పెంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి సానిటరీ ఇన్స్పెక్టర్ భీమయ్య, గోల్కొండ శ్రీనుగ, ప్రేరణ అధ్యక్షులు పి ఉపేందర్ రెడ్డి , ఉ పాధ్యక్షులు ఆర్తి సంపత్, ఎంజీఎఫ్ వాకర్ కార్యదర్శి బూరా రామచంద్ర మరియు పోలీసు హెడ్ క్వార్టర్ ఉద్యోగస్తులు హాజరయ్యారు.

# మండల సభకు గైర్హాజరైన అధికారులపై చర్యలు తప్పవు




నవతెలంగాణ-పర్వతగిరి

మండల సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన అధికారులపై చర్యలు తప్పవని స్థానిక ఎంపీపీ కమల, జెడ్పీటీసీ బానోత్ సింగులాల్‌లు హెచ్చరించారు. మండల కేంద్రంలోని మదర్‌థెరిస్సా మండల సమాఖ్య కార్యాలయంలో ఎంపిడిఓ చక్రాలసంతోష్ కుమార్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ సర్వసభ్య సమావేశంలో భాగంగా తొలుత వివిధ శాఖలకు సంబంధించిన మండల అధికారులు తమ పనితీరును నివేదికల రూపంలో చదివి వినిపించారు. ఈ క్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటిసి లు అధికారుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ సభాదృష్టికి తీసుకువెళ్లారు. ఈ క్రమంలో ఎంపీ కమల, జెడ్పీటీసీ సింగులాల్‌లు సంబంధిత అధికారులను వివరణ అడిగి సక్రమంగా లేకపోవడంతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రధానంగా స్త్రీ, శిశుసంక్షేమ శాఖ, విద్యుత్‌శాఖ అధికారులపై శాఖ పరంగా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓకు ఆదేశాలు జారీ చేశారు.అలాగే గైర్హాజరు ఐన అధికారులకు వెంటనే మెమోలు జారీ చేసి వివరణ ఇవ్వాలని సూచించారు.ఇప్పటికైనాప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు,తహశీల్దార్ కోమి అజ్మీరా మండల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

# నాసిరకం పనులు చేస్తే...బిల్లులు చెల్లించం

### కాలువ పనుల్లో 12 ఇంచులకు బదులు 4-6 ఇంచులు పోసింది వాస్తవమే : పీఆర్ ఏఈ లతా



నవతెలంగాణ-ఆత్మకూర్

కాకతీయుల కాలం నాటి సైడ్ డ్రైనేజ్ నిర్మాణం పనుల్లో ఫీట్ కు బదులు ఆరు ఇంచులు వేసింది వాస్తవమే అని ఇంజనీరింగ్ అధికారులు ఒప్పుకున్నారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలో జరుగుతున్న నిర్మాణం పనుల్లో నాణ్యత లోపంచడంతో నవతెలంగాణ లో ఈనెల 22 న నాసిరకం పనులు... పట్టించుకోని అధికారులు అనే వార్తను చూసి స్పందించిన కాకతీయ యూనివర్సిటీ జాక్ నేతలు,బీజేపీ పరకాల నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ పెసారు విజయ్ చందర్ రెడ్డి తో పాటు బీజేపీ నేతలు ఇర్సడ్ల సదానందం,జిల్లా ప్రోటోకాల్ ఏదుల పురం శ్రవణ్ కుమార్,ఉప్పుగల్లు శ్రీకాంత్ రెడ్డి పాటు పరిశీలించారు. వారు మాట్లాడుతు నవతెలంగాణ పత్రికలో వచ్చిన వార్త వాస్తవమే అని తేల్చారు. నాసిరకం పనులతో పాటు ఫీట్ కు బదులు నాలుగు ఇంచులు మాత్రమే పోశారని తెలిపారు. అలాగే జిల్లా ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు కమలాపురం రమేష్,రాష్ట్ర సర్పంచ్ ఫోరమ్ నాయకులు పర్వతగిరి రాజు కాంగ్రెస్ జిల్లా నేతలు కోటి డెబ్బై లక్షల రూపాయలతో నిర్మాణం అవుతున్న కాలువ పనులను పరిశీలించి అవాక్కయ్యారు. ఇంత దారుణంగా జాతీయ ఉపాధి హామీ పథకంలో మంజూరు అయినా నిధులతో అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల అండ దండలతో నాసిరకంతో పనులు చేస్తున్నారని వారు ఇంజనీరింగ్ అధికారుల పై మండిపడ్డారు. కాకతీయుల కలం నాటి 15 ఫీట్ల కాలువను వెడల్పు గల కాలువను కుదించి నాసిరకంతో కూడిన పనులు చేయడం వాళ్ళ మూడు నెల్లకే శిథిలం అవుతుందని అన్నారు.ఇంజనీరింగ్ అధికారులు కాసులకు కాక్కుతి పడి కాంట్రాక్టర్ తో కుమ్మకై నాసిరకం పనులు చేయడం ఎంతవరకు సంజసం అని జిల్లా ఎంపీటీల ఫోరమ్ అధ్యక్షులు కమలాపురం రమేష్ ప్రశ్నిచారు. అడిగే వారు లేరని కాంట్రాక్టర్ నాసిరకంగా పనులు చేస్తూ భారీగా బిల్లులు స్వాహా చేస్తూన్నరని.. దీనిపై జిల్లా ఉన్నత అధికారులు స్పందించి పనుల పై విచారణ జరిపించాలని డిమాండ్ చేసారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాసిరకం పనుల పై ఆందోళన చేస్తామని వారికీ హెచ్చరించారు. ఆత్మకూరులో అభివృద్ధి మూసుకులో నాసిరకం పనుల పై గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. అభివృద్ధి కంటే దోపిడీ ఎక్కువ జరుగుతుందని గ్రామస్తులు అంటున్నారు.

ఏది ఏమైనా ఆత్మకూరు మండల కేంద్రంలో జరుగుతున్న నాణ్యత లోపంతో జరుగుతున్న పనుల పై వరస కథనాలు రావడంతో పంచాయతీ రాజ్ డీఈ లింగ రెడ్డి,ఏఈ లతలు పరిశీలించి నాలుగు నుండి ఆరు ఇంచులు వచ్చింది వాస్తవమే అని అన్నారు. కాంట్రాక్టర్ చేత తిరిగి మరో ఆరు ఇంచులు వేయిస్తామని తెలిపారు. ఇప్పటి నుండి స్థానికంగా ఉండి నాణ్యతతో కూడిన పనులను చేయించిన తరువాతనే ఎంబీ రికార్డ్ చేస్తామని అన్నారు. పనులు కాకుండా ఎట్టి పరిస్థితుల్లో బిల్లు చేయమని తెలిపారు.

## ప్రభుత్వ ప్రోత్సాహంతో రైతులు ముందుకు రావాలి

### వరంగల్ కలెక్టర్ డాక్టర్ బీ.గోపి



నవతెలంగాణ-సంగెం

రైతులకు ప్రభుత్వం ఇచ్చేసబ్సిడీ ప్రోత్సాహంతో ఆయిల్ ఫామ్ తోటలు పెంచడానికి రైతులు ముందుకు రావాలని కలెక్టర్ గోపి పిలుపునిచ్చారు. మంగళవారం లోహితలోని ఆయిల్‌ఫామ్ నర్సరీని వరంగల్ జిల్లా కలెక్టర్ గోపి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అత్యధికంగా వంటనూనె దిగుబడి నిచ్చే బహుళ వార్షిక పంటలలో ఆయిల్ ఫామ్ ప్రధానమైనదని, రైతులు ఆయిల్ పామ్స్ పంటలను వేసుకొన్నుటకు ముందుకు రావాలని అన్నారు. నర్సరీకి సంబంధించిన తగు సూచనలను అధికారులకు, రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కందగట్ల కళావతి, హార్టికల్చర్ జిల్లా అధికారి శ్రీనివాస్ దయాకర్, తిరుపతి,రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కందగట్ల నరహరి, ఎంపీడీవో కొమురయ్య, సర్పంచ్ జ్యోతిజగన్మోహన్ రావు, దిలీప్ కుమార్, రైతు కోఆర్డినేటర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## యాప్‌లతో పంచాయతీ కార్యదర్శులకు తిప్పలు

నవతెలంగాణ-ఖానాపురం

పంచాయతీ కార్యదర్శులు అటు డిఎస్‌ఆర్,ఇటు ఈజీఎస్ కు సంబంధించిన ఎన్ఎంఎంఎస్ యాప్లను ఒకే సమయంలో నమోదు చేయాల్సి వస్తుందని, సమయం రెండు యాప్లకు అనుకూలించడం లేదని పంచాయతీ కార్యదర్శులు మనోవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా కార్యదర్శిలకు కేటాయించిన డైలీ సానిటేషన్ ఆప్ ఉదయం 9 గంటల వరకు హాజరు నమోదు చేసి ప్రతిరోజు జరిగే పారిశుద్ధ్య కార్యకలాపాలను యాప్ నందు పొందుపరిచి పల్లె ప్రగతిలో భాగంగా నిర్మించుకున్న స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్, పల్లె ప్రకతి వనాలు లాంటివి మూడుఫోటోలు తప్పనిసరిగా యాప్ నందు భద్రపరిచి పూర్తి చేయాల్సి ఉంటుంది. ఉపాధి హామీ పథకం ద్వారా పంచాయతి కార్యదర్శులకు కేటాయించిన ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా హాజరు నమోదు ప్రక్రియ ఉపాధి హామీపనులు జరిగే ప్రాంతంలో నుండి క్షేత్రస్థాయిలో చేయాల్సి ఉంది. గ్రామంలో ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశంలో ఉపాధి హామీలో పనులలో పాల్గొన్న కూలీలను ఉదయం 10 గంటల లోపు మొదటి హాజరు నమోదు చేసిన అనంతరం తర్వాత మధ్యాహ్నం 11 గంటల తర్వాత రెండవ హాజరు చేయాల్సి ఉంటుంది. పని ప్రారంభానికి ముందు పని ప్రారంభమైనాక నమోదు చేయాల్సి ఉంటుంది. ఈ యాప్ నందు ప్రతినాలుగు గంటలకు ఒకసారి హాజరు వేయవలసి వస్తుంది. మండలంలో మొత్తం 20 గ్రామపంచాయతీలకుగాను పాత తొమ్మిది గ్రామపంచాయతీలకు మాత్రమే ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం నూతనంగా నియమించబడిన గ్రామ పంచాయతీలకు ఫీల్డ్ అసిస్టెంట్ లేనందువలన ఈ రెండు యాప్ లు ఒకే సమయంలో చేయాల్సి వస్తుందని నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీ కార్యదర్శులకు సమయం అనుకూలించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో సీనియర్‌మెట్ల సహకారంతో ఆప్ పనులు చేసేవారని తెలిపారు. ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా కేవలం ఒక గ్రామ పంచాయతీ పనులు మాత్రమే చేయబడుతుందని, ఒక్క ఫోన్ ద్వారా డౌన్లోడ్ చేసుకున్న ఎన్ఎంఎంఎస్ యాప్ ఒకటికంటే ఎక్కువ గ్రామాలు పనులు నమోదు చేయడానికి అవకాశం లేకుండా పోయిందని అన్నారు. ఈ రెండు యాప్లకు సంబంధించి పూర్తిగా అప్లోడ్ చేసే విధానం ఉదయాన్నే ఉంటుందని, గ్రామపంచాయతీ పనులకు సంబంధించి ఇంటి పన్ను వసూలు, పారిశుద్ధ్య పనులు, పౌర సేవలకు, గ్రామ పంచాయతీకి సంబంధించిన అన్ని కార్యకలాపాలకు కార్యదర్శులు సమయం కేటాయించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### సమయం అనుకూలించడం లేదు : సురేష్



రెండుయాపులు ఒకే సమయంలో చేయాలంటే సమయం అనుకూలించడంలేదు. ఉపాధి హామీ కి సంబంధించిన ఎన్ఎంఎంఎస్ యాప్ ను సీనియర్ మెట్ల ద్వారా, ఫీల్డ్ అసిస్టెంట్ల ద్వారా చేస్తే బాగుంటుంది. రెండు యాప్‌లు పంచాయతీ కార్యదర్శి చేయడం వలన గ్రామపంచాయతీ పారిశుద్ధ్య పనులకు, పన్నుల వసూలు లకు ఎక్కువ సమయం కేటాయించలేకపోతున్నాం.

## ప్రజావాణి ఫిర్యాదుపై ఎంపీఓ విచారణ

నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలోని బుధరావుపేట గ్రామంలో జడ్పీహెచ్ఎస్ స్కూల్ కి మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా విడుదలైన నిధులతో పాఠశాల ప్రహరీ గోడ నిర్మించుటకు, పాఠశాల ప్రహరీ గోడకు అనుకొని ఉన్న డబ్బా దుకాణాలు అడ్డుగా వస్తున్నాయని, సెలవు దినాలలో కొందరు పాఠశాల ప్రహరీ గోడ చిన్నదిగా ఉండడంతో గ్రామస్తులు గోడలపై ఎక్కి కూర్చోవడం, పాఠశాలలోకి ప్రవేశించి తలుపులు కిటికీలు విరగ్గొడుతున్నారని, ప్రహరి గోడ ఎత్తుగా కట్టుకొనుటకు అడ్డుగా ఉన్న డబ్బాలు దుకాణాలు తొలగించాలని పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ ఎర్రబెల్లి లచ్చయ్య గతం వారంలో ప్రజావాణిలో వరంగల్ జిల్లా కలెక్టర్ గోపికి ఫిర్యాదు చేయగా స్పందించిన కలెక్టర్ మండల పంచాయతీ అధికారి రవిని విచారణ చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో బాధితులకు నోటీసులు జారీ చేసి స్థానిక సర్పంచ్ కాస ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, ఫిర్యాదుదారుడు ఎస్ఎంసి చైర్మన్ ఎర్రబెల్లిలచ్చయ్య ఆధ్వర్యంలో మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా మండల పంచాయతీ అధికారి బాధితులతో విచారణ జరిపి పాఠశాల అభివద్ధికి సహకరించాలని వెంటనే పాఠశాల ప్రహరీ గోడ నిర్మించుటకు అడ్డుగా ఉన్న దుకాణ డబ్బాలను తొలగించాలని కోరారు. అందుకు స్పందించిన బాధితులు రానున్న ఐదు రోజులలో పాఠశాల ప్రహరీ గోడ నిర్మించుటకు అడ్డుగా ఉన్న దుకాణాలను తొలగిస్తామని లిఖితపూర్వకంగా రాసి ఇచ్చినట్లు పంచాయతీ కార్యదర్శి రజిత తెలిపారు. ఇట్టి విచారణలో బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వెంకట రామ నర్సయ్య, కో ఆప్షన్ నెంబర్ పగడాల రామ నర్సింహారెడ్డి, వార్డు నెంబర్ ఓర్సు ఏకాంతం, గట్ల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పల్లాకు వినతి



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

అభివృద్ధి పనుల మంజూరీకై రైతుబంధు రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి మంగళవారం చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిల్పూర్ మండలం మల్కాపూర్ నుంచి ఆమ్లెట్ విలేజ్ కొత్తపల్లి మీదుగా ఫతేపూర్ వరకు, అలాగే మల్కాపూర్ నుంచి లింగంపల్లిలో సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంగణం వరకు రహదారి, మండలానికి మరిన్ని అభివృద్ధి పనులు చేయాలనికోరారు. ఎమ్మెల్సీ పల్లా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్కాపూర్ గ్రామ సర్పంచ్ కొంగర రవి, మండల ఇంచార్జీ పోలేపల్లి రంజిత్ రెడ్డి, కేశిరెడ్డి రాకేష్ రెడ్డి, ఉప సర్పంచ్ వంశీ, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వెన్నం మాధవ రెడ్డి, వెన్నం రవీందర్ రెడ్డి, అలుగు అశోక్‌పాల్గొన్నారు.

## బోరుమోటార్, పైపులైన్ ఏర్పాటు



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

వేసవికాలంలో ప్రజల అవసరాలకు సరిపడా తాగునీటిని అందించడానికి కృషి చేస్తామని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య అన్నారు. మంగళవారం పోలేపల్లి గ్రామంలో సీతారాముల, శివాలయం గుడి నాలుగో వార్డు ఏరియాలో మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ అంకుష్ జనరల్ ఫండ్ నుండి లక్ష యాభై వేల రూపాయల వ్యయంతో బోరు మోటర్, పైపులు వేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాల కోసం బోర్ మోటార్, పైప్‌లైన్ చేయించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాండుల యాకయ్య, వార్డు సభ్యులు పయ్యావుల రామ్మూర్తి, మాజీ ఎంపిటిసి పులిపాటి సోమలింగం, ధారావత్ భాస్కర్, పంచాయతీ కార్యదర్శి నాగార్జున, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నరేష్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

నవతెలంగాణ-మహబూబాబాద్

తను నమ్మిన విశ్వాసాలకు అనుగుణంగా జీవిస్తూ తన భావాలను బహిరంగపరుస్తున్న నాస్తికుడు బైరి నరేష్‌పై భౌతిక దాడిని లిసిపిఐ (ఎంఎల్)ప్రజాపంథా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందనీ జిల్లా నాయకులు కొత్తపల్లి రవి అన్నారు. మంగళవారం మహబూబాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంల రవి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆర్టికల్ 19 నుండి 21 వరకు జీవించే హక్కుతో పాటు తన రాజకీయ భావాలను స్వేచ్ఛగా దేశంలో ఎక్కడైనా చెప్పుకునే అవకాశాన్ని ఇచ్చిందని అన్నారు.ఇతరుల మనోభావాలను గాయపరచకుండా తన భావాలను బహిరంగపరుచుకోవాలని సుప్రీంకోర్టు సైతంఅనేక తీర్పులలో స్పష్టం చేసిందని ఆయన అన్నారు. ఒకవేళ ఉద్దేశపూర్వకంగా ఎవరైనా ఇతరులను వారి మనోభావాలను కించపరిస్తే చట్టం పరిధిలో అవసరమైన సెక్షన్లు నమోదు చేసి కేసులు పెట్టాలి.కానీ ఇలా దారికాచి దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఈకార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లాకంటి సూర్యం, భాస్కర్ రెడ్డి, నాయకులు పైండ్ల యాకయ్య, జక్కుల యాకయ్య, కాందాల రంగయ్య, ఈరల్లి మల్లేశ పాల్గొన్నారు.

## వస్తువులు అప్పగింత



నవతెలంగాణ-గార్ల

ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ వ్యక్తి పోగొట్టుకున్న బంగారు ఆభరణాలు ఉన్న పర్సును బాధితుడికి అందజేసిన సంఘటన మండలంలో మంగళవారం జరిగింది. ఏఎస్సై రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గ్యామ తండాకు చెందిన గుగులోత్ భీమా అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై మర్రిగూడెం వైపు వెళ్తుండగా బండిలో పెట్టుకున్న బంగారు ఆభరణాలు ఉన్న పర్సు జారీ పడి పోక స్థానిక పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. స్పందించిన బ్లూ కోల్ట్ కానిస్టేబుల్ సిసి కెమెరా ద్వారా డోర్నకల్ మండలం రాజు తండాకు చెందిన భూక్య బాసు అనే వ్యక్తికి దొరికినట్లు గుర్తించి బాధితుడు భీమాకు పోగొట్టుకున్న బంగారు ఆభరణాల పర్సును అందించారు.పర్సు అందజేసిన వారిలో పోలీసు సిబ్బంది శ్రీను, జి.శ్రీనివాస్, కిషన్ తదితరులు ఉన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ-ఒకరికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం విలేజ్ పల్లె ప్రకృతి వనం నర్సరీ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్న సంఘటన జరిగింది. ఈ ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలు మరొకరికి స్వల్ప గాయాలు కాగా తీవ్ర గాయాల పాలైన వ్యక్తి ఇనుగుర్తి మండలం పరిధిలోని చీన్య తండా గ్రామానికి చెందిన గుగులోత్ చంద్ర మౌళి (చందు) తండ్రి హేమన్య/భార్య వొఘిలి ఇద్దరు పిల్లలు ఉన్నారు. చంద్ర మౌళి ఉదయం వరంగల్‌కు కూలి పని నిమిత్తం చినియా తండా గ్రామం నుంచి ఉదయం కేసముద్రం రైల్వే స్టేషన్‌కు తన సొంత ద్విచక్ర వాహనంపై కేసముద్రం రైల్వేస్టేషన్‌కు బయలుదేరుతుండగా మార్గమధ్యలో కేసముద్రం విలేజ్‌గ్రామ సమీపంలోని ఉన్న పల్లె ప్రకృతి వనం వద్ద విలేజ్ నుండి ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం రెండు ఢీకొనడంతో చంద్రమౌళికి తీవ్ర గాయాలు కాగా అటుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనదారులు భార్య భర్తలకు స్వల్ప గాయాలయ్యాయి. చంద్ర మౌళి తలకు తీవ్రమైన గాయం కాగా ఘటన స్థలంలోనే అధిక రక్తస్రావంతో స్పృహ కోల్పోయాయి పడి ఉండగా ప్రత్యక్షంగా చూసిన వారు ఉదయం వాకింగ్ వెళ్లిన కొందరు108 సమాచారం అందించడంతో అక్కడికి పోలీసులు చేరుకొని అంబులెన్స్‌లో బాధితుని మహబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

పురుగుల మందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో జరిగింది. గ్రామానికి చెందిన తాటి రాజు (40) రైల్వే ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతని భార్య జ్యోతి గతేడాదిలో అనారోగ్యంతో మరణించింది. అతనికి 17ఏండ్ల కుమారుడు శ్రావణ్ కుమార్ ఉన్నాడు. ఈ క్రమంలో రెండు నెలల కిందట, యశోద అనే వ్యక్తిని రెండో వివాహం చేసుకున్నాడు. సోమవారం తనకు సెలవు ఉండటంతో ఇంట్లో నుంచి బయటికి వెళ్ళిన అతను రాత్రి వరకు ఇంటికి రాలేదు. మంగళవారం ఉదయం వెతకగా స్మశాన వాటిక వద్ద తన మొదటి భార్య జ్యోతి సమాధి సమీపంలో, విగతజీవిగా పడి ఉండటాన్ని గమనించి, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరైనారు. రాజ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాఘవేందర్ తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి




నవతెలంగాణ-గార్ల

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో ఓ వ్యక్తి మృతి చెందిన విషాద సంఘటన మండలంలో మంగళవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని రాంపురం గ్రామానికి చెందిన సిరిమర్తి శ్రీను(52) అనే వ్యక్తి సమీపంలోని పాకాలఏటిలో విద్యుత్ షాక్‌కు గురై నీటిలో శవమై తేలాడు.సమీపంలో తన వ్యవసాయ భూములకు నీరు అందించే మోటర్ ఉండటంతో మోటార్ వేయడానికి వెళ్ళి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మృతి చెందాడా..? లేక చేపలు పట్టడానికి వెళ్ళి విద్యుత్ షాక్‌తో మరణించడా..? అనే అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. తన తండ్రి శ్రీను ఎంత సేపటికి ఇంటికి రాకపోవడంతో చిన్న కుమారుడు రాజేష్ ఏటిలోని వ్యవసాయ మోటార్ దగ్గరకు వెళ్ళి చూడగా తండ్రి శవమై కనిపించడంతో కుటుంబ సభ్యులకు, గ్రామస్థులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఏఎస్సై రవీందర్, సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని వివరాల సేకరించి పంచనామా నిర్వహించారు. మృతుడు శ్రీనుకు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. శ్రీను మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

**శ్రీను కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలి**

పాకాల ఏటిలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మరణించిన సిరిమర్తి శ్రీను కుటుంబానికి ప్రభుత్వం 5 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న శ్రీను కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయిందని ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు.

## బీడీల కలకలం - తగులబెట్టిన మున్సిపల్ సిబ్బంది



నవతెలంగాణ-తొర్రూరు

బీడీల కట్టలు మంగళవారం తొర్రూర్‌లో కలకలం రేపాయి. గుర్తుతెలియని వ్యక్తులు మహబూబాబాద్ వెళ్లే దారిలో రైతు పొలంలో కుప్పలుగా పోసి ఉండటాన్ని ప్రజలు గమనించి అధికారులకు తెలిపారు. మున్సిపల్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దారిన వెళ్తూ కాలం చెల్లిన బీడీల కట్టలను పోసి వెళ్లినట్లుగా గుర్తించారు. అటు తర్వాత మున్సిపల్ సిబ్బంది వాటిని తగలబెట్టారు. బీడీల రవాణా వెనుక అక్రమ వ్యాపారాలు కొనసాగుతున్నాయేమోననీ స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## డిపాజిట్ పై అధిక వడ్డీ - డీసీసీ బ్యాంకు మేనేజర్ సంతోష

నవతెలంగాణ-జనగామ డెస్క్

రైతుల డిపాజిట్ పై అధికవడ్డీ లభిస్తుందన్ని జనగామ డిసిసిబి మేనేజర్ సంతోష అన్నారు. మంగళవారం మండలంలోని చీటూరు గ్రామంలో నాబార్డు సహకారంతో డిసిసి బ్యాంక్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు సర్పంచ్ ఐలే మల్లేశం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్యాంకులో డిపాజిట్ చేసుకున్న రైతులకు అధిక వడ్డీతో పాటు గృహ నిర్మాణం, ఎడ్యుకేషన్ లోన్ల లాకర్ సౌకర్యం, వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు హార్వేస్టర్ వరి కోత మిషన్ రుణాలు ఇస్తుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తీసుకున్న రుణాలను రైతులు సకాలంలో చెల్లించి బ్యాంకు అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ శ్రీశైలం, ఎంపిటిసి సోమలక్ష్మి, కార్యనిర్వహణ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్లు రైతులు పాల్గొన్నారు.



# ఆధార్ అప్డేట్ చేసుకోవాలి : కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఆధార్ కార్డు నవీకరణ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని మీడియా సమావేశ మందిరంలో జరిగిన జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలు, పౌర సేవలను పొందాలనుకునేవారు ఆధార్ అప్డేట్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. వివిధ ఉద్యోగాల దరఖాస్తులు, బ్యాంక్ ఖాతాలు, ధృవపత్రాలు పొందేందుకు, స్థలాల రిజిస్ట్రేషన్కు, సిం కార్డు తీసుకునేందుకు, రేషన్ కార్డు పొందడం వంటి పలు సేవలు సులభంగా పొందాలంటే ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. ఆధార్ ఆధారంగా కొనసాగుతున్న సేవలను భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్డు వివరాలు పునరుద్ధరించుకోవాలని కోరారు. 18 సంవత్సరాలలోపు ఆధార్ నమోదు నవీకరణలు 100% పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పుట్టిన పిల్లలకు ఆధార్ పొందేలా ఆస్పత్రుల్లో చర్యలు చేపడుతున్నట్లు, అన్ని ఆసుపత్రుల్లో ఈప్రక్రియ జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలో ఆధార్



ప్రక్రియ చేపట్టి 100% పూర్తిగా కార్యాచరణ చేయాలన్నారు. 15 సంవత్సరాలలో పిల్లలకు ఆధార్ అప్డేట్ చేయడం పూర్తిగా ఉచితంగా రెండుసార్లు అవకాశం ఉందని, విద్యాసంస్థలతో సమన్వయ చేసుకుని పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఆధార్ అప్డేట్ కు సంబంధించిన సమాచారం వివరాల కొరకు టోల్ ఫ్రీ నెంబరు 1947 వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఎన్ఐసి రాం ప్రసాద్ ఈడీఎం దుర్గారావు జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నాస్తికుడు బైరి నరేష్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**సీపీఐ (ఎమ్ఎల్) ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రవి**

నవతెలంగాణ-తొర్రూరు

తను నమ్మిన విశ్వాసాలకు అనుగుణంగా జీవిస్తూ తన భావాలను బహిరంగపరుస్తున్న నాస్తికుడు బైరి నరేష్ పై భౌతిక దాడిని సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. మంగళవారం తొర్రూర్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆర్టికల్ 19 నుండి 21 వరకు జీవించే హక్కుతో పాటు తన రాజకీయ భావాలను స్వేచ్ఛగా దేశంలో ఎక్కడైనా చెప్పుకునే అవకాశాన్ని ఇచ్చిందని అన్నారు. ఇతరుల మనోభావాలను గాయపరచకుండా తన భావాలను బహిరంగపరుచుకోవాలని సుప్రీంకోర్టు సైతం అనేక తీర్పులలో స్పష్టం చేసిందని ఆయన అన్నారు. ఒకవేళ ఉద్దేశపూర్వకంగా ఎవరైనా ఇతరులను



వారి మనోభావాలను కించపరిస్తే చట్టం పరిధిలో అవసరమైన సెక్షన్లు నమోదు చేసి కేసులు పెట్టాలి. కానీ ఇలా దారికాచి దాడిచేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. హిందూ వాహిని పేరుతో కొంత మంది పోలీసు రక్షణలో వాహనంలో ఉన్న బైరి నరేష్ పై దాడి చేయటం జీవించే హక్కును రాజకీయ స్వేచ్ఛ హక్కును కాలరాయటమేనన్నారు.సమాజంలో రక్షణగా ఉంటున్న పోలీసుల సమక్షంలోనే ఈ దాడి జరగటం ఆక్షేపణీయమన్నారు. దాడి చేసిన గుండాలను గుర్తించి అత్యాయత్నం కేసును నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సైన్సును బోధించే వారికి మత మౌఢ్యం నింపుకున్న వారితో ఘర్షణలు దాడులు చరిత్రలో అనేకం ఉన్నాయని చివరికి సైన్సే ఆజ్యయంగా నిలుస్తుందన్నారు. సూర్య కేంద్ర సిద్ధాంతాన్ని చెప్పిన గెలీలియోను, ప్రతిదానిని ప్రశ్నించండి అని బోధించిన సోక్రటీస్ను, భూమి సూర్యుని చుట్టూ తిరుగుతుందని నిరూపించిన బ్రూనో,కోపర్నికస్ ఇలా ఎందరో భౌతిక సామాజిక శాస్త్రవేత్తలను నాటి మత గబ్బిలాలు వెంటాడి దాడి చేసి చంపినా ప్రజలకు విజ్ఞాన శాస్త్రాన్ని అందించారన్నారు.నాస్తిక వాదం, హేతువాదం,శాస్త్రీయ దృక్పదాలపై జరుగుతున్న భౌతిక దాడులను భావజాలల తప్పుడు ప్రచారాలను ప్రజలు, ప్రజాస్వామికవాదులు నిరసించాలని అందుకు వ్యతిరేకంగా విద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా తొర్రూర్ సబ్ డివిజన్ కార్యదర్శి ముంజం పల్లి వీరన్న, బందు శ్రీను, గుగులోతు శ్రీను, మంగళపల్లి ప్రసాద్, వెంకన్న, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# సమస్య పరిష్కరించేంత వరకు పోరాటం

**ఇందిరమ్మ ఇండ్ల సాధన కమిటీ సహాయ కార్యదర్శి ఎర్ర రజిత**

నవతెలంగాణ-జనగామ

ఇందిరమ్మ మూడో విడత లబ్ధిదారుల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు పోరాటం కొనసాగిస్తామనిఇందిరమ్మ ఇండ్ల సాధన కమిటీ సహాయ కార్యదర్శి ఎర్ర రజిత అన్నారు.మంగళవారం బాణాపురం చిట్యాల ఐలమ్మ నగర్ డబల్ బెడ్ రూమ్‌ల వద్ద మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారుల చేపట్టిన రిలే నిరాహార దీక్షలను ఇండ్ల సాధన కమిటీ నాయకులు ఎర్ర రజిత, ముసిపట్ల జయలు ప్రారంభించి మాట్లాడారు.గత 15 రోజుల నుండి ఇందిరమ్మ మూడో విడత ఇండ్ల లబ్ధిదారులు చేస్తున్న ఆందోళనలు ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు.సర్వే పేరుతో కాలయాపన చేస్తూ గత కాంగ్రెస్ ప్రభుత్వం 2012-13 సంవత్సరంలో మూడో విడత ఇందిరమ్మ పథకం ద్వారా పట్టాలిచ్చి స్థలాలు చూపించడం మరిచారని నేటి తెలంగాణ ప్రభుత్వం పట్టాలు ఇచ్చిన వాళ్లకు 6 నెలల్లోడబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని వాగ్దానంచేసి ఐదు సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ పూర్తి కాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యం అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నేటికీ పూర్తి కాకపోవడం స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి నిర్లక్ష్యమే కారణం అన్నారు. అర్హులని గుర్తించి పట్టాలిచ్చాక మరోసారి సర్వేల పేరిట కాలయాపన చేయడం సరి అయింది కాదన్నారు. అలాగే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారిని ఇదే సందర్భంలో సర్వే చేయడం మోసం చేయడమే అని ఆమె అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ వెంటనే మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్ర రజిత గౌస్య మంద అనిత, తాతూరు భాగ్యలక్ష్మి, కళ్యాణ్, ఆగల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుమారన్న లేనిలోటు తీరనిది



నవతెలంగాణ-కొత్తగూడ

ప్రజల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేసిన నల్లెల కుమారస్వామన్న లేని లోటు తీరనిదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య అన్నారు. ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో నల్లెల కుమారస్వామి సంతాపసభ నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు తెలంగాణ ఉద్యమంలో ఎన్నో కార్యక్రమాలను నిర్వహించి తన వంతు పాత్రను పోషించాడన్నారు. సోనియమ్మ రుణం తీర్చుకోవాలంటే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ పార్టీ కోసం కృషి చేయాలని పార్టీ అభివృద్ధి కోసం ఎంతో శ్రమించారని కొనియాడారు. కుమారన్న మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని వారు లేని లోటును తీర్చలేమని వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరుతూ మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా నారాయణరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర బోయిన మొగిలి, మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్, ఎంపీపీ బానోత్ విజయ రూప్ సింగ్, జడ్పీటీసీ పులుసం పుష్పలత, వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య,జిల్లా నాయకులు బానోత్ విజయ రూప్ సింగ్, వీరనేని వెంకటేశ్వర్లు,గుమ్మడి సమ్మయ్య, గోవిందాపురం సర్పంచ్ ఇరుప రాజేశ్వర్, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎండి సయ్యద్, కిసాన్ మజ్దూర్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఉల్లెంగుల రమేష్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు బానోత్ వినోద్ కుమార్, నాయకులు వెలుదండి వేణు, కట్రోజు బిక్షపతి, నోముల ప్రశాంత్, బొల్లు రమేష్, బోడ ఈర్య, కార్లాయి ఉపసర్పంచ్ కేదాసు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సంపన్నుల పన్నురాయితీ రద్దు చేయాలి

**అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా - సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి**

నవతెలంగాణ-జనగామ

సంపన్నుల పన్ను రాయితీ రద్దు చేయాలని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనగామ పట్టణంలోని ఆర్టీసీ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పాల్గొని మాట్లాడుతూ సంపన్నులకు రాయితీలు ఇచ్చి సామాన్యులపై పన్నులు వేసే కేంద్ర ప్రభుత్వ విధానాలపై దేశవ్యాప్త నిరసనలో భాగంగా ధర్నా నిర్వహించడం జరిగిందని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సంపన్నులకు లక్షల కోట్ల రాయితీలిస్తూ ఆహార పదార్థాలు, మెడిసిన్స్ జీఎస్టీ విధించే విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో అతి సంపన్నులు పెరిగిపోతున్నారని, వారికి కేంద్ర ప్రభుత్వం భారీ ఎత్తున పన్ను మినహాయింపులిస్తున్నదని, ఆ పన్ను మినహాయింపులను రద్దు చేయాలని, సంపద పన్ను విధించాలని డిమాండ్ చేశారు. ఆహారసరకులు, నిత్యావసరాలు, ఔషదాలపై జీఎస్టీ విధించడం కారణంగా సామాన్యులకు తీవ్రమైన భారంగా మారుతున్నది. తక్షణమే వీటిపై జీఎస్టీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్‌లో గ్రామీణ ఉపాధిహామీ చట్టానికి నిధులు తగ్గించారని, తక్షణమే కేటాయింపులు పెంచాలని, కూలిరేట్లు పెంచాలని కోరారు. రేషన్ దుకాణాల్లో ఉచిత బియ్యంతో



పాటు 5కేజీల సబ్సిడీ బియ్యం కూడా కొనసాగించాలని, పేదలకు ఆహారభద్రత పెంచేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. దేశ సంపదను కొల్లగొడుతూ, కుంభకోణాలకు పాల్పడుతున్న అదానీ వ్యవహారంపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై మరో స్వాతంత్రపోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి. ఉపేందర్, ఎస్. విజేందర్, బి. చందు నాయక్, ఆర్. మీట్యానాయక్, కె.లింగం, డి.సందీప్, ఎ సురేష్, టి.గణేష్ నాయక్, బి.బాబు. జి.మల్లేష్ రాజ్, డి.నాగరాజు, సిఎచ్.ఉపేందర్, గాడి శివ, ఎండి. మునీర్ తదితరులు పాల్గొన్నారు.

# జీపీ కార్మికుల వేతనాలను తక్షణమే ఇవ్వాలి

**జీపీ కార్మికుల నిరసన, వినతి**

నవతెలంగాణ-నెల్లికుదురు

గ్రామపంచాయతీలో పని చేస్తున్న కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఆరు నెలల వేదనలను తక్షణమే అందించాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు ఖాళీ ఇస్తార్లు పట్టుకొని బువ్వ వేయండి అని నిరసన తెలిపి ఎంపీడీవో శేషాద్రికి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం వినతిపత్రాన్ని అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు విధులు నిర్వహిస్తున్న జిపి సిబ్బందికి గత ఆరు నెలలుగా కీర్తనలు రాక పూట గడవక అనేక ఇబ్బందులు కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్నారన్నారు. కనీసం మాకు



తినడానికి కూడా తిండి లేక పిల్లల బడులకు పంపించలేక వారికి ఫీజు కట్టలేక వచ్చే వేతనం రాకపోవడంతో అనేక సమస్యలతో కుటుంబం ఇబ్బందులకు గురవుతుందని అన్నారు.గ్రామాలలో పారిశుధ్య కార్మికుల తోటి చెత్తాచెదారం మురికి కాలువలు దుర్వాసన వస్తున్న గాని వారు అనేక ఇబ్బందులకు ఓర్చుకొని పనిచేస్తున్నారని, వారి కష్టాన్ని గమనించకుండా కుటుంబంలో అనేక ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం ఏమాత్రం పట్టింపు లేనట్లుగా ఉంటుందన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని. ఉద్యోగ భద్రత కల్పించాలని, పర్మినెంట్ చేయాలని, లైఫ్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, వారికి ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు కాంట్రాక్టర్లకు ఇచ్చిన సౌకర్యాలు కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన అన్నారు.తక్షణమే గ్రామపంచాయతీ కార్మికులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వారికి నెలనెలా ఎకౌంట్లో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున కార్మికులను సమీకరించి పోరాటాలు ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, యాకయ్య, వెంకన్న, నరసయ్య, రేణుక, వెంకటమ్మ, హెచ్ మల్లయ్య ఇద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రియల్టర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రియల్ ఎస్టేట్స్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రంగారావు తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో కమిటీని ఎన్నుకున్నారు తెలంగాణ రియల్టర్స్ అసోషియేషన్ ఆత్మీయ సమ్మేళనంల ముఖ్య అతిథిగా సంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రంగారావు, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు సంతోష్ యాదవ్, ప్రచార కార్యదర్శి అనిల్ కుమార్,రాష్ట్ర కార్యదర్శి రాయల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది. తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా బత్తుల శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులు గంటా శ్రీనివాస్, బుర్ర రమేష్ గౌడ్, అచ్చా నాయక్, తోట ఉమా, కార్యదర్శులుగా దేశగాని కృష్ణ, నర్సింగ్ శ్రీనివాస్, మురళి, నాజర్ కుక్కముడి వెంకన్న, భూక్య బాలు నాయక్, జంగిలి రాము,కోశాధికారిగా దాచేపల్లి సుధాకర్, రాష్ట్ర కార్యదర్శిగా రాయల కృష్ణమూర్తి, అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ఎన్నికయ్యారు.అలాగే మహబూబాబాద్ టౌన్ అధ్యక్షులు తీగల దుర్గేష్, ఉపాధ్యక్షులు మేకల కృష్ణయ్య, ఎండి షకీల్, కార్యదర్శిలు కొప్పు రమేష్, ప్రచార కార్యదర్శి గొర్రె సూర్య కిరణ్‌ను ఎన్నుకున్నట్లుగా వారు ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పగడాల రంగారావు మాట్లాడుతూ మొట్టమొదటిసారి మహబూబాబాద్ జిల్లాలో తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్స్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రియల్ ఎస్టేట్‌లో ఏజెంట్లుగా పనిచేస్తున్న అందరూ ఐక్యంగా ఉంటూ తమ సాధక బాధకాలను సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్దామని వారు పిలుపు నిచ్చారు. నూతనంగా ఎన్నుకోబడ్డ శ్రీనివాస్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కమిటీ, ఏజెంట్ మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు. తనపై పెట్టిన బాధ్యతను మనస్ఫూర్తిగా స్వీకరిస్తూ నిత్యం ఏజెంట్ల సమస్యలపై స్పందిస్తూ వారికి ఎల్లవేళలా సహకారం అందిస్తానన్నారు.

## సంపదను ఆదానికి దోచిపెడుతున్న ప్రధాని మోదీ



నవతెలంగాణ-చిన్నగూడూరు

దేశ సంపదను ప్రధాని మోదీ ఆదానికి అమ్మకానికి పెడుతు ప్రజా రంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నాడని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి విమర్శించారు. మంగళవారం మండలంలోని గుండంరాజుపల్లి గ్రామంలో మండల సమితి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎల్ఐసి, ఎస్బిఐ లాంటి సంస్థల సంపదను ఆదాని సంస్థలలో ప్రధాని ఒత్తిడితో పెట్టుబడులుగా పెట్టి నేడు వందల కోట్ల రూపాయల ప్రజా సొమ్ము దివాలాకు కారణమైనారని అన్నారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు పూర్తయిన నేటికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రైతుకు లక్ష రూపాయల రుణమాఫీ, నిరుద్యోగ భృతి, 57 ఏళ్లకే పెన్షన్ లాంటి పథకాలను అమలు పరచకపోవడం ప్రభుత్వ దివాలా కోరు విధానానికి నిదర్శనమన్నారు. యువతకు ఏటా కోటి ఉద్యోగాలు నల్లధనం వెలికితీత లాంటి కేంద్ర ప్రభుత్వ ఎన్నికల వాగ్దానాలు నెరవేర్చకపోవడం సిగ్గుచేటని అని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల హామీలను అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్, మండల కార్యదర్శి గంజి శేషాద్రి రెడ్డి, సహాయ కార్యదర్శి దొంతు స్టాలిన్, కందుల వెంకన్న, మర్రి లింగయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల పై అవగాహన తప్పనిసరి : తహసీల్దార్ అంజయ్య



నవతెలంగాణ-లింగాలఘనపురం

యువతీ, యువకులకు పౌర హక్కులు, చట్టాల పై ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం దళిత బహుజన కాలనీల్లో ప్రతీ నెల పౌరహక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని చేపడుతుందని, సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ అంజయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో దళిత కాలనీలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయమనోహర్, ఎంపిటిసి భిక్షపతి, ఎస్ఐ ప్రవీణ్, ఆర్ఐ వెంకటేశ్వర్లు ప్రజలు పాల్గొన్నారు.

# స్థానికులకే పట్టం కట్టాలి

**మాజీ టీపీసీసీ సభ్యుడు సోమేశ్వరరావు**

నవతెలంగాణ-తొర్రూరు

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో స్థానికులకే పట్టం కట్టాలని, పార్టీ టికెట్ ఇవ్వాలని మాజీ టీపీసీసీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వరరావు అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సోమేశ్వరరావు మాట్లాడారు. ర్యాగింగ్ భూతం ప్రతిభగల విద్యార్థిని ప్రీతిని బలిగొందని, అమాయక విద్యార్థుల ప్రాణాలు కాపాడటంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. విద్యార్థిని చికిత్స పొందుతూ మరణించిన తర్వాత కుటుంబానికి అండగా ఉంటామని ఎర్రబెల్లి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. ఈ ఘటనలో ప్రభుత్వమే మొదటి దోషి అన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలో సేవాలాల్ ఆలయ నిర్మాణానికి మంత్రులు దయాకర్ రావు, సత్యవతి రాథోడ్ శంకుస్థాపన చేయడం, ఆలయానికి రూ.2 కోట్లు కేటాయిస్తామని చెప్పడం గిరిజనుల ఓట్లు దండుకోవడం కోసమేనని తెలిపారు. గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని మోసగించింది సీఎం కేసీఆర్ కాదా...? అని ప్రశ్నించారు. గిరిజనబంధు సాయం అందిస్తామని ప్రకటించి నెలలు గడుస్తున్నా ఆ ఊసే మరిచాడన్నారు. తెలుగుదేశం నుంచి బీఆర్ఎస్‌లో చేరిన దయాకర్ రావు ఆరేండ్ల కాలంలో నియోజకవర్గానికి ఏం చేశాడో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేరు గొప్ప ఊరు దిబ్బ మాదిరి ఆర్భాటంగా జిల్లాలు, మండలాలు ఏర్పాటు చేశారే తప్ప కార్యాలయాల ఊసే మరిచారన్నారు. జిల్లాలోనే ముఖ్య మండల కేంద్రమైన తొర్రూరులో ఫైర్ స్టేషన్, రిజిస్ట్రేషన్, ఎస్‌టిఓ కార్యాలయాలు, ప్రభుత్వ ఇంజనీరింగ్, ఐటిఐ కళాశాలల ఏర్పాటు నేటికీ లేదని, క్యాబినెట్లో కీలక మంత్రిగా ఉన్న ఎర్రబెల్లి దీనిపై సమాధానం చెప్పాలన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తే హామీలన్నీ నెరవేరుస్తామన్నారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, రూ.500 లకే ఆడబిడ్డలకు గ్యాస్ సిలిండర్, రూ.5 లక్షల వరకు ఆరోగ్యశ్రీ పరిమితిని పెంచుతామని, రైతుబంధు సాయం కింద ఎకరాన ఏడాదికి రూ. 15 వేలు అందిస్తామన్నారు. 2004 నుంచి వలసవాదులే పాలకుర్తిని పాలిస్తున్నారని, దీంతో నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమరాజ శేఖర్, జిల్లా నాయకులు కందాడి అచ్చిరెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి నలమాస సమ్మయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బచ్చలి లక్ష్మణ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ పరామర్శ



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలో చాగల్ గ్రామానికి చెందిన వడ్లకొండ కలమ్మ (60), దండు లచ్చమ్మ (80) మరణించగా, మంగళవారం జిల్లా కబడ్డీ అసోసిషన్ జిల్లా అధ్యక్షుడు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోగుల సారంగపాణి మృతదేహాలకు పూలమాల వేసి నివాళులర్పించి, బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, బీఆర్ఎస్ గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు పొన్న రాజేష్, నాయకులు చేపూరి ప్రభాకర్, సత్యనారాయణ, రాజ్ మహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## భీమా చెక్కు అందజేత



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని గ్రామానికి చెందిన తాళ్ళపల్లి రాజేందర్ అనారోగ్యంతో మరణించగా, ప్రధాని జీవన్ జ్యోతి భీమా యోజన ఇన్సూరెన్స్ పాలసీ ద్వారా అందిన రూ. 2లక్షల చెక్కును ఎస్‌బీఐ మేనేజర్ శ్రీనివాస్ మంగళవారం బ్యాంకు కార్యాలయంలో మృతుడి భార్య తాళ్ళపల్లి ఉషశ్రీకి అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడారు. పాలసీదారుడు ఏడాదికి గానూ రూ. 330 చెల్లించినట్లైతే ఈ పాలసీకి అర్హుడవుతారన్నారు. ఖాతాదారులందరూ ఈ పాలసీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ స్వామి, అసిస్టెంట్ మేనేజర్ శైలజ, సేవాకేంద్రం నిర్వాహకులు దారం రాజు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

5

హనుమకొండ, వరంగల్

బుధవారం 01 మార్చి 2023








## ఉపాధి హామీ పనులు ప్రారంభించిన సర్పంచ్



**నవతెలంగాణ-చెన్నారావుపేట**

ఆజాదిక అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని లింగాపురంలో ఉపాధిహామీ పనులను మంగళవారం సర్పంచ్ తప్పెటరమేష్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోబ్రియకుంట కట్ట అభివృద్ధిలో భాగంగా ఉపాధిహామీ కూలీలతో పిచ్చి మొక్కలు తొలగించి కట్టవెడల్పుచేసి కుంటను లోతుగా చేసి అన్నదాతలకు నీటి కొదవా లేకుండా పంటలకు ఉపయోగపడే విధంగా పనులను ప్రారంభిస్తున్నట్లు సర్పంచ్ రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈసీ కిషోర్, పంచాయతి కార్యదర్శి నల్ల శ్వేత, టెక్నికల్ అసిస్టెంట్ మనోహర్, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, మేటు పోతు పాపయ్య, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## సైఫ్‌ను బహిరంగంగా ఉరితీయాలి

**నవతెలంగాణ-ఆత్మకూర్**

పీజీ వైద్య విద్యార్థి డాక్టర్ ప్రీతిని లైంగిక వేధింపులకు పాల్పడ్డ మొహమ్మద్ సైఫ్ ను బహిరంగంగా ఉరి తీయాలని బీజేపీ జిల్లా ప్రోటోకాల్ కన్వీనర్ ఏదులాపురం శ్రావణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రంలో రక్షణ వ్యవస్థను హెూం మంత్రి మహమూద్ అలీ డస్ట్ పట్టించారు. ప్రీతీ మతికి కారకుడైన మొహమ్మద్ సైఫ్ ను ఉరి తీస్తేనే ఆమె ఆత్మకు శాంతి చేకూరుతుందని అన్నారు.ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగల్లు శ్రీకాంత్ రెడ్డి, నాయకులు బయ్యా పైడి కళ్యాణ్, బయ్యా మలగం, వెల్దె సదానందం, ప్రధాన కార్యదర్శి జట్టే మధు, బీజేవైఎం మండల అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు







**నవతెలంగాణ- హనుమకొండ**

మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర సాంకేతిక మండలిచే హనుమకొండ హంటర్ రోడ్ లో నిర్వహిస్తున్న రీజనల్ సైన్స్ సెంటర్లో జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా పూర్వ వరంగల్ జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు జిల్లా స్థాయిలో నిర్వహించిన క్విజ్ వ్యాసరచన, మరియు డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్ లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఉదయ్ కుమార్ కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ నరసింహారెడ్డి లు పాల్గొని ప్రతి విద్యార్థి సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని పరిశోధనా కార్యక్రమాలు నిర్వహించి బావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని కోరారు. బహుమతులు గెలుపొందిన వారు వ్యాసరచన: అలియా కౌషర్ , వరున్య, శ్రీవల్లి, డ్రాయింగ్: సిహెచ్ మయూరి సాత్విక్ అక్షయమిత్ర, క్విజ్: అనురాధ అఖిల్ హారిక ఈ కార్యక్రమంలో సైన్స్ సెంటర్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కె రాకేష్ వెంకటేశ్వరరావు అశోక్ కుమార్ రాజయ్య కీర్తి వివేక్ అభినవ్ నాగమణి దీపిక సబితా పాల్గొన్నారు.

### ఏకశిల హై స్కూల్‌లో ...

**హనుమకొండ చౌరస్తా :** మన దేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 వ తారీఖున రామన్ ఎఫెక్ట్ రూపు దాల్చిన సందర్భంగా జరుపుకునే 'నేషనల్ సైన్స్ డే' ను మంగళవారం కె.యు.సి రోడ్, హన్మకొండ నందు గల ఏకశిల హై స్కూల్ లో ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయులు, సర్ సి.వి.రామన్‌గా పేరుగాంచిన ప్రముఖ భౌతిక శాస్త్ర వేత్త చంద్రశేఖర వెంకటరామన్.. 1928 ఫిబ్రవరి 28న రామన ఎఫెక్ట్ కనుగొనడంతో ఆరోజున సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటారని, ఆధునిక భారతీయ విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధనా ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసిన వ్యక్తుల్లో రామన్ గారు అగ్రగణ్యుడని విద్యార్థులకు వివరించడం జరిగింది. సైన్స్ డే సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు పలు రకాల సైన్స్ ఎక్సిబిట్స్ ను స్వయంగా తయారుచేసి ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరీ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థినీ విద్యార్థులలో వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా శాస్త్రీయ దక్పథం పెంపొందుతుందనీ, ముఖ్యంగా ప్రతి విద్యార్థి సజనాత్మకంగా ఆలోచింపజేసే తత్వాన్ని ప్రోత్సహించడమే ఈరోజు ముఖ్య ఉద్దేశమని వివరించడం జరిగింది. భవిష్యత్తులో విద్యార్థినీ విద్యార్థులు, నోబెల్ బహుమతి గ్రహీత అయిన రామన్ పరిశోధనల నుంచి ప్రేరణ పొంది, మరిన్ని కొత్త కొత్త పరిశోధనలు, ఆవిష్కరణలకు నాంది కావాలని, రామన్ స్ఫూర్తిగా భారత్ ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏకశిల విద్యాసంస్థల డెరెక్టర్ శ్రీ బేతి కొండల్ రెడ్డి , ప్రిన్సిపాల్ శ్రీమతి బేతి శైలజారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ నీల సుష్మారెడ్డి , ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు, జి. అశోక్ రెడ్డి, చైతన్య, గుర్మిత్ కౌర్, కిషోర్ కుమార్, కర్ణాకర్, వేణు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్లు పిల్లల ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడతాయని స్థానిక కార్పోరేటర్ చెన్నం మధు 6వ డివిజన్ కిషనపుర లో ఉన్న శ్రీ చైతన్య స్కూల్లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక కార్పోరేటర్ చెన్నం మధు హాజరయ్యారు.అక్కడి ప్రదర్శనలు చూసి పిల్లలను, ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం మాట్లాడారు.మధ్య తరగతి, పేద పిల్లలను మంచిగా తీర్చి దిద్దుతున్నారు అని నమ్మి ఇక్కడికి ఇంత మంది విద్యార్థులను తల్లిదండ్రులు పంపిస్తున్నారు అనిఇంకా మనసు పెట్టి పిల్లల బంగారు భవిష్యత్ తీర్చిదిద్దాలని అన్నారు.ఎక్కువ సమయం మీతోనే గడిపే విద్యార్థులకు తల్లిదండ్రులు, గురువులు అన్నీ మీరే అయ్యి పిల్లలకు మంచి భవిష్యత్ అందించాలన్నారు. ఇక్కడి విద్యార్థులు బాగా చదువుకుని చాలామంది డాక్టర్లు, ఇంజనీర్లు, సైంటిస్టులు, గొప్పవాళ్ళు కావాలి అని ఆకాంక్షించారు.

### గురుకులంలో...

**శాయంపేట :** విద్యార్థులు ఇష్టపడి చదువుకోవడం వల్ల విజ్ఞానం పొందడమే కాకుండా, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకుంటారని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ సుభాషిని దేవి అన్నారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం సైన్స్ ఎగ్జిబిట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు అంశాల వారిగా తయారుచేసిన ఎగ్జిబిట్ ను ప్రదర్శించారు. పాఠశాల ప్రిన్సిపాల్ సుభాషిని దేవి సైన్స్ మోడల్స్ను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఉపాధ్యాయులను ప్రశంసించారు. ఉపాధ్యాయుల సూచనలు, సలహాలను తీసుకొని మంచి శాస్త్రవేత్తలుగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బందం, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఏకశిలా ప్రేమ్ పాఠశాలలో ....

**దామెర :** దామెరలోని ఏకశిలా ప్రేమ్ పాఠశాలలో నేషనల్ సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రంలో సివి రామన్ చేసిన సేవలను గుర్తు చేసి కొనియాడారు. ప్రతి విద్యార్థి సివి రామన్ లాగా జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని తెలియజేశారు. విద్యార్థులకు సివి రామన్ జీవిత చరిత్రను అతని సాధించినవిజయాలను గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చిదిరాల దినేష్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ మణికుమార్, పాఠశాల ఇన్చార్జి కుమారస్వామి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

**వేలేరు :** మండలంలోని జెడ్పిహెచెస్ వేలేరు, ఎర్రబెల్లి, పీచర, కన్నారం, మల్లికుదుర్ల, టిఎస్ఆర్ఈఐఎస్, కేజీబీవీ తో పాటు పలు ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ విజ్ఞానదినోత్సవాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైన్స్ క్విజ్, సైన్స్ రంగోలి, సైన్స్ ప్రయోగంలు, మెమరీటెస్ట్, స్కూల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ లో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. జెడ్పిహెచెస్ వేలేరు పాఠశాలలో పాల్గొన్న 5 టీమ్ లు 20 మంది విద్యార్థులకు ప్రశంస పత్రాలు, అందజేశారు. అయా పాఠశాలల్లో పాల్గొన్న విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులను అందజేశారు. వక్తలు మాట్లాడుతూ జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని దేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 న జరుపుకుంటాం. రామన్ఎఫెక్ట్‌ను కనిపెట్టిన చంద్రశేఖర వేంకట రామన్ తన పరిశోధనా ఫలితాన్ని ధ్రువీకరించిన రోజు ఫిబ్రవరి 28. దీంతో ఆ రోజునే నేషనల్ సైన్స్ డే గా జరుపుకోవాలని 1987లో భారత ప్రభుత్వం ప్రకటించంది. భారత్ గడ్డపైనే చదువుకుని, తలమానికమ్మైన పరిశోధనలు జరిపి స్కెన్స్‌లో దేశ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పిన మేధావి రామన్ అని అతని సేవలను కొనియాడారు. కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు నాగకుమారి, మాధవి, సైన్స్ ఉపాధ్యాయులు గడ్డి శ్రీనివాస్ , సీను విద్యానంద్, వీరయ్య , రాధిక, సిఆర్పిలు మొగిలిచెర్ల శ్రీనివాస్, వెంకటేష్, రాజ్ కుమార్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### సెయింట్ థెరీసా పాఠశాలలో ....

**ఆత్మకూర్ :** మండల కేంద్రంలోని సెయింట్ థెరీసా పాఠశాలలో సైన్స్ డే ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ మల్లేశం హాజరై వివిధ రకాల సైన్స్ సంబంధించినటువంటి పరికరాలతో విద్యార్థులకు సైన్స్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల సైన్స్ టీచర్స్ ఆధ్వర్యంలో విద్యార్థులు వివిధ నమూనాలతోటి విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిస్టర్ క్రిస్టీ, కరస్పాండెంట్ శాలిని, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ మెల్విన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

### అల్టిట్యూడ్ పాఠశాలలో సైన్స్ డే...

**ఎల్కతుర్తి :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఆల్టిటుడ్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీ లలో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్ పూస్కురి కార్తీక్ రావు భాహుమతులను అందజేసి, అనంతరం మాట్లాడుతూ, మానవాళికి సైన్స్ ఎన్నిరకాలుగా ఉపయోగపడుతుందో విద్యార్థులకు తెలియజేశారు.విద్యార్థులు పరిశోధనపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు.ఈ కార్యకంలో ప్రిన్సిపల్ సుంకేనపల్లి ప్రవీణ్ కుమార్,వైస్ ప్రిన్సిపల్ లింగం, మొగిళి,సైన్స్ టీచర్ ఇ.సుమలత,ఐశ్వర్య,పిఇటి తిరుపతి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఎస్ఆర్ఆర్ తోటలో...

**వరంగల్ :** ఉమాంగ్ సైన్స్ మరియు లాంగ్వేజ్ ఎగ్జిబిషన్ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని ఎస్ఆర్ఆర్ తో లో ఉమంగ్ పేరుతో సైన్స్, లాంగ్వేజ్ ఎగ్జిబిషన్ కివి పాఠశాల మైదానంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పోరేటర్ పల్లం పద్మ రవి దంపతులు హాజరై విద్యార్థులు తయారుచేసిన ఎగ్జిబిట్స్ ను ఆసక్తిగా తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న సైన్స్ ప్రతిభను వెలికి తీయడానికి ఈ ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయని వారు భవిష్యత్తులో ఎన్నో ఆవిష్కరణలు చేసి దేశానికి ఉపయోగపడాలనీ అన్నారు. రోబోటిక్ హ్యాండ్ ,ఘోస్ట్ హౌస్ ,వరదలకు తట్టుకునే ఇల్లు ,ఆర్గానిక్ సోప్స్ తయారీ ,మై హెరిటేజ్ సిటీ వరంగల్ సేఫ్టీ అలారం, తదితర ఎగ్జిబిట్స్ బాగా ఆకట్టుకున్నవనీ అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్, అధ్యాపక బందం దివ్య, స్వాతి, మంజుల, రవితేజ, చిన్న, రంజిత, శాంతకుమారి, సరిత, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

### ఏకశిల పాఠశాలలో...

**కాశిబుగ్గ :** డాక్టర్ సివి రామన్ జయంతి సందర్భంగా మంగళవారం శివనగర్ ఏకశిలా డిజి స్కూల్ లో జాతీయ సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్లోబల్ సైన్స్ ఫర్ గ్లోబల్ వెల్ బీయింగ్ అనే అంశంపై మానవులకి సైన్స్ ఎంత ముఖ్యమో వివిధ ప్రదర్శనల ద్వారా సూచించారు. ఈసందర్భంగా ఏకశిలా డిజి స్కూల్ డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు విద్యార్థి దశ నుండే సైన్స్ పట్ల పూర్తి అవగాహన కలిగిస్తే భవిష్యత్తుకు ఎంతో మేలు చేస్తుందన్నారు. సివి రామన్ చేసిన కషి వల్ల భారతదేశపు కీర్తి ప్రపంచ నలుమూలల చాటిందన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ లవకుమార్, తదితరులు పాల్గొన్నారు.

### గోపనపల్లి ఉన్నత పాఠశాలలో ...

**పర్వతగిరి :** జాతీయ సైన్స్ దినోత్సవమును పురస్కరించుకుని మండలంలోని గోపనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మంగళవారం సైన్స్ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేయబడిన సైన్సు కృత్యమేళా ను ఎంఈవో చదువుల సత్యనారాయణ రావు, మండల నోడల్ ఆఫీసర్ జి. లింగారెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రేమ్ ప్రసాద్ రావు, గ్రామ సర్పంచ్ పంజా మహేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగమూర్తి తదితరులు సందర్శించి వేడుకలు ప్రారంభించారు. తదనంతరం విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్లను సందర్శించి, విద్యార్థులను అభినందించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు వేసిన సైన్సు రంగవల్లులను సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎం ఈ ఓ మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దక్పథం కలిగి ఉండాలని, అందుకోసం నిత్య జీవితంలో సైన్సు ఆవశ్యకతను గుర్తించి అవసరాలకు తగినట్టు ఆవిష్కరణ చేయాల్సిన ఆలోచనా సరళిని విద్యార్థి దశ నుండే పెంపొందించుకోవాలని సూచించారు. ఎంఎన్ ఓ లింగారెడ్డి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో నిర్వహించే మాదిరిగానే సైన్సు ఎగ్జిబిట్లను ప్రదర్శించారని ఇందుకు కషి చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినందనీయులని చెప్పారు. గ్రామ సర్పంచ్ పంజా మహేష్ మాట్లాడుతూ విద్యార్థులు సర్ సీవీ రామన్ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్సు రంగవల్లులు, సైన్సు ఫేర్, క్విజ్, సెమినార్ మొదలైన అంశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రధానోపాధ్యాయులు లింగమూర్తి సమక్షంలో అందజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం పూర్ణచందర్‌రావు, ఉపాధ్యాయులు వాసవి, అబ్దుల్ గఫార్, కుమారస్వామి, ఫరీద్, సదానందం, ప్రణయ్ కుమార్, దామోదర్, కరుణాకర్, శ్వేత, గ్రామస్తులు పాల్గొన్నారు.అలాగే మండల కేంద్రంలోని విశ్వ జెనిత్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో జాతీయ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రముఖులు సందర్శించి ప్రముఖులు అభినందించారు.ఈ కార్యక్ర మంలో కరస్పాండెంట్ ఎర్రబెల్లి హరి కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### సిద్ధార్థ లో ...

**చెన్నారావుపేట :** మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హైస్కూల్లో జాతీయ సైన్స్ డే వేడుకలను సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు సైన్స్ పట్ల మరింత అవగాహన పెంచుకొని శాస్త్ర సాంకేతిక రంగాల్లో పురోగతిని సాధించాలన్నారు. ప్రతి విద్యార్థి కొత్త ఇన్నోవేషన్ ప్రక్రియ దిశగా అడుగులు వేయాలన్నారు. విద్యార్థులు నూతన టెక్నాలజీని వినియోగించుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి ,జక్కుల జగదీశ్వర్ ,గణేష్ విష్ణు ,సజన ,మేడి రమేష్ గౌడ్ వాళ్ళ వేణు ప్రదీప్ కుమార్. కిషన్, బద్రు కష్ణమోహన్ , వై నాలా రాజు , వీరాచారి, వెంకటేశ్వర్లు నవీను, కాపరబోయిన రమేష్ కుమార్, శైలజ ,రోజా, దివ్య జ్యోతి, స్రవంతి, పద్మ ,రమ తదితరులు పాల్గొన్నారు.

### పింగిలి ప్రభుత్వ మహిళా కళాశాలలో....

**ఎన్జీవోస్ కాలనీ :** ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ డే సందర్భంగా పిం గిలి ప్రభుత్వ మహిళా కళాశాల స్వయం ప్రతిపత్తిలో వారం రోజులుగా జాతీయ సైన్స్ వారోత్సవాలు జరుపుతున్నారు. దీనిలో భాగంగా ఫిబ్రవరి28న మంగళవారం రోజున జాతీయ సైన్స్ దినోత్సవాన్ని కళాశాలలో ఘనంగా జరిపారు. దీనికై సిసిఎంబి మాజీ డైరెక్టర్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ సిహెచ్. మోహన్ రావు కీలక ఉపన్యాసకర్తగా, డాక్టర్ జి. పురుషోత్తం గౌరవ అతిథిగా విచ్చేశారు. కళాశాల ప్రధానాచార్యులు లెఫ్టినెంట్ ఆచార్య బి. చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్ష ఉపన్యాసం చేస్తూ ఆచార్య చంద్రమౌళి సైన్స్ అనేది నిత్యజీవితంలో అన్వయించుకోవాలని, మూఢవిశ్వాసాలను నమ్మకుండా భారతీయ ఆచార సంప్రదాయాలను విజ్ఞాన శాస్త్రంతో అనుసంధానం చేసి కొత్త కొత్త పరిశోధనలు చేయాలని సూచించారు. కీలక ఉపన్యాసకర్త డాక్టర్ సిహెచ్. మోహన్ రావు మాట్లాడుతూ రామన్ జీవితం గురించి, శాస్త్ర అధ్యయనం పట్ల రామన్ దక్పథం గురించి, రామన్ ఎఫెక్ట్ గురించి విద్యార్థులకు కూలంకషంగా తెలియజేశారు. విద్యార్థులందరూ సివి రామన్ ను మార్గదర్శకంగా తీసుకోవాలని కోరినాడు. గౌరవ అతిథి పురుషోత్తం మాట్లాడుతూ నేటి విద్యార్థులు వినూత్న పరిశోధనలకు ఆసక్తి చూపాలని ఉద్బోధించారు. పింగిలి కళాశాలలో పనిచేసిన మరొక ఉపన్యాసకులు డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ వరిలో పెరిగే ఎర్ర కాడ మొక్కగురించి ఇంకా ఎంతో అధ్యయనం చేయవలసి ఉందని విద్యార్థులకు సూచించారు. విశ్రాంత అధ్యాపకుడు డాక్టర్ రాములు ప్రసంగించారు. ఈ సందర్భంగా వరంగల్ హనుమకొండ లో గల జూనియర్ కళాశాల విద్యార్థులకు సైన్స్ లో క్విజ్ పోటీని నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి. సుహాసిని, పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ డి. రామకష్టారెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ డి. పార్వతి, కళాశాల రీసెర్చ్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ నేరెళ్ల శ్రీనివాస్, సైన్స్ విభాగాధిపతులు డాక్టర్ జి. రేణుక, డాక్టర్ సిహెచ్. స్నేహలత రెడ్డి, శ్రీమతి రాజశ్రీ, శ్రీమతి సరిత, ఇతర అధ్యాపకులు, కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

### మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలి...

**కాజీపేట :** ఆధునిక కాలంలో ప్రజలు మూఢనమ్మకాలు నమ్మవద్దని మడికొండ గురుకుల బాలికల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ డి ఉమామహేశ్వరి అన్నారు. కాజీపేట మండలం మడికొండ నందు గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కళాశాల నందు జాతీయ విజ్ఞాన దినోత్సవం వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.పాఠశాలలోని విద్యార్థిలు పలు రకాల పరిశోధనలు చేసి ఫలితాలను సవివరంగా వివరించడం జరిగింది. మూఢ నమ్మకాలను పారద్రోలడానికి మూఢనమ్మకాలు లేవని తెలియజేస్తూ విద్యార్థులు విజ్ఞాన శాస్త్రం గొప్పతనాన్ని వివరిస్తూనాటక ప్రదర్శనను ప్రదర్శింపచేయడం జరిగింది. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరి మాట్లాడుతూ తెలంగాణ స్కూల్ ఇన్నోవేషన్ చాలెంజ్ 2022, 23 ప్రాబ్లం సాల్వింగ్ కమ్యూనిటీ అంశంలో ఆన్లైన్ ద్వారా నిర్వహించిన పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు 20 మంది పాల్గొని మెరిట్ సర్టిఫికెట్లు పొందారన్నారు.నేటి ఆధునిక కాలంలో విజ్ఞాన శాస్త్ర ప్రాముఖ్యతను వివరిస్తూ మూఢనమ్మకాలను నమ్మి మోసపోకూడదని ,విజ్ఞాన శాస్త్ర పరంగా అభివద్ధి చెందినప్పటికీ పేదరికంతో ప్రజలు అనారోగ్య సమస్యలు వస్తే ఆసుపత్రులకు వెళ్లకుండా మూఢనమ్మకాలు నమ్ముతూ దయ్యాలు, భూతాలంటు కొంత మంది వ్యక్తుల చుట్టూ తిరగడం బాధాకరమనీ ప్రజలు మూఢనమ్మకాల బారిన పడకుండా సైన్స్ పరంగా ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బందం విద్యార్థులు పాల్గొన్నారు.

### కారుణ్య జ్యోతి పాఠశాలలో ....

**నల్లబెల్లి :** మండల కేంద్రంలోని కారుణ్య జ్యోతి ఉన్నత పాఠశాలలో మంగళవారం వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించగా పాఠశాల విద్యార్థులు సైన్స్ పై అవగాహన కలిగించే విధంగా 80 ప్రదర్శనలు తయారుచేసి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉషారాణి, కరస్పాండెంట్ మరియా దాసు, కుమారస్వామి, సైన్స్ ఉపాధ్యాయులు సాంబమూర్తి, రవీందర్, రవళి ఇతర ఉపాధ్యాయ బందం, విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

### విద్యాభారతిలో....

**సంగెం :** సివి రామన్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జరుపుకుంటామని విద్యా భారతి ప్రిన్సిపల్ మధు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని విద్యా భారతి హై స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సర్ సివి రామన్ సైన్స్ కు చేసిన సేవలు, రామన్ ఎఫెక్ట్ కనుక్కొని నోబెల్ బహుమతి అందుకున్నారన్నారు. సైన్స్ కు చేసిన సేవకు గుర్తుగాను ఆయన జన్మదినాన్ని సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులకు సైన్స్ ఫెయిర్,సైన్స్ క్విజ్,సైన్స్ సెమినార్ పలు అంశాలపై ప్రతిభా పాటవ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ మినుములరాజు, మైదంశెట్టి చందర్ రావు, ఉపాధ్యాయులు ఉష,మైదంశెట్టి మేఘన, కుమారస్వామి,అరుణ,భావన,స్వరూప, వేణు,రజని విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### ఏకశిల డిజీ స్కూల్లో ....

**మట్టెవాడ :** డాక్టర్ సివి రామన్ జన్మదిన సందర్భంగా జాతీయ సైన్స్ డే ను మంగళవారం శివనగర్ లోని ఏకశిల డిజి స్కూల్లో ఏకశిలా విద్యాసంస్థల డైరెక్టర్ బేసిక్ కొండల్ రెడ్డి జ్యోతి ప్రజ్వలనతో సైన్స్ డే వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ తిరుపతి రెడ్డి విద్యార్థులకు సైన్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంకేతిక సైన్సు విజ్ఞాన రంగాలలో దేశం ఎంతో ముందుకు వెళుతుందని ఏకశిల విద్యాసంస్థల లో విద్యార్థులు సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన సైన్స్ ప్రయోగాలు, ఎగ్జిబిట్లు నాటకాలు, నాట్యాల ప్రదర్శనలు అభినందనీయమని విద్యార్థుల ప్రతిభను కొనియాడారు. సైన్స్ పరంగా సివి రామన్ చేసిన కషి ఎంతో గొప్పదని ఆయనను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు చిన్నతనంలోనే సైన్స్ పై అవగాహన పెంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ లవ కుమార్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు పేరెంట్స్ పాల్గొన్నారు.

### కృష్ణకాలనీ ప్రభుత్వ పాఠశాలలో ...

**మట్టెవాడ :** సివి రామన్ జన్మదిన సందర్భంగా కష్ణ కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిట్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ పాల్గొని ప్రదర్శించిన సైన్స్ ఎగ్స్ పెట్లను తిలకించి వారి ప్రతిభను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భౌతిక శాస్త్రంలో కాంతి పుంజమైన రామన్ ఎఫెక్ట్ గురించి వివరించారు చిన్న పిల్లల్లో అపార మేధో శక్తి దాగి ఉంటుందని వారికి కొంత చేయూత నిచ్చి ప్రోత్సహిస్తే అసాధ్యాలను సుసాధ్యం చేసి చూపెడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వరంగల్ అధ్యక్షులు వెంకటనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంప అశోక్ కుమార్, వాసవి క్లబ్ జనరల్ సెక్రెటరీ వల్లాల వీరన్న కోశాధికారి గుండా సంపత్ కుమార్, బండ్ల శ్యాంసుందర్, లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

**నర్సంపేట :** జాతీయ సైన్స్ దినోత్సవంలో పలు పాఠశాలల్లో విద్యార్థులు ఎగ్జిబిట్‌లను ప్రదర్శించి ప్రతిభను చాటారు.పట్టణంలోని విజ్‌డమ్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రముఖ ప్రఖ్యాత వైజ్ఞానిక శాస్త్రవేత్త సర్ సీవీ.రామన్ జయంతి సందర్భంగా రామన్ ఎఫెక్ట్ జాతీయ వైజ్ఞానిక వేడుకలు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్‌డీ.జావెద్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఉన్న భయాన్ని పోగొట్టడడమే కాకుండా భవిష్యత్తులో వివిధ రకాల పోటీ పరీక్షలకు సన్నద్ధులను చేసేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సైన్స్ పట్ల భయపడకుండా అందులోని అన్ని అంశాలు కూడా ప్రత్యక్షంగా ప్రయోగాత్మకంగా శాస్త్రీయ దక్పథంతో ఆలోచించాలన్నారు. భవిష్యత్తులో ఎదుర్కోబోయే అన్ని రకాల పోటీ పరీక్షలను దిగ్విజయంగా పూర్తి చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలలో 3వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు సైన్స్ ఒలంపియాడ్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఒలంపియాడ్ లో దాదాపుగా 800 మంది విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం విజేతలకు తరగతుల వారిగా ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులను అందించారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జహంగీర్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, అకాడమిక్ ఇంచార్జి రహీమొద్దీన్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ హారిక, సైన్స్ ఉపాధ్యాయులు రఘుపతి రెడ్డి, కరుణాకర్, వెంకటేశ్వర్లు, సుకన్య, అరుణ, శిరీష, సుహాసిని లతో పాటు ఇతర ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### మాంటిస్సోరి హైస్కూల్‌లో ....

పట్టణంలోని మాంటిస్సోరి హైస్కూల్‌లో సైన్స్ డే నిర్వహించారు. 'రామన్ ఎఫెక్ట్' వైజ్ఞానిక ప్రదర్శనలను పాఠశాల చైర్మన్ ఎర్ర జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం గర్వించదగిన గొప్ప శాస్త్రవేత్త చంద్రశేఖర్ వెంకట రామన్ అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న మేథా సంపత్తిని వైజ్ఞానిక ప్రదర్శనలు వెలుగు తీస్తాయన్నారు. ప్రతిభ కనపర్చిన విద్యార్థులను అభినందించి బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమలో పాఠశాల డైరెక్టర్ ఎర్ర ఊర్మిల, ఉపాధ్యాయులు ఆకార్, జయప్రకాష్, బాలు, జయంతి, కళ్యాణి, యాస్మిన్, మౌనిక వర్మ తదితరులు పాల్గొన్నారు.


























## పాదయాత్ర దిగ్విజయానికి అభినందనలు



**నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్**

ఏఐసీసీ సూచనలతో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రాష్ట్రంలో చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్ర నియోజకవర్గ పరిధిలో దిగ్విజయం చేసినందుకు ఆపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇంచార్జీ సింగపురం ఇందిరను, ఏఐసీసీ సెక్రటరీ ఇంచార్జీ బోస్ రాజు అభినందించారు. మంగళవారం ఇందిర గాంధీభవన్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్‌తో కలిసి ప్రత్యేక సమావేశం జరిగినట్లు ఇందిర పేర్కొన్నారు. నియోజకవర్గంలో పార్టీ స్థితిగతులను అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు.

## గ్రంథాలయాలు విద్యార్థులకు మేధస్సును పెంపొందిస్తాయి



**నవతెలంగాణ-పాలకుర్తి**

గ్రంథాలయాలు విద్యార్థుల మేధస్సును పెంపొందించుకునేందుకు ఎంతో ఉపయోగపడతాయని రైతు బంధు సమితి జిల్లా డైరెక్టర్ ఎర్రబెల్లి రాఘవరావు అన్నారు. మంగళవారం మండలంలోని విస్నూర్ గ్రామంలోని ప్రాథమికపాఠశాలలోఏర్పాటు చేసిన గ్రంథాలయానికి ప్రభుత్వం అందించిన 250 పుస్తకాలను రాఘవరావు ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మాటూరి యాకయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెనుగొండ సోమన్న, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ పోలాస సోమయ్య వైస్ చైర్మన్ బాలగాని నాగరాజు, ఉపాధ్యాయులు కే.మాధురి, డి.కవిత, టి.హేమలత, ఎల్.రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు అండగా బబ్బూరి శ్రీకాంత్ గౌడ్



**నవతెలంగాణ-దేవరుప్పుల**

మండలంలోని పెద్దమడూరు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన గనుపాక సుజాత- అంజయ్య దంపతుల కూతురు సౌమ్య వివాహ ఖర్చులకోసం అదే గ్రామానికి చెందిన బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ 30 వేల రూపాయలు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఇటీవల చేపట్టిన సామాజిక సేవ కార్యక్రమాలే కాకుండా ఆపదలో ఉన్నవారికి సైతం అండగా నిలవాలన్నదే తమ తాపత్రయమని తెలిపారు. నిరుపేద ప్రజలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. కాగా 30వేల రూపాయల నగదును సుజాత-ఆంజనేయులు దంపతులకు అందజేశారు. శ్రీకాంత్‌గౌడ్‌కు ఆంజనేయులు కుటుంబ సభ్యులతో పాటు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బబ్బూరి యాదగిరి గౌడ్, బబ్బూరి నాగరాజు,కారుపోతుల శ్రీనివాస్,నల్ల ఉమేష్, నాయకపు శేఖర్,చంద్రగిరి సంపత్,గొడిశాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి : రజిత



**నవతెలంగాణ-నెల్లికుదురు**

జిల్లా కోపరేటివ్ బ్యాంక్ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బ్యాంక్ నోడల్ అధికారి రజిత కోరారు. మంగళవారం మండలంలోని రాజుల కొత్తపల్లి గ్రామంలో కేసముద్రం డిసిసి బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ తమ బ్యాంకులో డిపాజిట్లు చేసిన వారికి ఎక్కువ వడ్డీ శాతం తీసుకోవచ్చని తెలిపారు. ఖాతా కలిగిన ప్రతి ఒక్కరు ప్రమాద బీమా చేసుకోవాలని కోరారు. అదేవిధంగా బ్యాంకు ద్వారా పొందే లోన్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సకాలంలో పంట రుణాలను అందజేస్తున్నామని అదేవిధంగా కోళ్ల గొర్రెల ఫామ్ కోసం విద్యార్థుల చదువుల కొరకు మా బ్యాంకు ద్వారా రుణాలు అందజేయనున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు రైతులు విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తుల సంధ్య, వెంకటేశ్వర్లు, డీసీసీ బ్యాంకు మేనేజర్ సింధు, సూపర్ వైజర్ రాజేష్, పిఏసిఎస్ శ్రీరామగిరి చైర్మన్ గుండా వెంకన్న, పిఏసిఎస్ శ్రీరామగిరి, డైరెక్టర్ ఆరుట్ల రాజిరెడ్డి, గ్రామ రైతు కోఆర్డినేటర్ గజ్జల వినోద్ రెడ్డి, ఎంపిటిసి వెల్లి గోవర్ధన్ రెడ్డి, ఉప సర్పంచ్ తోట శ్రీనివాస్ రెడ్డి, వార్డు మెంబర్ డేగల నవీన్, పిఏసిఎస్ బ్యాంకు సిబ్బంది, సీఈవో వెంకన్న, రంజిత్, మన్సూర్ అలీ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బిర్రు అమరేందర్ కుటుంబానికి పరామర్శ



**నవతెలంగాణ-నెల్లికుదురు**

మండలంలోని మదనతూర్తి గ్రామంలో ఇటీవల మృతి చెందిన బిర్రు అమరేందర్ కుటుంబానికి బియ్యాన్ని అందించినట్లు మహబూబాబాద్ జిల్లా జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు మంగళపెల్లి హంస్సేన్ తెలిపారు. మంగళవారం హ్యూమన్ రైట్స్ కమిటీ సభ్యులు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఆయన మృతి గ్రామానికి తీరనిలోటన్నారు. ఆయన కుటుంబాన్ని ఆదుకునేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పస్తం సైదులు, జనరల్ సెక్రెటరీ మాచర్ల శ్రీనివాస్, డివిజన్ కమిటీ మెంబర్ శ్రీకాంత్, నెల్లికుదురు మండల ప్రెసిడెంట్ హెచ్ వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రెటరీ మంద ప్రభాకర్, గుండాల సోమలింగం, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

## 100 మంది విద్యార్థులకు అతిథి భోజనం



**నవతెలంగాణ-పాలకుర్తి**

మండలంలోని విస్నూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం 3వ తరగతి చదువుతున్న విద్యార్థి బాలగాని హర్షిత్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం పాఠశాలలో 100 మంది విద్యార్థులకు హర్షిత్ తండ్రి పాఠశాల విద్యా కమిటీ వైస్ చైర్మన్ బాలగాని నాగరాజు అతిథి భోజనం ఏర్పాటు చేశారు. నాగరాజు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఐక్యతను పెంచేందుకు తన కుమారుని పుట్టిన రోజును పాఠశాలలో జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా నాగరాజును గ్రామ ప్రజా ప్రతినిధులు తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాకయ్య, ఎంపీటీసీల ఫోరం జిల్లా గౌరవాధ్యక్షుడు మాటూరి యాకయ్య, కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీచైర్మన్.ఎర్రబెల్లి రాఘవరావు, ఎస్ఎంసి చైర్మన్ పోలాస సోమయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడుపెనుగొండ సోమన్న, ఉపాధ్యాయులు కే.మాధురి, డి.కవిత, పి.హేమలత, ఎల్. రాజేంద్రప్రసాద్, చిరంజీవి తదితరులు ఉన్నారు.

## సైఫ్‌ను కఠినంగా శిక్షించాలి

**నవతెలంగాణ-జనగామ డెస్క్**

మండలంలోని కళ్లెం గ్రామంలోని స్నేహాయూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా మృత్యువుతో పోరాడి నిన్న రాత్రి మృతి చెందిన ప్రీతికి సోమవారం రాత్రి డాక్టర్ బిఆర్ అంబెడ్కర్ విగ్రహం వద్ద క్రొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్నేహ యూత్ అధ్యక్షుడు మబ్బు క్రాంతి, సామాజిక సేవకుడు తిప్పారపు గణేష్, మబ్బు శ్రీధర్ మాట్లాడారు. ఇలాంటి సంఘటనలు మరోమారు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్నేహాయువత్ అసోసియేషన్ అధ్యక్షుడు తో పాటు, మెంబర్లు, కళ్లెం గ్రామ యువకులు పాల్గొని నివాళులు అర్పించారు.

**జఫర్‌గఢ్ :** ప్రీతి మతికి కారణమైన ప్రతి ఒక్కరిని శిక్షించాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండిశభాన డిమాండ్ చేశారు. డాక్టర్ ప్రీతి బాయ్ మతికి కారణమైన వారిని శిక్షించాలని ఐద్వా జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కమిటీ సభ్యులు గుండవైన రోజా, చినూరు రాజమ్మ ,రాపర్తి లక్ష్మి, చొప్పరి వెంకటమ్మ, చిలువేరు అనిత ,చిలువేరు రేణు, దొంతూరి సంధ్య,బక్క యాదమ్మ, పాల్గొన్నారు.

**మహబూబాబాద్ :** డాక్టర్ ప్రీతి నాయక్ మతికి కారకుడైన సైఫ్‌ను కఠినంగా శిక్షించాలని ర్యాగింగ్‌ను అరికట్టాలని మహిళలపై జరుగుతున్న దాడులు అత్యాచారాలను అరికట్టాలని కఠినమైనచట్టాలు అమలు చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని వివేకానంద సెంటర్లో దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈకార్యక్రమం ఉద్దేశించి పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మన పోయిన అనసూయ మాట్లాడారు. కాలేజీలలో విద్యార్థినిలపై ర్యాగింగ్ పేరుతో వికత చేష్టలు జరుగుతున్న వాటిని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమవుతయన్నారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా కోశాధికారి సామ రజిత, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మంద పద్మ, ఎండి కవిత, పట్టణ నాయకులు జయ, లచ్చక్క, కళ్యాణి, కవిత, సునీత, రమ, దుర్గ, భూక్య పద్మ విజయ పాల్గొన్నారు.

**పెద్దవంగర :** ప్రీతి ఘటన నిందితులను కఠినంగా శిక్షించాలని లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ రవి నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గిరిజన విద్యార్థి పట్ల నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపాల్, సూపరింటెండెంట్ వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానిక రూ. 50 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలన్నారు.

**పాలకుర్తి :** ప్రీతి నాయక్ హంతకున్ని కఠినంగా శిక్షించాలని సేవాలాల్ సేన జిల్లా నాయకులు లావుడియా అనిల్ చౌహన్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో గల ప్రగతి విద్యాలయంలో ప్రతి నాయక్‌కు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో వెంకటేష్ నాయక్, సజన్ నాయక్, మహేందర్, నవీన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**గూడూరులో నిరసన...**

పాలకుర్తి మండలంలోని గూడూరులో ప్రీతి మృతికి నిరసనగా సిపిఎం ఆధ్వర్యంలో గ్రామస్తులు మంగళవారం నిరసన తెలిపారు. సిపిఎం మండల కార్యదర్శి మాచర్ల ఎసయ్య హంతకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# అంగన్వాడీ ఉద్యోగుల హక్కుల కోసం...

## నేటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె

**నవతెలంగాణ-గూడూరు**

అంగన్వాడి ఉద్యోగులు హక్కుల సాధన కోసం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నేటి నుండి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేయనున్నారు. రాష్ట్రంలోని అంగన్వాడీల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైన నేపథ్యంలో సిఐటియు సమ్మెకు శ్రీకారం చుట్టారు. నూతన జాతీయ విద్యా విధానం ద్వారా ఐసిడిఎస్ నిర్వీర్యం చేసి పేద ప్రజలతో పాటు అంగన్వాడి ఉద్యోగుల ఉపాధికి నష్టం కలిగించే చర్యలు కేంద్ర ప్రభుత్వం చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా వ్యతిరేే కించకపోవడంతో రాష్ట్ర వ్యాప్త సమ్మె నేటి నుండి కొనసాగుతుంది. మార్చి ఒకటి, రెండు, మూడు తేదీల్లో విడుతల వారీగా సమ్మె చేసేందుకు అంగన్వాడి టీచర్లు సమన్వయమయ్యారు. ఈ క్రమంలోనే ఆయా ప్రాజెక్టులలో వినతి పత్రాలు అందజేసి అనుమతుల కోసం ప్రాజెక్టు అధికారులకు ముందస్తుగా సమాచారం అందించారు. మహబూబాబాద్‌లో గూడూరు, మహబూబాబాద్, డోర్నకల్, మరిపెడ, తొర్రూర్ ప్రాజెక్టుల్లో మొత్తం 2401 అంగన్వాడీ టీచర్లు ఆయాలు మినీ అంగన్వాడీ టీచర్లు ఉన్నారు. నేడు సమ్మెలో భాగంగా ప్రాజెక్టుల వారీగా వేరువేరుగా ర్యాలీలు, ప్రాజెక్టు అధికారులకు వినతి పత్రాలు అందజేస్తారు. రెండు, మూడు తేదీల్లో జిల్లా కలెక్టరేట్‌ల ముందు సమ్మెలో పాల్గొననున్నారు.

**ప్రధాన డిమాండ్లు ఇవే...**

అంగన్వాడి ఉద్యోగులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి,తక్షణమే అంగన్వాడీ టీచర్లకు గౌరవ వేతనం పెంచాలి, టీచర్లకు ప్రమోషన్లు కల్పించాలి. జాతీయ విద్యా విధాన చట్టాన్ని రద్దు చేయాలి. ప్రతీ అంగన్వాడీ టీచర్‌కు డబుల్ బెడ్‌రూమ్ ఇవ్వాలి. అంగన్వాడి టీచర్ల కుటుంబాలకు ఆసరా పింఛన్లు, కళ్యాణ లక్ష్మి, ప్రభుత్వ పథకాలు అమలు జరిగేలా చూడాలి, ఆరోగ్యలక్ష్మి, మేను చార్జీలు, మేను చార్జీలు తక్షణమే పెంచాలి, 2017 నుండి డీఏడీఏలు ఇంక్రిమెంట్లు ఇంచార్జి అలవెన్సులు తక్షణమే ఇవ్వాలి, 2018 నుండి కేంద్ర ప్రభుత్వం పెంచిన వేతనాలు నేటికీ అందలేదు తక్షణమే అందించాలి, 2018 నుండి కేంద్ర ప్రభుత్వం పెంచిన 2021 అసెంబ్లీలో అంగన్వాడి ఉద్యోగుల గురించిన 30% పిఆర్సిని తక్షణమే వర్తింపచేయాలి, 2002 మేలో 1972 చట్టం ప్రకారం దేశవ్యాప్త ఇంకా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ టీచర్లకు గ్రాడ్యూటీ చెల్లించాలని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన నేటికి అమలు లేదు తక్షణమే అమలు చేయాలి, సంవత్సరాల తరబడి ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్ పోస్టులను భర్తీ చేయాలి.

**సమ్మెను విజయవంతం చేయాలి : కుంట ఉపేందర్**

నేటి నుండి రెండు రోజులపాటు చేపట్టనున్న అంగన్వాడి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మెలో అంగన్వాడి టీచర్లు ఆయాలు పాల్గొని జయప్రదం చెయ్యాలని పిలుపు నిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి వల్ల అంగన్వాడీ టీచర్లు సమస్యలు పెరిగిపోతున్నాయని తక్షణమే సమస్యలు పరిష్కరించాలి అంగన్వాడీ టీచర్ల వేతనాల పెంపు, పని భారం తగ్గింపు, ప్రతి అంగన్వాడి టీచర్ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వేతనాలు పెంచాలని, పేరుకుపోయిన టిఏలు, ఇంక్రిమెంట్లు అలవెన్స్ వెంటనే విడుదల చేయాలని, అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు.



## అటవీ సంరక్షణ నియమాల పేరుతో కొత్త చట్టాలు తేవడం అన్యాయం

**నవతెలంగాణ-గార్ల**

అటవీ సంరక్షణ నియమాల పేరుతో కొత్త చట్టాలను తీసుక వచ్చి అడవులను నమ్ముకున్న ఆదివాసీల మెడకు ఉచ్చు బిగిస్తున్నారని ఎఐకేయంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న అన్నారు.స్థానిక న్యూడెమోక్రసి కార్యాలయంలో పుల్లన్న అధ్యక్షతన మంగళవారం జరిగిన సంఘం జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఎనిమిదిన్నర సంవత్సరాలుగా వ్యవసాయ రంగాన్ని నీరు గారుస్తూ రాత్రి, పగలు కష్టపడి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించే పరిస్థితిలో కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా ఆదివాసీలు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వకుండా ఆదివాసీలను అడవుల నుండి వెళ్ళగొట్టాలనే ఆలోచనతో ప్రధాని మోడి నూతన అటవీ సంరక్షణ నియమాల పేరుతో కొత్త చట్టాలను తీసుకురావడం దారుణ మని వెంటనే ఈ చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం 11 లక్షల 50వేల మందికి పోడు భూములకు పట్టాలు ఇస్తామని ప్రకటించి కనీసం నేటి వరకు పట్టాల ప్రయత్నాలు చేపట్టకుండ సర్వేల పేరుతో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆంక్షలు విధించి అనేక దరఖాస్తులను తిరస్కరించడం అన్యాయం అన్నారు. నూతన అటవీ సంరక్షణ నియమాలను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ మార్చి 20వ తేదీన నిర్వహించే ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం పలు తీర్మానాలను తీర్మానించారు.ఈ సమావేశంలో ఎఐకేయంఎస్ రాష్ట్ర నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి జి సక్రు, ఎస్కె బాబు, లింగన్న, చింత వెంకన్న, ఉపేందర్, సమ్మయ్య,యాకయ్య, వెంకన్న, వీరభద్రం తదితరులు ఉన్నారు.



# శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌కు అనుమతులు లేవు

### వైష్ణవి స్కూల్ అనుమతి రద్దు చేయాలి - ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం

**నవతెలంగాణ-జనగామ**

పట్టణంలోని చైతన్య టెక్నో స్కూల్‌కు ఎలాంటి అనుమతులు లేవని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ బిక్షం ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక కలెక్టరేట్లో కలెక్టర్ శివలింగయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ధర్మ బిక్షం మాట్లాడుతూ గత సంవత్సరం నుండి శ్రీ చైతన్య టెక్నో స్కూల్ కు(వైష్ణవి) ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా విచ్చలవిడిగా సోషల్ మీడియా, కరపత్రలలో తప్పుడు సమాచారం అందించి విద్యార్థులను వారి తల్లితండ్రులను మొసగించి అక్రమంగా ఫిజులు వసులు చెసిందనిఅన్నారు. ఈ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న శ్రీ చైతన్య టెక్నో స్కూల్ యాజమాన్యం పై కఠిన చర్యలు తిసుకొవాలని డిమాండ్ చెస్తున్నమని అన్నారు. స్కూల్ పేరుతో అక్రమంగా వసులు చేసిన ఫీజులు తిరిగి విద్యార్థుల తల్లితండ్రులకు చెల్లించాలని అన్నారు. జిల్లా కేంద్రంలో అక్రమంగా ఫీజులు వసులు చేసి విద్యార్థులను వారి తల్లితండ్రులను మోసం చేస్తుంటే విద్యాశాఖ అధికారులు మౌనంగా ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. మౌనంగా వుండటానికి గల అంతర్యం ఏమిటో విద్యార్థులకు సమాధానం చెప్పలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం వైష్ణవి స్కూల్ పేరుతో నడుస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి ధృవీకరణ పత్రం ఇచ్చరని అన్నారు. కొత్త బిల్డింగ్ షిఫ్టింగ్ కు అనుమతులు లేవని అనుమతి లేకుండా ఎలా నిర్వహిస్తున్నరని ప్రశ్నించారు. అగ్నిమాపక శాఖ ఎలాంటి అనుమతి తీసుకోలేదని, స్కూల్ లైసెన్స్ రద్దు చేయాలని జిల్లా అగ్నిమాపక అధికారి రిపోర్ట్ ఇచ్చారని అన్నారు. వెంటనే ఈ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని కోరారు.



## చిట్టి చేతులకు కంకర పనులు

### బడికి వెళ్లకుండా కాంట్రాక్టర్ కింద కూలీకి వెళుతున్న విద్యార్థులు

**నవతెలంగాణ-గూడూరు/కొత్తగూడ**

పెన్ను పుస్తకాలతో పాఠశాలలో చదువు కోవాల్సిన చిన్నారి విద్యార్థులు కంకర పనులుచేస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. గంగారం మండలం కామారం సమీపం నుండి అందుగులగూడెం రోడ్డు బీటీ వేసేందుకు ప్రభుత్వం నిధులు మంజూరి చేసి టెండర్లు నిర్వహించారు. టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్ ఇటీవల పనులు ప్రారంభించారు. రోడ్డు పనికి కూలీ మనుషులు కావాలంటే మగ వ్యక్తికి వెయ్యి, మహిళకు ఆరువందల కూలీ చెల్లించాల్సి వస్తుంది. దీంతో పాఠశాలకు వెళ్లే చిన్నారులకు రోజుకు 250రూపాయల కూలీ ఇస్తూ కూలీ పనుల్లో పెట్టకుని పనులు చేయిస్తున్నారు. ఈవిషయమై పంచాయతీ రాజ్ శాఖ ఏఈ యశ్వంత్ ను వివరణ కోరగా చిన్నారులు పని చేసే విషయం తమ దష్టికి రాలేదని పని వద్దకు వెళ్ళి వెంటనే చిన్నారులను పాఠశాలకు వెళ్లే విదంగా చూస్తానని అన్నారు.



## సైన్స్ డే ఉత్సవాలు

**నవతెలంగాణ-కేసముద్రం రూరల్**

కేసముద్రం మండలంలోని కల్వల జడ్పీహెచ్ఎస్ కల్వల పాఠశాలలో సర్ సివి రామన్‌కు నివాళులు అర్పించి, విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చీకటి వెంకట్ రామ్ నర్సయ్య ఆరుకొండ శ్రీనివాస్, రాగి బిక్షపతి, ఉపాధ్యాయులు సమ్మిరెడ్డి, ఏకాంబరం, రోజారాణి, రత్నమాల, రాజేంద్ర చారి, బాల షౌ రెడ్డి బలరాం, రాము, జ్యోతి, రాధ, సునీల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**దంతాలపల్లి :** మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా దంతాలపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన విజ్ఞాన మేళా కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వచ్చి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అక్కిరెడ్డి వెంకటరెడ్డి, రమేష్, యాకూబ్ అలీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**మహబూబాబాద్ :** భవిష్యత్తులో దేశాన్ని అగ్రస్థానంలో నిలవడం కోసం విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాలలో రాణించాలని మహబూబాబాద్ ఎస్పీ శరత్ చంద్ర పవర్ అన్నారు. మంగళవారం మహబూబాబాద్‌లో శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో సైన్స్‌ఫెయిర్‌లో ఎస్‌పి శరత్చంద్ర పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష సాధన కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దాసరి మధు, వైస్‌ప్రిన్సిపాల్ భార్గవి లక్ష్మీ నారాయణ, శివా కిషోర్, చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, జయప్రకాష్, నాగేంద్ర సుధాకర్ పాల్గొన్నారు.

**గార్ల :** మండలంలోని గోపాలపురం ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం జాతీయ వైజ్ఞానిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సివి రామన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

**కొత్తగూడ :** ప్రతి విద్యార్థి సైన్స్ పట్ల అవగాహనా కలిగి ఉండాలని పోగుళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుమ్మడి లక్ష్మీనారాయణ అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మండలంలోని పోగుళ్లపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవంను ఘనంగా నిర్వహించి సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు నెల్లుట్ల భాస్కర్, చాపల సంపత్, సుమన్, వేణు, జుమ్మాలాల్, పుష్పనీలా, బేబీ, రాంబాబు, శ్రీనివాస్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

**గూడూరు :** గూడూరు మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కాంతారావు, జోతిరావు పూలే పిన్సిపల్ శ్వేత, జడ్పిఎస్ఎస్ తీగలవేణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీర బిక్షపతి, జెడ్పిటిఎస్ గూడూరు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వరూప,గూడూరు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిబాబా పాల్గొన్నారు.

**పాలకుర్తి :** సైన్స్‌దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్‌మేళా ప్రాజెక్టులను యాకాంతారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ బలరాం, అశోక్ కుమార్, నరసింహమూర్తి మాలతి, జయశ్రీ, సుమతి పాల్గొన్నారు.

**పెద్దవంగర :** శాస్త్ర విజ్ఞానంతోనే విద్యార్థులు అత్యుత్తమ ప్రగతి సాధిస్తారని నోడల్ ప్రధానోపాధ్యాయుడు అల్లం దాసు బిక్షపతి అన్నారు. మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలతో పాటుగా, అవుతాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. చిత్రలేఖనం, వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రామ్మోహన్, రవి, క్షీర సాగర్ రవికుమార్, శ్రీను, శ్రీధర్, హైమ, యాకన్న, వెంకన్న, రమేష్, శ్రీనివాస్, రత్నం, నర్సింహ రావు, సంతోష్ పాల్గొన్నారు.

**దేవరుప్పులలో...**

మండల కేంద్రంలోని సాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, ఉపన్యాస, సైన్స్ ప్రాజెక్టల ప్రదర్శన వంటి పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వప్న, ఉపాధ్యాయులు ఖలీల్, యాక స్వామి, జీవీకే ప్రసాద్, నడిద రాధిక, ఉమ, శోభ, రవీందర్, తదితరులు పాల్గొన్నారు

**నెల్లికుదురు :** మండలంలోని మేచరాజుపల్లి ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం జాతీయ వైజ్ఞానిక దినోత్సవం సందర్భంగా సైన్స్ దినోత్సవం నిర్వహించారు. సైన్స్ డే సందర్భంగా వ్యాసరచన, క్విజ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు శశికుమార్, కరుణాకర్, రాజ్ కుమార్, చాంద్, వెంకటేశ్వర్లు, సంపత్, సింహాద్రి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దర్జీ కుటుంబాలను ఆదుకోవాలి

**నవతెలంగాణ-కేసముద్రం రూరల్**

కేసముద్రం మండల కేంద్రంలో టైలర్ డే సందర్భంగా జెండా ఆవిష్కరించారు. మండల అధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతూ మార్కెట్‌లోకి రెడీమేడ్ దుస్తులు రావడం వల్ల కుట్టు పని మీద ఆధారపడి జీవించే దర్జీల జీవితాలు దుర్భరంగా మారాయని ప్రభుత్వం టైలర్‌లను ఆర్థికంగా ఆదుకోవాలని కేసముద్రం మండల మేరు సంఘం అధ్యక్షుడు కొత్తకొండ యాదగిరి కోరారు. ఈకార్యక్రమంలో మేరు సంఘం మండల ప్రధాన కార్యదర్శి రాయబారపు సురేందర్, రామగిరి శ్రీనివాస్, రామగిరి కేదారి, సంఘ రవి, టైలర్స్ అసోసియేషన్ మండలాధ్యక్షుడు సోమ విజయ్ కుమార్, అడప రాజు, సంఘ రమేష్, కుమార్, రామగిరి లవన్, వెంకటేశ్వర్లు, శీలం దామోదర్, లింగమూర్తి, కీర్తి రమేష్, సమ్మయ్య, కుమార స్వామి, సారంగపాణి, వీర స్వామి, గట్ల బిక్షపతి, అడప శ్రీనివాస్, వెన్ను శ్రీరాములు పాల్గొన్నారు.

**గార్ల :** ప్రస్తుత అధునిక కాలంలో రెడిమేడ్ దుస్తులు రావడం వలన టైలర్‌ల జీవనోపాధి దెబ్బతిని దర్జీల కుటుంబాలకు ఉపాధి లేకుండా పోయిందని దర్జీలను ప్రభుత్వం ఆదుకోవాలని టైలర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు దేవా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రపంచ టైలర్స్ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఎగురవేసి పట్టణ పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, వివిధ పార్టీల నాయకులు జి.లక్ష్మణ్ నాయక్, డి.రామారావు, కె.శ్రీనివాస్, జె.వెంకన్న, టైలర్‌లు లక్ష్మణ్, జాని, బాలు, శ్రీను, తులసి, రామారావు, ఖలీల్, పద్మ, నాగమణి తదితరులు ఉన్నారు.



## అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష

### సజావుగా పాలకవర్గ సమావేశం - మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య

**నవతెలంగాణ-తొర్రూరు**

తొర్రూరు మున్సిపాలి టీ పాలకవర్గ సమావేశం మంగళవారం చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అధ్యక్షతన వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, కమిషనర్ సింగారపు కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. 12 అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గత పనులపై పునఃసమీక్ష చేస్తూ వార్డుల్లో అభివృద్ధి, నీటి సరఫరాపై సమీక్ష, శానిటేషన్ వార్డ్‌ల వారీగా చేయవలసిన పనులు, అంగడి 2023-24 టెండర్ నిర్వహణ,అంబేద్కర్ జంక్షన్ వద్దబ్యూటిఫికేషన్,పార్క్ నందు బ్యూటిఫికేషన్, యతి రాజారావు పార్క్ నందు నిర్వహణ కొరకు టెండర్‌ను ఏర్పాటు చేయడం పై సమీక్ష సమావేశం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడరు ఏన్నమనేని శ్రీనివాసరావు, ఏఈ రంజిత్, వార్డు కౌన్సిలర్‌లు భూసానీ రాము, తునం రోజా, సంగీత, పేర్ల యమునా, ధరావత్ సునీత, గజానంద్, చకిలెల అలివేలు, దొంగరి రేవతి, కర్నె నాగజ్యోతి గుగులోతు శంకర్, కొలుపుల శంకర్, మాధవి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గుండాల యకంత, మహమ్మద్ జలీల్, కుర్ర కవిత, జలకం శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కేసీఆర్ నిరంకుశ పాలన వల్ల ప్రజలు తీవ్ర కష్టాలు

**నవతెలంగాణ-తొర్రూర్ రూరల్**

కెసిఆర్ నిరంకుశ పాలన వల్ల ప్రజలు తీవ్ర కష్టాలు పడుతున్నారని బిజెపి రాష్ట్ర నాయకులు పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ పెదగాని సోమయ్య అన్నారు. మంగళవారం ప్రజా గోస-బీజేపి భరోసా యాత్రలో బాగంగా ఈ నెల 10నుండి 28 వరకు చేపట్టిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లు ముగిశాయి. చివరి రోజు మండలంలోని వెలికట్టె, గుర్తూరు, చీకటాయపాలెంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సోమయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కేసిఆర్ నియంత్రత్వ, నిరంకుశ పాలన వల్ల ప్రజలు తీవ్ర కష్టాలను అనుభవిస్తున్నారని ఈ పరిస్థితుల్లో తెలంగాణ ప్రజలకు భరోసా కల్పించడానికే బీజేపీ భరోసా యాత్ర స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లు ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. త్వరలో లిక్కర్ స్కాంలో కేసీఆర్ కూతురు జైలుకు వెళ్ళడం ఖాయమన్నారు. కేంద్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యం కోసం ఐదు లక్షల వరకూ చెల్లించి వైద్యం అందించేలా ఆయుష్మాన్ భారత్ పథకం రూపొందించి ప్రజారోగ్యం పట్ల నిబద్ధతతో పని చేస్తున్నారని, ప్రజలంతా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలో బీజేపీ జెండా ఎగురడంలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్, జిల్లా కార్యదర్శి పరుపాటి రాం మోహన్ రెడ్డి, రచ్చ కుమార్, జిల్లా నాయకులు పూసాల శ్రీమాన్,15వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్,ఎస్సీ మోర్చ మహబాద్ పార్లమెంట్ ఇంఛార్జి అలిసేరి రవిబాబు, అర్బన్ ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్,బీజేవైఎం అర్బన్ ప్రధాన కార్యదర్శి నూకల నవీన్,దాసరి ఉమేష్, వేల్పుగొండ రవితేజ, యాకన్న, రాజశేఖర్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అండగా బీజేపీ నిలుస్తుంది

### బీజేపీ రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య

**నవతెలంగాణ-తొర్రూరు**

ప్రజా గోస-బీజేపి భరోసా యాత్రలో బాగంగా ఈ నెల 10నుండి28వరకు చేపట్టిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లు మంగళవారంతో ముగిశాయి. మంగళవారం తొర్రూరులోని రిక్షాకాలనీలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కేసిఆర్ నియంత్రత్వ నిరంకుశ పాలన వల్ల ప్రజలు తీవ్ర కష్టాలను అనుభవిస్తున్నారని, ఈ పరిస్థితుల్లో తెలంగాణ ప్రజలకు భరోసా కల్పించడానికే బీజేపీ భరోసా యాత్ర స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లు ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు.ఈ స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది అని, స్వచ్ఛందంగా తరలి వచ్చి ఈ మీటింగ్‌లు విజయవంతం చేస్తున్నారని తెలిపారు.బీజేపి కార్యకర్తలు ఇదే స్ఫూర్తితో,ఉత్సాహంతో పని చేసి రాష్ట్రంలో బీజేపీ జెండా ఎగురడంలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్, జిల్లా కార్యదర్శి పరుపాటి రాం మోహన్ రెడ్డి, రచ్చ కుమార్, జిల్లా నాయకులు పూసాల శ్రీమాన్,15వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్, ఎస్సీ మోర్చ మహా బాద్ పార్లమెంట్ ఇంఛార్జి అలిసేరి రవిబాబు, అర్బన్ ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్,బీజేవైఎం అర్బన్ ప్రధాన కార్యదర్శి నూకల నవీన్,దాసరి ఉమేష్, వేల్పుగొండ రవితేజ, యాకన్న, రాజశేఖర్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## దొనకొండలో కంటి వెలుగు ప్రారంభం

**నవతెలంగాణ-దంతాలపల్లి**

మండలంలోని దొనకొండ గ్రామంలో తెలంగాణ రెండో దఫా కంటి వెలుగు కార్యక్రమాన్ని మండల వైద్యాధికారి అనూష, సర్పంచ్ చొప్పరి ఉప్పలయ్య మంగళవారంప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్యసేవలు అందించేందుకు సీఎం కేసీఆర్ ఈ పథకాన్ని రూపొందించారన్నారు. ప్రభుత్వం ఉచితంగా ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, కళ్లద్దాలు, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు, మందులను అందజేస్తుందని అన్నారు. 18 ఏండ్లు పైబడిన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పొన్నం సోమయ్య, హెల్త్ అస్టెంట్ చెలపతి, ఏఎన్ఎమ్ సుభద్ర, అనూష, డేటా ఎంట్రీ బబ్లూ, ఆశా కార్యర్తలు స్వర్ణలత, సుజాత, సమత, జుజ్జూరి స్వరూప, వివోఏ గుమ్మడవెల్లి, పరశయ్య, నాయకులు కార్యకర్తలు, వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సైఫ్‌ను కఠినంగా శిక్షించాలి

**నవతెలంగాణ-మల్హర్‌రావు**

సీనియర్ విద్యార్థి వేధింపులు, ర్యాగింగ్ భరించలేక ఆత్మహత్య చేసుకున్న ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాలని, ఆమె మృతికి కారకుడైన సైఫ్‌ను కఠినంగా శిక్షించాలని ప్రజా సంఘాల నాయకుడు అక్కల బాపు యాదవ్ ప్రకటనలో కోరారు. వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీలో పీజీ వైద్య విద్యను అభ్యసిస్తున్న ప్రీతి సీనియర్ విద్యార్థి ర్యాగింగ్, లైంగిక వేధింపులు భరించలేకనే ఆత్మహత్య చేసుకుందన్నారు. ఉన్నత విద్యనభ్యసిస్తున్న విద్యార్థులపై కూడా ర్యాగింగ్ జరగడం బాధాకరమన్నారు. ర్యాగింగ్ కేసును తప్పుతోవ పట్టించేలా ప్రిన్స్‌పాల్ వ్యవహరిస్తున్నారని, అతన్ని సస్పెండ్ చేయాలన్నారు. అలాంటి విద్యార్థి అడ్మిషన్ రద్దు చేయాలన్నారు. కాలేజీల్లో విద్యార్థులకు రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు.



## దమ్ముంటే సింగరేణి ఎన్నికలు నిర్వహించాలి : జనక్ ప్రసాద్

**నవతెలంగాణ- కోల్‌బెల్ట్**

సీఎం కెసిఆర్‌కు దమ్ముంటే సింగరేణిలో ఎన్నికల నిర్వహించాలని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టియుసి) సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ సవాల్ విసిరారు. మంగళవారం జయశంకర్ జిల్లా కేంద్రంలోని కాకతీయ గెస్ట్‌హౌస్‌లో ఆ సంఘం భూపాల్ పల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు జోగ బుచ్చయ్య అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికలలో భూపాలపల్లి సహా అన్ని ఏరియాలలో కాంగ్రెస్ (ఐఎన్‌టియుసి) విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 22,23 తేదీలలో ఢిల్లీలో ఆల్ ఇండియా ఐఎన్‌టియుసి ప్లీనరీ సమావేశాలు ఆ సంఘం జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో జరిగాయన్నారు. ఆ సమావేశాలకు 28 రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల ఐఎన్టీయూసీ 10,000 మంది హాజరై రానున్న మూడు సంవత్సరాల కోసం జాతీయ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారని తెలిపారు. ఆల్ ఇండియా ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులుగా పదవసారి ఎన్నికయ్యారని, తాను సెక్రటరీగా ఎన్నికయ్యానని తెలిపారు. సమావేశంలో 14 తీర్మానాలు చేయడం జరిగిందని వివరించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణను నిలిపివేయాలని, కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని, హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని, ఆశ వర్కర్లకు, అంగన్వాడీ వర్కర్ల కోసం సమగ్ర చట్టం తేవాలని, తదితర అంశాలపై తీర్మానాలు చేయడం జరిగిందన్నారు. జాతీయ కార్మిక సంఘాలైన సీఐటీయూ, ఏఐటీయూసీ, హెచ్‌ఎంఎస్, బీఎంఎస్ తదితర సంఘాల జాతీయ నాయకత్వం ప్లీనరీకి హాజరై సంజీవరెడ్డి నాయకత్వాన్ని బలపరిచారని తెలిపారు. ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో మంగళవారం భూపాలపల్లి ఏరియా కేటీకే-5 గనిలో గేట్ మీటింగ్ నిర్వహించగా ముఖ్య అతిథులుగా టీపీసీసీ అధ్యక్షుడు అనమల రేవంత్ రెడ్డి, ఏఐసీసీ సెక్రటరీ మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్యలు హాజరయ్యారని వివరించారు. సింగరేణి ప్రైవేటీకరణకు బీఆర్ఎస్ వ్యతిరేకం అంటూనే సంస్థను ఒక వైపు నిర్వీర్యం చేస్తూ 18 వేల కోట్ల రూపాయల విద్యుత్ సంస్థల బకాయిలను దాటవేస్తున్నారని అన్నారు. తద్వారా కార్మికుల సంక్షేమం కుంటుబడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎండిఆర్ యాక్ట్‌ను మోడీ తీసుకొస్తే బీఆర్ఎస్ ఎంపీలు మద్దతు తెలిపి ప్రైవేటీకరణను ఒప్పుకున్నారని గుర్తు చేశారు. అసెంబ్లీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానాలు ఎందుకు చేయలేదని నిలదీశారు. కేటీఆర్ భూపాలపల్లి పర్యటనలో కార్మికులకు సరైన హామీలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఈ సమావేశంలో ఐఎన్‌టియుసి కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు పి. ధర్మపురి, పసునూటి రాజేందర్, మధుకర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, వేణు గోపాల్, కృష్ణ,శంకర్, హుస్సేన్, శ్రీనివాస్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# 2024లో మళ్లీ ఇందిరమ్మ రాజ్యం..

- భూపాలపల్లి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేయాలి
- నేను అనుకుంటే నీ థియేటర్ కాదు..నీ ఇల్లు కూడా ఉండదు...
- టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి



**నవతెలంగాణ-భూపాలపల్లి**

2024 లో మళ్లీ ఇందిరమ్మ రాజ్యం వస్తుందని తెలంగాణ ప్రజల కష్టాలు కన్నీళ్లు తొలగిస్తామని భూపాలపల్లి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. హాత్ సే హాత్ జూడో పాదయాత్రలో భాగంగా మంగళవారం భూపాలపల్లి నియోజకవర్గం పరిధిలోని కాశీంపల్లి గ్రామం నుంచి భూపాలపల్లి వరకు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం భూపాలపల్లి అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు అయితే ప్రకాశ్ రెడ్డి అధ్యక్షత వహించగా రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. దమ్ముంటే నువ్వు రా బిడ్డా... ఎవరినో పంపించి వేషాలు వేస్తున్నవా? నేను అనుకుంటే నీ థియేటర్ కాదు.. నీ ఇల్లు కూడా ఉండదు అని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ని ఉద్దేశించి హెచ్చరించారు. ఇవాళ ఆవారా గాళ్లు దాడులుచేస్తే పోలీసులు అడ్డుకోకుండా చోద్యం చూస్తారా.. ఎస్పీ ఎమ్మెల్యే చుట్టమనే ఇలా వ్యవహరించారా అని జిల్లా ఎస్పీ సురేందర్ రెడ్డిని ఉద్దేశించి మాట్లాడారు. ఉదయం జిల్లా కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో జరిగిన ఫ్లెక్సీల ఫ్లెక్సీల గొడవ పై తీవ్ర ఘాటు విమర్శలు చేశారు.కొత్త రాష్ట్రంలో కోతుల గుంపు చేరి దోచుకుంటోందని, కాంగ్రెస్ కార్యకర్తలు గెలిపించిన ఇక్కడి ఎమ్మెల్యే దొరగడీలో గడ్డి తినేందుకు పార్టీ ఫిరాయించారన్నారు. మీ అభిమానాన్ని తాకట్టు పెట్టిన పార్టీ ఫిరాయించిన సన్నాసులకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మరో సారి మోసపోయేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా లేరన్నారు. "కేసీఆర్ కు తెలంగాణ ప్రజలు రెండు సార్లు అవకాశమిచ్చారని, మరో సారి అవకాశమిచ్చి మోస పోయేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా లేరని అన్నారు. నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న రాహుల్ గాంధీ విచ్ఛిన్నకర శక్తుల నుంచి దేశాన్ని రక్షించడం కోసం, కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు 150 రోజులు 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశారన్నారు. ఈ నెల 6న మేడారం నుంచి పాదయాత్ర ప్రారంభించడం జరిగిందన్నారు. పోలీసుల అండతో కొంత మంది మా కార్యకర్తల మీద దాడులు చేస్తున్నారన్నారు. తమ సభ మీద దాడి చేయిస్తారా అని మండిపడ్డారు. అంబేద్కర్ చౌరస్తాకు రా నిన్ను పరిగెత్తించకపోతే ఇక్కడే గుండు కొట్టించుకొని పోతామన్నారు. గత 23న తమ సభతోపాటు బీఆర్ఎస్ సభ కూడా ఉందని, రెండు పార్టీలు ఒకే రోజు సభ పెట్టకూడదనే విజ్ఞతో ఆ రోజు సభ పెట్టలేదన్నారు. దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడెకరాల భూమి, మైనార్టీలకు రిజర్వేషన్లు, గిరిజనులకు రిజర్వేషన్లు, పోడు భూములకు పట్టాలు, ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రి, తదితర హామీలు నెరవేరలేదన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ కు ఒక్క అవకాశం ఇవ్వండి అధికారంలోకి రాగానే ప్రతీ పేదోడు ఇళ్లు కట్టుకునేందుకు రూ.5 లక్షలకు ఇస్తామని, రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని, పేదలకు ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.5లక్షల వరకు వైద్యం ఖర్చు ప్రభుత్వమే చెల్లిస్తుందని, తదితర మేనిఫెస్టోను వివరించారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ... స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి 42 మంది పేదల భూములు లాక్కున్నారని సర్వేనెంబర్ 207,208లో వేసుకున్న షెడ్డులను కూల్చివేశారని, అదేవిధంగా మంజూరు నగర్ లో 186/2 సర్వే నంబర్ లో 32 మంది పేదల భూములను లాక్కొని బినామీల పేర్ల మీద కబ్జా చేశారన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకుని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. సబ్బండ వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కార్యకర్తలు సైనికుల పని చేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి కార్యదర్శి శ్రీధర్ బాబు, ములుగు ఎమ్మెల్యే సీతక్క రాష్ట్ర నాయకులు మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీలు రాజయ్య అంజని కుమార్ ,పిసిసి సభ్యులు చల్లూరి మధు, లతోపాటు జిల్లా నాయకులు పాల్గొన్నారు.



## ప్రజల కళ్ళలో వెలుగులు నింపాలన్నదే....

### ప్రభుత్వ లక్ష్యం : డీఆర్‌డీఓ

**నవతెలంగాణ-గోవిందరావుపేట**

సామాన్య ప్రజల కళ్ళల్లో కాంతులు నింపాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని డీఆర్డిఓ నాగ పద్మజ అన్నారు. మంగళవారం మండలంలోని పస్రా పంచా యతీ కార్యాలయంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్‌తో కలిసి ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా నాగపద్మజ మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాన్ని నూటికి నూరు శాతం సిబ్బంది సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అవసరమైన వారికి కళ్ళ అద్దాలు మందులు ఉచితంగా అందించడంతోపాటు చికిత్స అవ సరమైతే పై ఆసుపత్రులకు పంపించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీలత, ఆర్‌బిఎస్‌కే మెడికల్ ఆఫీసర్, ములుగు టీం ఏతో పాటు కంటి వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

### ముమ్మరంగా కొనసాగుతున్న కంటి వెలుగు

**నవతెలంగాణ- తాడ్వాయి**

మండలంలోని కాటాపూర్‌లో వారం రోజుల నుండి కాటాపూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి రంజిత్ ఆధ్వర్యంలో కంటివెలుగు కొనసాగుతుంది. ఇప్పటివరకు 1155 మంది ఓపి పేషెంట్లను చూశారు. 300 మందికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. 170 మందికి దగ్గరి దూరం సైట్ ఉన్న అద్దాలకు ఆర్డరు పంపించారు. కంటి వైద్యులు(అప్తాలమిక్ ఆఫీసర్) సింధుజ, డిపిఎమ్ఓ సంజీవరావులు నేత్ర సమస్యలపై అవగాహన కల్పిస్తున్నారు. కంటి జబ్బులు ఉన్న ప్రతి ఒక్కరూ కంటి వెలుగును సద్వి నియోగం చేసుకోవాలని వారు కోరారు. నేత్ర వైద్య నిపుణులు సింధుజ, డిపిఎమ్ఓ సంజీవరావు, హెచ్ఈఓ బల్గూరి సమ్మయ్య హెల్త్ సూపర్వైజర్ ఖాళీ డీఈవో పాషా, ఏఎన్ఎంలు, ఆశాలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### సద్వినియోగం చేసుకోవాలి

**నవతెలంగాణ-మల్హర్‌రావు**

కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మల్లారం సర్పంచ్ గొనె పద్మ కోరారు. మంగళవారం స్థానిక ఎంపిటిసి ఆవిర్నేని ప్రకాష్ రావు, పంచాయతీ కార్యదర్శి రాజుతో కలిసి పంచాయతీ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించారు. రైతు బంధు సమితి అధ్యక్షుడు గొనె శ్రీనివాసరావు, వార్డు సభ్యులు, ఐకెపి, ఐసిడీఎస్, రేషన్ డీలర్లు, కంటి వైద్య నిపుణులు, సిబ్బంది పాల్గొన్నారు.

### కంటి వెలుగును వినియోగించుకోవాలి : జడ్పిటిసి

**నవతెలంగాణ-చిట్యాల**

రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి గొర్రె సాగర్ అన్నారు. మంగళవారం మండలంలోని భావుసింగ్ పల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి జెడ్పీటీసీ మాట్లాడారు. అనంతరం గ్రామంలో ఇద్దరి లబ్దిదారులకు మంజూరైన రూ.80వేల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేశారు. సర్పంచ్ దామర బోయిన నారాయణరావు, చెక్ పవర్ సభ్యులు అజ్మీర కిరణ్ నాయక్, నాయకులు నాగలత జయరపు సమ్మయ్య, మెరుగు సదానందం వైద్యులు మహేశ్వరి, ఎపీఎం మంజుల వెలుగు సీసీ, డీలర్, అంగన్వాడీ టీచర్స్, ఆశాలు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

## సేవాలాల మార్గాన్ని అనుసరించాలి : కలెక్టర్

**నవతెలంగాణ - ములుగు**





సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేసినప్పుడే ఆ మహనీయుడికి నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని జిల్లా కలెక్టర్ యస్ క్రిష్ణ ఆదిత్య అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో సేవాలాల్ మహారాజ్ 284 జయంతి ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ ఈ 18 వ శతాబ్దంలోనే అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ ఎన్నో అవరోధాలను అధిగమిస్తూ సేవాలాల్ మహారాజ్ సంఘ సంస్కర్తగా పని చేశారని అన్నారు. ఆయన చేసిన బోధనలు, అనుసరించిన మార్గం గొప్పదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. సామాజిక రుగ్మతలను పారదోలేందుకు సేవాలాల్ స్ఫూర్తిత ముందుకు సాగాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క మాట్లాడుతూ సంత్ సేవాలాల్ బంజారాల అభివృద్ధికి, వారి అభ్యున్నతికి 22 సూత్రాలను అందించారని అన్నారు. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని పోరాటాలు చేసి ఆత్మగౌరవంతో బతకడం కోసం ఇంకా పోరాడుతున్నామన్నారు. సామాజికంగా గిరిజనులు ఇంకా ఎదగాలని అన్నారు. ఆర్థిక పురోగతిలో వెనుకబాటుతనానికి గురవుతున్నామని, ఇది మారాలన్నారు. ఐటిడీఏ పీఓ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో గిరిజన అధికారులు సామాజిక అభివద్ధి అంశాలలో చొరవ తీసుకోవాలన్నారు. బంజారా వేశాధారణ దుస్తులు కుట్టుకునేందుకు ఒక టైలరింగ్ యూనిట్ మంజూరు చేసారన్నారు. గ్రంధాలయ చేర్మెన్ పోరిక గోవిందనాయక్ మాట్లాడుతూ, బంజారాలు సేవాలాల్ చూపిన విధంగా ఏకతాటిపై ఉండాలన్నారు. జిల్లా లో సేవాలాల్ మహరాజ్ భవన నిర్మాణం కొరకు ఎకరం స్తలం కేటాయించాలని కలెక్టర్‌ను కోరగా మంజురుకు హామీ ఇచ్చారు. మాజీ ఎంపీ సీతారం నాయక్ మాట్లాడుతూ చదువు, ఆరోగ్యం మీద శ్రద్ధ కనబరచాలని అన్నారు. అభివృద్ధి చెందిన వారు మిగతా వారి ఉన్నతికి పాటుపడాలని కోరారు. తండాల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గండ్ర కోట శ్రీదేవి, ఏపిఓ జాదవ్ వసంత్ రావు, డిడి పోచం, ఎస్ఓ రాజ్‌కుమార్, బీవీ. రమణ, జిల్లా హార్టికల్చర్ అధికారి, భూక్యా, లాల్‌నాయక్, బంజారా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి

**నవతెలంగాణ-మహదేవపూర్**

డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు సర్పంచ్ శ్రీపతి బాబు అన్నారు. మంగళవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఎస్‌సి కాలనీలో డ్రైనేజీలు పరిశీలించి ఆయన మాట్లాడారు. డ్రైనేజీ నిర్మాణం చేయడానికి వీలులేని చోట, పలుమార్లు కాలనీ వాసులతో చర్చించి పైపులైన్ వేసి మురుగునీరు డ్రైనేజీలో కలిసేలా పనులు చేయాలని నిర్ణయించారు. అవసరమైన పైపులను అందజేయనున్నామని అన్నారు. సమస్య చిన్నదైనా ప్రజల భాగస్వామ్యంతో పరిష్కరించుకోవచ్చన్నారు.



## ఘనంగా జెడ్పిటిసి జన్మదినం

**నవతెలంగాణ - ములుగు**

ములుగు జడ్పిటిసి సకినాల భవాని పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం జిల్లా ఆస్పత్రిలో బీఆర్ఎస్ శ్రేణులు, ఆసుపత్రి సిబ్బంది, జెడ్పి కోఆప్షన్ మెంబర్ రియాజ్ మీర్జా, ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ జగదీశ్వర్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి రోగులకు అన్నదానంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. హనుమకొండలోని స్పందన మానసిక వికలాంగులు, బదిరుల కేంద్రం యందు తన పుట్టినరోజు వేడుకలు జరిపారు. వారి యోగ క్షేమాలు తెలుసుకొని వారి సమక్షంలో కేక్ కట్ చేశారు. పిల్లలందరికీ భోజన ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు రఘు, ఎంపీటీసీలు గొర్రె సమ్మయ్య, రాజు, జడ్పిటిసి కుటుంబ సభ్యులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద నాయి బ్రాహ్మణ కుటుంబానికి చేయూత

**నవతెలంగాణ-మల్హర్‌రావు**

మండలంలోని వల్లెంకుంట గ్రామానికి చెందిన అడ్డూరి శేఖర్ నాయి నిరుపేద కుటుంబానికి జాతీయ నాయి బ్రాహ్మణ సేవా సంఘము అధ్యక్షుడు అవార జగదీష్ నాయి ట్రస్టు, ఆయన తల్లిదండ్రులు పేరున 50 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు అందజేసి చేయూతనిచ్చారు. రాష్ట్రంలో నిరుపేద నాయి బ్రాహ్మణ కుటుంబాలకు అవార జగదీష్ నాయి ట్రస్ట్ ద్వారా పేద కుటుంబాలకు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు చెప్పారు. నిరుపేద కుటుంబాలకు చేయుతనిస్తున్న జగదీష్ ట్రస్టుకు భూపాలపల్లి జిల్లా, నాయి బ్రాహ్మణ సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ జిల్లా అధ్యక్షులు విజయగిరి సమ్మయ్య,నాయి బ్రాహ్మణ సంఘం సీనియర్ నాయకులు అడ్డూరి సమ్మయ్య, అడ్డూరితిరుపతి,కొండయ్య,సత్తయ్య, బాలయ్య పాల్గొన్నారు.



## 'లక్ష్మీనరసింహస్వామి జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి'

**నవతెలంగాణ-రేగొండ**

మండలంలోని సుప్రసిద్ధ శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర మార్చి 2 నుండి 9 వరకు అంగరంగ వైభవంగా జగనన్న దుష్ట జాతరకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఈవో శ్రీనివాస్, చైర్మన్ మాదాడి అనిత కరుణాకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆలయ ఆవరణలో వారు మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు జాతరలో తాగునీటి, సమస్య లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఈవో శ్రీనివాస్ తెలిపారు. ఎలాంటి అసౌకర్యులుకు ఇబ్బంది కాకుండా జాతరలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వారు తెలిపారు. అనంతరం లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వచ్చిన భక్తులు స్వామివారికి ఐదు నెలలకు సమర్పించిన కానుకలు ఈరోజు లెక్కించగా రూ.12,79,473 ఆదాయం సమకూరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సెక్టర్ అనిల్ కుమార్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి రవీందర్రావు, సర్పంచ్ శ్రీనివాస్, ఆలయ డైరెక్టర్లు పోగు సుమన్ గండి తిరుపతి, శ్రీనివాసరెడ్డి, రాజేశ్వరరావు శంకర్ తిరుపతి నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్ సమావేశంలో మాట్లాడుతున్న ఆలయ ఈవో శ్రీనివాస్.

## గ్రామాభివృద్ధి కమిటీ తీర్మాణం లేకుండా రోడ్డు పనులు

**నవతెలంగాణ-మంగపేట**

మండలంలోని అకినేపల్లి మల్లారంలో గ్రామాభివద్ధి తీర్మాణం లేకుండా పంచాయతీ అధికారులు గ్రామంలోని కొందరు రాజకీయ పార్టీల నాయ కులకు రోడ్డు పనులు అమ్మకోని పనులు చేయిస్తున్నారని బీజేవైఎం ప్రధాన కార్యదర్శి గాలి వేణు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన కొందరు నాయకులు కుమ్మక్కై గ్రామాభివృద్ధి కమిటీ తీ ర్మాణం లేకుండా సీసీ రోడ్డు పనులు దక్కించుకున్నారని ఈ విషయంలో పం చాయతీ కార్యదర్శి వారికి సహకరించారని అన్నారు. ఈ లోపాయికార ఒప్పందంలో గ్రామానికి చెందిన ఓ జాతీయ పార్టీ ముఖ్య నాయకుడు ఉన్నా డని కాంగ్రెస్ కార్యకర్తలు ఏం మాట్లాడుకున్న అధికార పార్టీ నాయకులకు స మాచారం ఇస్తూ కోవర్టుగా పని చేస్తున్నడని అన్నారు. గ్రామసభ తీర్మాణం లేకుండా రోడ్డు పనులు చేయడం సరికాదని అన్నారు. పనుల్లో అవినీతికి ఎవరు భాద్యత వహించాలో చెప్పాలని అన్నారు. సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోకపోతే ఉద్యమించాల్సి వస్తుందన్నారు.

## భద్రయ్యకు ఎన్‌హెచ్‌ఆర్సీ పరామర్శ

**నవతెలంగాణ - ములుగు**



జిల్లాలోని వెంకటాపూర్ మండలం కేశవాపూర్ గ్రామానికి చెందిన జాతీయ మానవ హక్కుల కమిటీ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య తల్లి వెంకటమ్మ ఇటీవల మరణించింది. ఆమె కుమారులైన భద్రయ్యను వారి స్వగహంలో మంగవారం జాతీయ మానవ హక్కుల కమిటీ జాతీయ చైర్మన్ ప్రముఖ న్యాయవాది డాక్టర్ మహ్మద్ యాసిన్, వైస్ చైర్మన్ డాక్టర్ నసీర్ పాషాఖాద్రితో కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం వెంకటమ్మకు నివాళులు అర్పించారు. ములుగు జిల్లా అధ్యక్షులు పాల్తీయా రాజశేఖర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ శనిగరపు ప్రవీణ్ కుమార్, రాష్ట్ర నాయకులు ఎలకంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

### ములుగులో ఘన సన్మానం

ఎన్హెచ్ఆర్సి తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ మొగుళ్ళ భద్రయ్యను పరామర్శించుటకు కేశవాపూర్ గ్రామానికి వస్తున్న క్రమంలో ములుగు జిల్లా కేంద్రంలో జాతీయ మానవ హక్కుల కమిటీ ఎన్హెచ్ఆర్సి నేషనల్ చైర్మన్, ప్రముఖ న్యాయవాది డాక్టర్ మహ్మద్ యాసిన్ కి, వైస్ చైర్మన్ డాక్టర్ నసీర్ పాషా ఖాద్రిలకు ములుగు జిల్లా కమిటీ అధ్యక్షుడు రాజశేఖర్ నాయక్ ఆధ్వర్యంలో స్వాగతం పలికి బ సన్మానం చేశారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శనిగరపు ప్రవీణ్, జిల్లా కమిటీ సభ్యులు బోడ హాట్యా నాయక్, ములుగు మండల కన్వీనర్ రతన్ సింగ్,వెంకటాపూర్ మండల కన్వీనర్ బొచ్చు రాజేందర్ నాయకులు అంగోతు శివ, రోహిత్, కట్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రీతికి ఘన నివాళి

**నవతెలంగాణ-మహదేవపూర్**

మహదేవపూర్ మండలంలోని సూరారం గ్రామంలో సర్పంచి నాగుల లక్ష్మారెడ్డి కంటి వెలుగు సిబ్బంది డాక్టర్ ఆధ్వర్యంలో మెడిఓ ప్రీతి మృతి పట్ల కొవ్వొత్తులతో ఆమె చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జగదీష్, ఏఎన్ఎంలు కనకదుర్గ, శైలజ, ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలకు క్రీడా పోటీలు

**నవతెలంగాణ- కోల్‌బెల్ట్**

మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న మహి ళలకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారం ప్రకటనలో తెలిపారు. శుక్రవారం నుండి ఆటల పోటీలు ప్రారం భమవుతాయని జీఎం ఆఫీస్, ఏరియా హాస్పిటల్ మహిళా ఉద్యోగులకు ఇల్లందు క్లబ్ లో,1000 క్వార్టర్స్ మహిళలకు కాలనీలో 3న ఉదయం 9 గంటలకు టగ్ ఆఫ్ వార్, త్రో బాల్, బాంబ్ ఇన్ సిటీ గేమ్స్, కృష్ణ కాలనీ మహిళలకు 4న ఉదయం 9 గంటలకు అంబేద్కర్ స్టేడియంలో టగ్ ఆఫ్ వార్, త్రో బాల్, బాంబ్ ఇన్ సిటీ గేమ్, పాసింగ్ గేమ్ నిర్వహించబడునని తెలిపారు. క్రీడల్లో అధిక మంది మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని, గెలుపొందిన వారికి ఈనెల 8న అంబేద్కర్ స్టేడియంలో నిర్వ హించే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో జీఎం బళ్లారి శ్రీనివాస రావు చేతుల మీదుగా బహుమతి ప్రధానం ఉంటుందని వివరించారు.

### తుకారాంకు శుభాకాంక్షలు:



భూపాలపల్లి ఏరియా పర్సనల్ మేజర్ గా విధులు నిర్వర్తిస్తున్న అజ్మీర తుకారాంకు డీజీఎం (పర్సనల్)గా పదోన్నతి పొందిన సందర్భంగా కార్యాలయ సిబ్బంది మంగళవారం శుభాకాంక్షలు తెలిపారు.

## 'కేంద్ర బడ్జెట్ దివాలా కోర్ బడ్జెట్ '

**నవతెలంగాణ-గోవిందరావుపేట**

కేంద్ర బడ్జెట్ దివాలా కోరు బడ్జెట్ అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి తీగల ఆదిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పసర గ్రామంలో బడ్జెట్‌కు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆశాజనకంగా లేదన్నారు. గత బడ్జెట్ కన్నా ఉపాధి హామీ పనుల్లో 25 వేల కోట్లు కోత విధించిందని అన్నారు. పేద ప్రజలకు ఇచ్చే ఆహార సబ్సిడీలు కూడా తగ్గించి వేసిందన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తారని ప్రకటించిన ప్రభుత్వం ఎరువుల సబ్సిడీలు కూడా తగ్గించిందని, రానున్న రోజుల్లో పేద ప్రజలకు అధిక భారాలు పడనున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బడ్జెట్లో పేద ప్రజలకు ఇచ్చే సబ్సిడీని తగ్గించడాన్ని వ్యతిరేకిస్తున్నామని అన్నారు. సబ్సిడీలు పెంచాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చిట్టిబాబు, మండల నాయకులు నాగరాజు, పంజాల శ్రీను, సామచంద్ర రెడ్డి, సీతారామరాజు, మడీ కొండ రమేష్, అంబాల మురళి, మల్లారెడ్డి గొంది రాజేష్, దడుగుల కొండయ్య మంచాల కవిత, గుండు రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి సభపై కోడిగుడ్ల, టమాటాలతో దాడి

**నవతెలంగాణ-భూపాలపల్లి**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కార్నర్ మీటింగ్ ఉద్రిక్తత వాతా వరణంలో జరిగింది. కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి గండ్ర సత్యనారాయణ రావు భూపాలపల్లి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి పై చేసిన ఆరోపణలకు వేదికకు సమీపంలోని ఎమ్మెల్యేకు చెందిన సినిమా థియేటర్ నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు సత్యనారాయణ రావుపై పెద్ద ఎత్తున కేకలు వేస్తూ నినాదాలు చేశారు. రేవంత్ మాట్లాడుతున్న సమయంలో పక్కనే ఉన్న ఊర్వసి సినిమా థియేటర్ నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు ఒక్కసారిగా ముందుకు వచ్చి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తున్న చైతన్య రథంపై రాళ్లు, వాటర్ బాటిల్లు, చెప్పులు, కోడిగుడ్లు విసిరారు. పక్కనే ఉన్న సెక్యూరిటీ శాలువాను అడ్డుపెట్టి సభ పై పడకుండా అడ్డుకున్నారు. ఇరువురి పార్టీల కార్యకర్తలు రాళ్ల, బీరుసీసాలు, కోడిగుడ్లు పెద్ద ఎత్తున విసురుకున్నారు. పోలీసులు జోక్యం చేసుకొని బీఆర్ఎస్‌కు చెందిన కార్యకర్తలను థియేటర్ లోపలికి తీసుకెళ్లడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. అప్పటికీ థియేటర్ బాల్కనీకి పైకి వెళ్లి కార్యకర్తలు వస్తువులను విసిరారు. కాంగ్రెస్ నాయకులు ప్రసంగిస్తున్నంతసేపు బీఆర్ఎస్ నాయకులు ఏదో విధంగా అల్లరి చేస్తూ అడ్డుకునే ప్రయత్నం చేశారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అలజడి చేస్తున్న సమయంలో కాంగ్రెస్ కు చెందిన కార్యకర్తలు వెళ్లేందుకు పోలీసులతో వాదనకు దిగారు. భూపాలపల్లి డీఎస్పీ రాములు ఆధ్వర్యంలో సిఐ రాజిరెడ్డి ఎస్ఐలు పోలీసు బందోబస్తు నిర్వహించినప్పటికీ ఈ సంఘటన చోటుచేసుకుంది.

## ఎమ్మెల్యే సీతక్క ఆశీర్వచనాలు

**నవతెలంగాణ-గోవిందరావుపేట**

మండలంలోని పస్రా గ్రామంలో పీఎస్ఆర్ గార్డెన్ లో మంగళవారం ఎమ్మార్పిఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ సహోదరి స్రవంతి వివాహం జరిగింది. ఎమ్మెల్యే సీతక్క హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్, మండల నాయకులు పాలడుగు వెంకటకృష్ణ, ఎంఆర్‌పిఎస్ నేతలు ఇరుగు పైడి, మడిపెల్లి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య పారిశ్రామిక రంగానికి ప్రభుత్వం ప్రోత్సాహం

**నవతెలంగాణ-మంగపేట**

మత్స్య పారిశ్రామిక ప్రగతికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని ఐటీడీఏ పెసా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్ అన్నారు. మంగళవారం మండలంలోని చుంచుపల్లి, రామచంద్రునిపేట, బాలన్నగూడెం గ్రామాలలోని గిరిజన మత్స్యకారులకు చేపలు పట్టే విధానంపై ములుగు జిల్లా మత్స్యశాఖ అధికారి పిల్లి శ్రీపతి ఆధ్వర్యంలో వత్తి నైపుణ్యత పరీక్షలు, వలలు విసరడం, ఈత కొట్టడం, వలలాగడం లాంటివి నిర్వహించడం జరిగిందన్నారు. వృత్తి నైపుణ్యత పొందిన మత్స్యకారులకు ప్రభుత్వం ఉచిత వలలు, 75 శాతం రాయితీతో సైకిళ్ళు, బైక్ లతో పాటు ప్రమాద భీమా క్రింద 5 లక్షలను అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అబ్జర్వర్ అవినాష్, భూపాలపల్లి జిల్లా మత్స్యశాఖ అధికారి పిల్లి శ్రీపతి, ఉమ్మడి వరంగల్ సొసైటీ డైరెక్టర్ రవి, మౌనిక, క్రిష్ణ, మత్స్యశాఖ సిబ్బంది, పెసా మొబిలైజెర్స్ పూనెం రఘురాం, సున్నం మధు, యాలం శ్రీను పాల్గొన్నారు

## హోరాహోరీగా కబడ్డీ పోటీలు

**నవతెలంగాణ-చెన్నారావుపేట**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ఎమ్మెల్యే పెద్ద సుదర్శన్ రెడ్డి సౌజన్యంతో చైతన్యయూత్ టీం ఆధ్వర్యంలో రెండవరోజు జరుగుతున్న ఆటల పోటీలు హోరా హోరీగా క్రీడా ప్రాంగణంలో కబడ్డీ జట్లులు తలబడుతున్నాయని. నియోజకవర్గ స్థాయి పోటీలు, 32 కబడ్డీ టీంలు, 24 ఖోఖో టీంలు, 30 తాడు లాగుడు టీంలు, మ్యూజికల్ చైర్ క్యారం రన్నింగ్ క్రీడలతో పాటుగా రంగోలి పోటీలు ఉంటాయని జోనల్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కంది కృష్ణ చైతన్య రెడ్డి తెలిపారు. ఈ క్రీడలను టిఆర్ఎస్ మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, జెడ్పి కోఆప్షన్ సభ్యుడు ఎండి రఫీ, మాజీ జెడ్పిటిసి రామ్‌రెడ్డి, సాంబయ్య వీక్షించారు .ఈ కార్యక్రమంలో పీఈటీలు, యూత్ నాయకులు అశోక్ రెడ్డి, విక్రమ్, సన్నీ, సందిపు లు, గ్రామీణ పేదరిక నిర్మూలన సిబ్బంది పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందు పంపిణీ

**నవతెలంగాణ-పర్వతగిరి**

మండల కేంద్రం లో మంగళవారం పశు సవర్ధక శాఖ అధ్వర్యంలో గొర్రెలు మరియు మేకలలో నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఇందులో బాగంగా పర్వతగిర సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వరరావు అధ్యక్షతన మండల పశువైద్య అధికారి డా.వి.నరేష్ ఆధ్వర్యంలో గొర్రెలకు,మేకలకు నట్టాల నివారణ మందు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసిలు మాడుగుల రాజు, బోట్ల మహేంద్ర,ఉప సర్పంచ్ రంగు జనార్ధన్,పంచాయతీ కార్యదర్శి రఘు, గొర్రెల పెంపకం దారులు వీరమల్లు, సుధాకర్,ఐలయ్య,సత్యం,పశువైద్య సిబ్బంది లక్ష్మణ్, ఉపేందర్, వెంకన్న, పాల్గొన్నారు.

## శ్యామ్‌కు మాజీ జెడ్పీటీసీ పరామర్శ

**నవతెలంగాణ-పర్వతగిరి**

మండలంలోని టి.సోమారం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ మండల నాయకుడు బూర శ్యామ్ ఇటీవల బైక్ ప్రమాదలో గాయపడి వరంగల్ హాస్పిటల్ లో చికిత్స పొంది తనస్వగహంలో విశ్రాంతి తీసుకుంటున్నేపథ్యం లో మంగళవారం మాజీ జడ్పిటిసి మేడిశెట్టి రాములు సందర్శించి శ్యామ్ ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జిల్లా కోఆప్షెడ్ సభ్యులు మహమ్మద్ సర్వర్, మాజీ యంపీపీ రంగయ్య, మట్ట కుమారస్వామి, దుర్గారావు జంగిలి యాకయ్య, గోపాల్ రావు, అయినవోలు డైరెక్టర్ బండి సాయిలు, జగ్గునాయక్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల కార్యదర్శిగా రాజేష్

**నవతెలంగాణ-నడికూడ**

పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు నడికూడ మండలం రాయపర్తికి చెందిన కోడెపాక రాజేష్ ను బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల కార్యదర్శిగా నియమించినట్లు నడికూడ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు)పేర్కొన్నారు. ఈ సందర్భంగా కోడెపాక రాజేష్ మాట్లాడుతూ పార్టీ అభివద్ధికి నావంతు కృషి చేస్తానన్నారు. అదేవిధంగా నా నియామకానికి కృషి చేసిన పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి, బిఆర్ఎస్ పార్టీ నడికూడ మండల అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి(చందు)కి, ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి కి, మండల సమన్వయ కమిటీ సభ్యులకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించని కేంద్రం

**నవతెలంగాణ-శాయంపేట**



ఎస్సీ వర్గీకరణ బిల్లును చట్టబద్ధత కల్పించకుండా కేంద్ర ప్రభుత్వం మాదిగలను మోసం చేస్తుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ పిలుపుమేరకు మార్చి 15న జరుగు తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ దిగ్బంధం విజయవంతం కోసం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మాదిగల సంగ్రామ పాదయాత్రలో భాగంగా ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ గద్దెల సుకుమార్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 22న ధర్మసాగర్ లో ప్రారంభించిన పాదయాత్ర ఏడో రోజు మంగళవారం మాందారిపేట నుండి శాయంపేట కు చేరుకుంది. ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ బొచ్చు అనంత్ వారికి స్వాగతం పలికారు. శాయంపేటలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గత రెండు దశాబ్దాలుగా జరుగుతున్న వర్గీకరణ పోరాటానికి ప్రారంభం నుండి మద్దతు తెలుపుతూ వస్తున్న బిజెపి పార్టీ, కేంద్రంలో అధికారం రాకముందు పార్టీ అధికారం చేపట్టిన 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేసి మాదిగలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి, 2014లో అధికారం చేపట్టి 9 ఏండ్లు గడుస్తున్న వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టకుండా, చట్టబద్ధత కల్పించకుండా మాదిగలను మోసం చేస్తుందని మండిపడ్డారు. దీంతో మాదిగలకు రావలసిన రిజర్వేషన్ వాట రాకుండా పోయిందని, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ మందకష్ణ ఆదేశాల మేరకు మార్చి 15న రాష్ట్ర రాజధాని హైదరాబాద్ను లక్ష మంది మాదిగల తో దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. దిగ్బంధం కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో మాదిగలు తరలిరావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా ఇన్చార్జ్ మంద రాజు, జిల్లా కో-కన్వీనర్ గంగారపు శ్రీనివాస్, ఎంఎస్‌పి నాయకులు పాముల సుబ్బయ్య, శనిగరపు రవీందర్, ఎమ్మార్పీఎస్ ధర్మసాగర్ మండల కన్వీనర్ బొడ్డు శాంతిసాగర్, కో కన్వీనర్ కొట్టే కళ్యాణ్, చిలుక రాజు, రాష్ట్ర నాయకులు మసకే సదయ్య పాల్గొన్నారు.

## పెన్షనర్స్ అసోసియేషన్ క్యాలెండర్,డైరీ ఆవిష్కరణ

**నవతెలంగాణ-మట్టెవాడ**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లాశాఖ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చేతుల మీదుగా ఆవిష్కరించారు. హైదరాబాద్ బంజారా హిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఎంపీ రవిచంద్ర నివాసంలో ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రముఖులు ఈ.నర్సింహారెడ్డి,జి.వీరస్వామి,కె.సమ్మారెడ్డి,కె.సుధీర్ బాబు, ఎస్.రాజయ్య,జి.సత్యనారాయణలతో సమావేశమై ఆయన వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పెన్షనర్స్ అసోసియేషన్ వారు వరంగల్ నగరం లోని తమ కార్యాలయానికి కావలసిన ఫర్నీచర్ కొనుగోలు కోసం ఎంపీ రవిచంద్ర నుకోరగా ఆయన స్పందించి వెంటనే స్నేహ పూర్వకంగా ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బొలుగొడ్డు శ్రీనివాస్, పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## 27వ డివిజన్లో ఇంటింటికి కొండా సురేఖ

**నవతెలంగాణ-మట్టెవాడ**



వరంగల్ తూర్పు నియోజకవర్గం 27 డివిజన్లో మాజీ మంత్రి కొండ సురేఖ హత్ సే హాత్ జోడో యాత్ర కాంగ్రెస్ కార్యకర్తలతో మంగళవారం కొనసాగింది. గిర్మాజీపేట్ ఎల్వీఆర్ కాలనీ, స్టేషన్ రోడ్, దయానందకాలనీ, యాకూబ్ పుర, అబ్బని కుంటలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరుతూ యాత్ర జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలందరికీ మేలు జరుగుతుందని అన్నారు. అది కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు. ఈ డివిజన్లో కూరగాయల మార్కెట్ తరలింపులో నిజమైన వ్యాపారస్తులకు అన్యాయం జరిగి టిఆర్ఎస్ కార్యకర్తలకు న్యాయం జరిగిందని అన్నారు. మార్కెట్ దగ్గర అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఇక్కడ అంబేద్కర్ విగ్రహం పిల్లర్ కూలగొట్టడం సరైన చర్య కాదని అన్నారు. అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలందరికీ కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నల్లగొండ రమేష్, కొత్తపల్లి శ్రీనివాస్, కుచన రవీందర్, చిప్ప వెంకటేశ్వర్లు, సిద్ధం రాము, సందెల లాజర్, జంగం ప్రభాకర్, స్థానిక డివిజన్ నాయకులు మంద శ్రీనివాస్, దాసరి రాజేష్, ఎర్రం కమల్, పోలేపాక విశాల్ బాబు, యాట వీర ప్రతాప్, కట్కూరి అన్వేష్, చెరుకు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పాలన దినోత్సవం

**నవతెలంగాణ-ధర్మసాగర్**



విద్యార్థులు ప్రతి ఒక్కరూ వారిలోని సృజనాత్మకతను పెంపొందించుకోవాలని సర్పంచ్ పెసర రమేష్ అన్నారు.మండలంలోని తాటికాయల గ్రామ హెచ్‌ఎం వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయనముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు చెప్పడంలో వారిలోని సజనాత్మకత పెంపొందుతుందన్నారు. ఇలా చెప్పడం గొప్ప అనుభూతిని కలగచేస్తుందని,పిల్లల్లో ఉన్న ప్రతిభను ఉపాధ్యాయులు గుర్తించి,వారికి అనుగుణంగా పాఠాలు చెబుతూ వారిలో ఉన్న సజనాత్మకను బయటికి తీయాలని ఉపాధ్యాయులకు సూచించారు.చెప్పారు.ఈ సందర్భంగా హెడ్మాస్టర్‌గా రామ్ చరణ్, ఎంఈఓ గా పి.జశ్వంత్, డిఈఓ గా హర్ష వర్ధన్, పిఈటిగా బి.వరుణ్,ఉపాధ్యాయులుగా వైష్ణవి, సింధూజ, ప్రసన్న, అమూల్య, వర్షిత, అక్షయ, శివసాయి, వైదేహీ, మనస్విని, రిషిక, సాహిత్య, ప్రవళిక, కావ్య రుచిత, హర్షిని, చైతన్యలుగా విధులు నిర్వహించారు. అనంతరం పాఠాలు చెప్పడంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సధానందం, విజయ రాణీ, హేమలత, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల పంచాయతీ... అదనపు కలెక్టర్ విచారణ

## ప్రసూతి సేవల్లో ప్రతిష్ఠంభన..వైద్యుల తీరుపై విస్మయం

### జిల్లా ఆసుపత్రి సందర్శించిన అదనపు కలెక్టర్ - వైద్యుల పంచాయితీపై విచారణ



**నవతెలంగాణ-నర్సంపేట**

నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలోని పలువురు వైద్యుల వివాదం చిలికి చిలికి గాలివానలా దుమారం లేపింది..రోగులకు సకాలంలో వైద్య సేవలను అందించాల్సిన వైద్యులు కొద్ది రోజులుగా తమ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రోగులు పట్ల గైనకాలిస్టు వైద్యులు అణుచితంగా ప్రవర్తిస్తున్నారనే ఫిర్యాదులు కూడా ఉన్నాయి. ప్రభుత్వ వైద్యులుగా మరో వైపు ప్రయివేటు ప్రాక్టిస్‌లో తలామునకలవుతున్న సదరు వైద్యులు తరుచూ గొడువలకు దిగుతూ వివాదాలాకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నారనే విమర్శలు విన్పిస్తున్నాయి. ఇటీవల ఇద్దరి వైద్యుల నడుమ మాటా మంతి శృతిమించిన వివాదం పలువురిని విస్మయానికి గురిచేసింది. ఓ వైద్యురాలు సాక్ష్యాత్తు జిల్లా కలెక్టర్‌కు వాట్సాఫ్‌లో ఫిర్యాదు చేసినట్లు తెల్సింది. వైద్యుల నడుమ చోటు చోసుకున్న పంచాయితీ చర్చనీయాశంగా మారి సిబ్బంది, రోగులనూ విస్మయానికి గురిచేసింది. పవిత్రమైన వైద్య వృత్తిలో కొనసాగుతున్న వైద్యులు బాధ్యాతరహితంగా వ్యవహరించడం ఎంత వరకు సమంజమని పలువురు ప్రశ్నిస్తున్నారు.

ఈ గొడువల వివాదాల ప్రభావం రోగులకు అందాచాల్సిన వైద్య సేవలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం లేకపోలేదని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వైద్యుల నడుమ అసలు పంచాయితీపై అధికారులు విచారణతో తగు చర్యలు చేపట్టి ముగింపు పలుకాలని సర్వత్రా కోరుతున్నారు.

**అదనపు కలెక్టర్ విచారణతో సమిసిపోయేనా..!**

జిల్లా ఆసుపత్రిలో చోటుచేసుకున్న ఇద్దరి వైద్యుల నడుమ గొడువల సమాచారంతో జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే విచారణ చేపట్టారు. మంగళవారం ఆసుపత్రిని సందర్శించారు. పలు వార్డులను సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలపై సూపరిండెంటెట్ డాక్టర్ పీ.గోపాల్‌ను అడిగి తెల్సుకున్నారు. ఆసుపత్రిలో ఓపీ, అడ్మిట్ రోగులు, వారికి అందిస్తున్న వైద్య సేవలు పేర్కొన్న రిజిస్టర్‌ను పరిశీలించారు. అధికంగా ప్రసూతిలలో ఆపరేషన్ ద్వారా చేసినవి ఎక్కువ ఉండడంపై అదనపు కలెక్టర్ అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ గైనకాలిస్టులను ప్రశ్నించారు. సాధారణ ప్రసూతిలు ఎందుకు చేయకపోవడానికి కారణాలేంటి అని అడిగారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రసూతి సేవలను అందించాలన్నారు. ఇక ఇటీవల జరిగిన పంచాయితీపై ఇద్దరి వైద్యులను రాత పూర్వకంగా వివరణ ఇవ్వాలని ఆదేశించారు.తదుపరి వైద్యులు వివరణ ఇచ్చినట్లు సూపరిండెంటెండ్ డాక్టర్ పీ.గోపాల్ చెప్పారు. తదిపరి ఛాంబర్‌లో వైద్యుల పనితీరుపై విచారణ చేపట్టారు. పలు రకాల రిజిస్టర్‌లను పరిశీలించారు.వైద్యులు, సిబ్బంది విధులపై ఆరా తీశారు.

ఈ సందర్భంగా ఆర్ఎంవో డాక్టర్ మనోజ్‌లాల్, డాక్టర్ విరిన్, డాక్టర్ నవత, డాక్టర్ పూర్ణిమ, డాక్టర్ సింధూ తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ బీజేపీలో ఆధిపత్య పోరు



**నవతెలంగాణ-హనుమకొండ**

రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం వేగంగా మారిపోతుంది కెసిఆర్ ముందస్తు ఎన్నికలకు సిద్ధపడుతున్నాడని రాష్ట్రంలోని తమ తమ శక్తి మేరకు దాదాపు అన్ని ప్రధాన ప్రతిపక్షాలు పాదయాత్రలు చేస్తున్నారు. ఎన్నికల ప్రచారాల మాదిరిగానే మాటల తూటాలు పరుస్తున్నారు. ఈసారి రాష్ట్రంలో అధికారం రావడానికి తీవ్రంగా కృషి చేస్తున్న బిజెపి హన్మకొండ జిల్లాలో టికెట్ల వేటకు ఆధిపత్యపోరు కొనసాగుతోంది. ప్రధానంగా గతంలో పోటీచేసి ఓడిపోయిన మార్తినేని ధర్మారావు, జిల్లా బిజెపి అధ్యక్షురాలు రావు పద్మ, బిజెపి అధికార ప్రతినిధి యువ నాయకుడు ఏనుగు రాకేష్‌రెడ్డి, మాజీ ఎంపీ సీనియర్ నాయకుడు సురేష్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి తదితరులు టికెట్ల కోసం తీవ్రంగాపోటీ పడుతున్నారు.

ఎవరికి వారే జిల్లాలో తమ ప్రాబల్యాన్ని చాటడం కోసం గతంలో అధ్యక్షురాలుగా ఉన్న రావు పద్మకు టికెట్ వచ్చినట్లే వచ్చి చేజారిపోయింది ఈసారి ఎలాగైనా కనీసం మహిళల కోటాలోనైనా టికెట్ చేజిక్కించుకోవడానికి తీవ్రంగా కషి చేస్తుంది. ఇక ధర్మారావు తనకున్న రాజకీయ పలుకుబడితో రాష్ట్రస్థాయిలో పావులు కదుపుతున్నారు. ఇక యువ నాయకుడు ఏనుగు రాకేష్ రెడ్డి గత ఎన్నికల నుండి జిల్లాలో సుడిగాలి పర్యటనలు చేస్తూ కొంతమంది యువకులను తన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గతంలో ఇప్పుడు శివరాత్రి సందర్భంగా భారీ ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి ఈసారి శివరాత్రి ఉత్సవాలకు తన పలుకుబడితో గవర్నర్ ని రప్పించి సఫలీకృతుడయ్యాడు. ఇక టీడీపీలో వరంగల్ ఎంపీగా గెలిచి తదనంతరం బీజేపీలో చేరిన సీనియర్ నాయకుడు చాడ సురేష్‌రెడ్డి కూడా టికెట్ రేసులో ముందున్నాడు. ఇక రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కూడా గతఎమ్మెల్సీ ఎన్నికల పోటీ చేసి ఓడిపోయాడు ఆ సానుభూతి అయినా ఈసారి తనని గెలిపిస్తుందని ఆయన కూడా టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తు న్నాడు. ఎన్నికలు సమీపిస్తుండటంతో ఎవరికి వారేటికెట్ కోసం ప్రయత్నం చేస్తుండంతో కార్యకర్తల్లో తీవ్రనిరాశలో ఉన్నారు. ఎవరి కార్యక్రమాలకు పోతే ఎవరి కోపం వస్తుందో అని అయోమయ పరిస్థితిలో ఉన్నారు. అధిష్టానం ఇప్పటికైనా ఈ పరిస్థితిని గమనించి ముందుగానే అభ్యర్థులను ప్రకటిస్తే అధికార పార్టీకి గట్టి పోటీ ఇచ్చే అవకాశం ఉంది.

# కాజీపేట రైల్వే జంక్షన్‌ను సందర్శించిన రైల్వే డీఆర్ఎం

**నవతెలంగాణ-కాజీపేట**



అమత్ భారత్ రైల్వే స్టేషన్ల అభివద్ధి పథకంలో భాగంగా సికింద్రాబాద్ రైల్వే డివిజన్ డీఆర్ఎం డివిజన్ రైల్వే మేజనర్ ఏకె గుప్తా మంగళవారం కాజీపేట రైల్వే జంక్షన్లో అకస్మిక పర్యాటన నిర్వహించారు. సికింద్రాబాద్ నుంచి ఆయన సంబంధిత రైల్వే ఉన్నతాధికారులతో కలిసి ప్రత్యేక రైలులో కాజీపేట జంక్షన్‌కు చేరుకున్నారు. ఇటీవల దేశవ్యాప్తంగా రైల్వే శాఖ 1275 రైల్వేస్టేషన్లను అమత్ భారత్ రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి పథకంలో భాగంగా కాజీపేట రైల్వే జంక్షన్ ఎంపికైన విషయం తెల్సిందే. కాజీపేట రైల్వే జంక్షన్ లోని వీఐపీ లాంజ్లో రైల్వే ఉన్నతాధికారులతో జంక్షన్ పునరాభివృద్ధి (విస్తరణ) పై ప్రత్యేక సమావేశంనిర్వహించారు. రైల్వే స్టేషన్ విస్తరణలో భాగంగా, నూతన కార్యాలయాల నిర్మాణం, అభివద్ధి పనులు, అధునిక సౌకర్యాల ఏర్పాటు తదితర అంశాల గురించి రైల్వేజంక్షన్ పరిసరా ప్రాంతంను ఆయన క్షుణంగా పర్యటించి, పరిశీలించారు. రైల్వే జంక్షన్ లోని రైల్వే ప్లాట్ఫారాలు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, పరిసరా ప్రాంతంలోని రన్నింగ్‌రూం, పార్కింగ్, స్టాండ్, జీఆర్పీ, ఆర్పీఎఫ్ తదితర కార్యాలయాలను తీసివేసి, ఎక్కడెక్కడ నూతన భవనాలు, ప్రయాణీకుల సౌకర్యాలు, జీఆర్పీ, ఆర్పీఎఫ్ స్టేషను ఎక్కడ ఏర్పాటు చేయాలనే తదితర అంశాలను సంబంధిత అధికారులతో చర్చించారు. రైల్వే ఉన్నతాధికారులకు పలుసూచనలు, సలహాలు చేశారు. కాజీపేట రైల్వే జంక్షన్‌లో అమత్ భారత్ అభివద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని సంబంధిత అధికారులకు ఆదేశాల ను జారీ చేశారు. అనంతరం ఆయన ప్రత్యేక తెలులో కాజీపేటు రెనే, ఇంకస్ నుంచి జనగాం రైల్వేస్టేషన్ పరిశీలించేందుకు తరలివెళ్లారు. ఆయన వెంట ఏడీఆర్ఎం సుబ్రహ్మణ్యం, సీనియర్ డీఈఎన్ కష్ణారెడ్డి, సీనియర్ డిజిఎం మనోజ్, సీనియర్ డీసీఎంబస్వరాజు, ఆర్పీఎఫ్ డీఎస్సీ బాస్మిత చటో ఉపాధ్యాయ చటర్జీ, ఏఎస్సీ శ్రీనివాస్, డీఈఎస్ నవ్య, సీనియర్ డీఎంఈ ప్రశాంత కష్ణ సాయి, సీనియర్ సందీప్ కుమార్, స్థానిక అధికారులు స్టేషన్ మాస్టర్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# చల్లా ధర్మారెడ్డి చేసేది కాంట్రాక్ట్ పని....



**నవతెలంగాణ-పరకాల**

సోమవారం పరకాల నియోజకవర్గంలో హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పరకాల పట్టణంలో అభివద్ధి ప్రదాత ప్రజలు మెచ్చిన పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గురించి విమర్శించడం జరిగింది. దానిపై మంగళవారం రోజు పరకాల పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు శ్రీను మాట్లాడుతూ పాదయాత్ర అంటే కాంగ్రెస్ పార్టీలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసింది ప్రజలు గుర్తుంటుందని. రేవంత్ రెడ్డి పొద్దుందాక తిన్నది సాయంత్రం అరిగేందుకు రెండుగంటలు రెండు గ్రామాలు పాదయాత్ర చేసి అక్కడ ఉన్న ఎమ్మెల్యేలను విమర్శించడం ఒక పద్ధతిగా పెట్టుకొని తిరుగుతున్నాడని ఎద్దేవా చేశారు. పార్టీ కండువ కప్పుకునెందుకు సిగ్గుపడే నువ్వు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కావడం పార్టీకి చాలా బాధాకరమని గుర్తు చేశారు. మీ నియోజకవర్గ ఇంచార్జి పేరు తెలవని రేవంత్ రెడ్డి ప్రజల కష్టాలు ఎలా గుర్తుంటాయని గుర్తు చేశారు. ఓటుకు నోటు కేసులో నిన్ను ప్రజలు మర్చిపోలేదని పనికిరాని మాటలు మాట్లాడితే పరకాల నియోజకవర్గ ప్రజలు నమ్మరని గుర్తు చేశారు. మా ఎమ్మెల్యే అనునిత్యం ప్రజల వెంట ఉండి పరకాల నియోజకవర్గ అభివద్ధికి కషి చేస్తున్నాడని ఆయన గురించి తెలవకుండా పిచ్చి కూతలు కూస్తే ప్రజలు తరిమి తరిమి కొడతారని గుర్తు చేశారు. దళిత బంధు అధ్యక్షుడు సోద రామకష్ణ మాట్లాడుతూ మా ఎమ్మెల్యే వత్తి కాంట్రాక్టర్ పని అని మరి పరకాల నియోజకవర్గ ఇన్చార్జి ఇనుగల వెంకటరామిరెడ్డి వత్తి ఏంటిదని ప్రశ్నించారు.

ఇనుగాల వెంకట్రాంరెడ్డి గుర్రాల జూదం, క్రికెట్ బెట్టింగ్లు విదేశాలలో క్యాసినోలాంటి ఆటలాడడం మా ధర్మారెడ్డికి రాదని అన్నారు. ఒక తుపాకి రాముడు ఇంకో తుపాకి రాముడిని తీసుకొచ్చి పనికిరాని మాటలు మాట్లాడుతూ ప్రజలను మభ్య పెట్టడం కరెక్ట్ కాదని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ మిషన్ భగీరథ తో ప్రతి ఇంటింటికీ గోదావరి నీళ్లు తీసుకొస్తున్నాడని ఆ నీళ్లు మీ ఇంటికి కూడా వస్తున్నాయని గుర్తు చేశారు. గత ఎన్నికలలో మీ పార్టీ నిన్ను మోసం చేసిన విషయం మర్చిపోయావా అని ఇనుగాల వెంకటరామిరెడ్డిని ప్రశ్నించారు. పరకాల అభివద్ధి ప్రదా చల్లధర్మ రెడ్డి పై ఇంకోసారి విమర్శలు చేస్తే ప్రజలు రోడ్డుపై మీకు తగిన బుద్ధి చెప్తారని గురి చేశారు. మూడోసారి ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ విజయకేతనం ఎగురవేసి మా ఎమ్మెల్యే చల్లా ధర్మ రెడ్డి హ్యాట్రిక్ సాధిస్తాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ మున్సిపల్ చైర్మన్ సోద అనిత రామకష్ణ, వైస్ చైర్మన్ రేగురి విజయపాల్ రెడ్డి, కౌన్సిలర్లు మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్,శనిగారపు రజినీ నవీన్, పాలకుర్తి గోపి,ఏకు రాజు, నల్లెల జ్యోతి అనిల్, గొర్రె స్రవంతి రాజు, బండి శ్రీధర్, పంచగిరి శ్రీనివాస్,పట్టణ అనుబంధ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరకాల టికెట్ కేటాయించాలి



**నవతెలంగాణ-నడికూడ**

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ పరకాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే సీటు బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఏ పార్టీ బీసీలకు టికెట్ ఇస్తే వారికి పూర్తి మద్దతు ఉంటుందని బిసి అభ్యర్థిని గెలిపించుకునే బాధ్యత మనఅందరిపై ఉంటుందని, రాజకీయంగా అన్ని విషయాలపై అవగాహన బీసీ నాయకులను ఎన్నికల సమయానికి అగ్ర వర్ణాలు తొక్కిపడుతూ వారికి టిక్కెట్ రాకుండా చేస్తుందని, బిసి వర్గాలు పదవుల్లో ఉంటే బీసీ సామాజికవర్గానికి న్యాయం జరుగుతుందని తెలిపారు. వివిధ రాజకీయ పార్టీలు నియోజకవర్గం సగానికి పైగా ఉన్న బీసీలను కాదని వేరే సామాజిక వర్గానికి ఇస్తే బీసీలను కలిసికట్టుగా ఒకటై బీసీ అభ్యర్థి గెలుపు కోసం కషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి, రైతు విభాగం అధ్యక్షులు పరికెల కిషన్ రావు, విద్యార్థి విభాగం అధ్యక్షులు దేవరకొండ నరేష్‌చారి, మహిళా విభాగం అధ్యక్షురాలు భీమ గాని సౌజన్య, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు నాయిని భరత్, వరంగల్ జిల్లా అధ్యక్షులు సాంబయ్య, రాష్ట్ర నాయకులు తోట సత్యం, గిరిగాని బిక్షపతి, మండల నాయకులు మొర్రి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణను దోపిడీ చేస్తున్న బీఆర్ఎస్



**నవతెలంగాణ-ఆత్మకూర్**

తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని బిఆర్ఎస్ నేతలు దోచుకొని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ కె దక్కుతుందని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండలం నాగయ్యపల్లి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం అధ్యక్షతన ప్రజాగోస బీజేపీ భరోసా కార్నర్ సమావేశంలో డాక్టర్ సిరంగి సంతోష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ దోపిడీ పాలనకు తెలంగాణ ప్రజలు గోరి కట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా నాయకులు వంగల బుచ్చి రెడ్డి, ఉప్పుగల్లు శ్రీకాంత్ రెడ్డి,రవ్వ శివ ప్రసాద్,నన్నెబోయిన రమేష్ పోగుల యాదగిరి రాజేందర్,తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు పథకం పేద ప్రజలకు వరం

**నవతెలంగాణ-రాయపర్తి**



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకం పేద ప్రజలకు వరం వంటిదని జెడ్పిటిసి రంగు కుమార్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని మైలా రం గ్రామ పంచాయతీలో సర్పంచ్ లేతాకుల సుమతి యాదవరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు పథకంతో కంటి సమస్యలు ఉన్న పేద ప్రజలకు మేలు చేకూరుతుందన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు గబ్బేట బాబు, ఎంపీటీసీ గాడిపెల్లి వెంకన్న, ఉప సర్పంచ్ బాధ సారయ్య, పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల మాధవరెడ్డి, సంధి వంశీధర్ రెడ్డి, గబ్బేట లక్ష్మియాకయ్య యాదగిరి రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, చందునాయక్, గుడెల్లి వెంకటయ్య, సంకినేని ఎల్లస్వామిలు పాల్గొన్నారు.

## యాసంగిలో 1299 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ

### సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి

### నవతెలంగాణ కథనానికి స్పందన

**నవతెలంగాణ-చెన్నారావుపేట**



యాసంగి పంటల కోసం మండలంలోని రైతులకు 1299 మెట్రిక్ టన్నుల యూరియా (28 వేల860) బస్తాలను ఇప్పటివరకు పంపిణీ చేశామని చెన్నారావపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి తెలిపారు. మంగళవారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చెన్నారావుపేట సొసైటీ పరిధిలోని అమీనాబాద్ సొసైటీ గోదాంలో 1776, చెన్నారావుపేట సొసైటీ గోదాంలో 14,208, కోనాపురం సొసైటీ గోదాంలో 4 884, పాపయ్యపేట సొసైటీ గోదాంలో 3108, ఉప్పరపల్లి సొసైటీ గోదాంలో 4 884 యూరియా బస్తాలను రైతులకు ఈ యాసంగిలో ఇప్పటి వరకు పంపిణీ చేసినట్లు తెలిపారు. మళ్లీ 260 మెట్రిక్ టన్నుల యూరియా కావాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి ఇండెంట్ పంపించినట్లు తెలిపారు. ఇంకా యూరియా బస్తాలురాలేదని రాగానే రైతులకు వెను వెంటనే అందజేస్తామన్నారు. యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదన్నారు.

చెన్నారావుపేట మండలంలో మొక్కజొన్న 10 వేల 227 ఎకరాల్లో, వరి 7 వేల 92 ఎకరాల్లో రైతులు పంటలను సాగు చేశారని మండల వ్యవసాయ శాఖ అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగానే యూరియా బస్తాలను చెన్నారావుపేట సొసైటీ ఆధ్వర్యంలో తీసుకువచ్చి గ్రామాలలో ఉన్న సొసైటీ గోదాముల ద్వారా రైతులకు ఎప్పటికప్పుడు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రైతులు తమ పంటలకు యూరియా ఎంత అవసరం ఉందో అంతే తీసుకువెళ్లాలని కొందరు రైతులు యూరియా సరిపడా దొరకదని భావించి అధిక బస్తాలను తీసుకువెళ్లి ఇళ్లలో నిలువ చేసుకుంటున్నారన్నారు. దీని ద్వారా అవసరం ఉన్న రైతులకు యూరియా బస్తాలు దొరకకుండా అవుతుందన్నారు. కావున గ్రామాల్లోని రైతు సోదరులు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## కుక్కల దాడిలో 10 గొర్రెలు మృతి

**నవతెలంగాణ-పర్వతగిరి**



మండలంలోని గోపనపల్లి గ్రామంలో బోయిని రాజయ్య కు చెందిన 10 గొర్రెలను సోమవారం అర్ధరాత్రి కుక్కలు దాడి చేయగా మతి చెందాయి. గొర్ల కాపరి రాజయ్యతాను గొర్రెలను పెంచుతూ జీవనోపాధి కొనసాగిస్తున్నాడు. అందరు నిద్రించే అర్ధరాత్రి సమయంలో కుక్కల గుంపు ఒక్కసారిగా గొర్రెల మందలోకి చొరబడి 10 గొర్రెలను చంపి తిన్నాయి. తెల్లవారిజామున చూసేసరికి ఎక్కడికక్కడ చనిపోయి ఉన్నాయి. ఆ కుటుంబం తాము జీవనోపాధి కోల్పోయామంటూ బోరున వి లపించారు.

ఈ సందర్భంగా వారు ప్రభుత్వం తమ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి ఆదుకో వాలని కోరారు. వెంటనే ప్రాణాంతకమైన కుక్కలపై నివారణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు.